అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
వరంగల్
సమగ్ర తెలుగు దినపత్రిక

నవతెలంగాణ
9వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
వరంగల్ జిల్లా

పురోగతి దిశగా ప్రభుత్వ పాఠశాలలు

వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి 2

పేదల పక్షపాతి 'నవతెలంగాణ'



పేదల పక్షపతి నవతెలంగాణ దిన పత్రిక. అభ్యుదయ భావాలను ప్రజల్లో నింపి చైతన్యవంతులను చేస్తున్న నవ తెలంగాణ 9వ వార్షికోత్సవం జరుపు కుంటున్న శుభతరుణంలో ఆ పత్రికా యాజ మాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి, పాఠకులకు శుభాకాంక్షలు. శాస్త్రీయ దృక్పదంతో ప్రజలను నిత్యం చైతన్య వంతులను చేస్తూ ప్రగతిశీల భావాలతో ప్రజల్లో మమేకమవుతూ అభివృద్ధి చెందు తున్న నవతెలంగాణ నవ వార్షికోత్సవం సందర్భంగా శు భాకాంక్షలు.

ఇనగాల వెంకట్రాంరెడ్డి, 'కుడా' ఛైర్మెన్





వైద్యశాఖ భవన నిర్మాణ పనుల్లో తీవ్ర అలసత్వం

బిల్లుల చెల్లింపుల్లో జాప్యం

ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు సబ్ సెంటర్ల వరకూ గందరగోళం..

2

దేవాదుల మొదటి దశ

సాగునీటికి అంతరాయాలు..

- అదనంగా పెరిగిన రూ.30.26 కోట్ల అంచనా వ్యయం
- ఈసారైనా సాగునీరందేనా..?

3



విద్యార్థుల బంగారు భవిష్యత్తే శ్రీ మహాత్మా స్కూల్ లక్ష్యం

ఒత్తిడి లేని విద్య విధానం స్కూల్ ప్రత్యేకత

బీద, మధ్యతరగతి కుటుంబాల వారికి అందుబాటులో ఫీజులు

ఆహ్లాదకరమైన వాతావరణంలో స్కూల్ ఏర్పాటు

సామాజిక బాధ్యతగా విద్య సేవ స్కూల్ యాజమాన్యం

7



వైద్యశాఖ భవన నిర్మాణ పనుల్లో తీవ్ర అలసత్వం

బిల్లుల చెల్లింపుల్లో జాప్యం
ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు సబ్ సెంటర్ల వరకూ గందరగోళం..



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు, క్రిటికల్ కేర్ యూనిట్లు, సబ్‌సెంటర్‌ల వరకు ఆయా పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించక పోవడంతో గుత్తేదారులు పనులను పూర్తి చేయడానికి విముఖతతో వున్నారు. కాంట్రాక్టర్లలో ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తితో వుంది. వరంగల్ జిల్లాలోని నర్సంపేట, ములుగు జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీల నిర్మాణపు పనులు నేటికీ పూర్తి కాలేదు. అక్టోబర్ మాసంలో ఈ రెండు కాలేజీల్లో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి వైద్య విద్యా బోధన చేయాల్సి వుంది. ఆ ప్రాంతాల్లో వున్న ఆసుపత్రుల్లోనే ఒక బ్లాకును త్వరితగతిన పూర్తి చేసి తాత్కాలికంగా తరగతులను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అసంపూర్తిగా ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే వుండడంతో వైద్య సిబ్బందికి, రోగులకు నిర్మాణాలు ప్రాణసంకటంగా మారాయి. క్రిటికల్ కేర్ సెంటర్‌లు జనగామ, ములుగు, నర్సంపేట, భూపాలపల్లి జిల్లాలకు 2023అక్టోబర్‌లో మంజూరయ్యాయి. తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిఎస్‌ఎంఎస్‌ఐడిసి) ఈ పనులను చేపట్టింది. ఒక్కో క్రిటికల్ కేర్ సెంటర్‌ను రూ.12 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాల్సి వుంది. ఈ సెంటర్లను 2025 మార్చి నాటికి పూర్తి చేయాల్సి వుంది. నాలుగు ప్రాంతాల్లో క్రిటికల్ కేర్ సెంటర్‌ల నిర్మాణపు పనులను ప్రారంభించినా, చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు సకాలంలో చెల్లించక పోవడంతో కాంట్రాక్టర్లు పనులను నిలిపివేశారు. బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో కాంట్రాక్టర్లు పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి సిద్ధంగా లేరు. గుత్తేదార్లు రెండు, మూడు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పనులను చేస్తున్నారు. ఒక ప్రభుత్వ శాఖకు సంబంధించిన పనుల తాలూకు బిల్లులు చెల్లించకపోయినా కాంట్రాక్టర్లు ఇతర ప్రభుత్వ శాఖల పరిధిలో తాము చేస్తున్న పనులను బంద్ పెడుతున్న పరిస్థితి కనిపిస్తుంది.

మెడికల్ కాలేజీల నిర్మాణంలో అలసత్వం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 4 ప్రభుత్వ ఆసుపత్రుల భవన నిర్మాణాలకు 2023 జనవరిలో నిధులను మంజూరు చేశారు. వరంగల్ జిల్లాలోని నర్సంపేట 220 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.56 కోట్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు రూ.43.93 కోట్ల పనులు పూర్తయ్యాయి. ఇందులో రూ.34.75 కోట్ల బిల్లులు గుత్తేదారుకు చెల్లించారు. మరో రూ.9.18 కోట్ల బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి వుంది. ములుగు జిల్లాకేంద్రంలో 220 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.41.75 కోట్ల మంజూరయ్యాయి. ఇందులో రూ.31.55 కోట్ల పనులు పూర్తి చేశారు. రూ.26.69 కోట్ల బిల్లులను చెల్లించారు.

మరో రూ.4.86 కోట్ల బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. హన్మకొండ జిల్లాలోని పరకాల ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ.35 కోట్లు మంజూరు చేశారు. ఇందులో రూ.17.03 కోట్ల పనులు పూర్తి చేశారు. ఇందులో రూ.6.6 కోట్ల బిల్లులను మాత్రమే చెల్లించగా, మరో రూ.10.37 కోట్ల బిల్లులు పెండింగ్‌లో వున్నాయి.

మెడికల్ కాలేజీలు అస్తవ్యస్తం

ఈ విద్యాసంవత్సరంలో వరంగల్ జిల్లాలోని నర్సంపేట మెడికల్ కాలేజీ, ములుగు జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి వైద్య విద్యను బోధించాల్సి వుంది. ఈ రెండు ప్రాంతాల్లో మెడికల్ కాలేజీల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ భవన నిర్మాణాలు పూర్తి కావడానికి చాలా కాలం పట్టే అవకాశం వుండడంతో అక్కడున్న ఆసుపత్రులలోనే ఒక బ్లాకును పూర్తి చేసి తాత్కాలికంగా తరగతులు నడపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. జనగామ మెడికల్ కాలేజీ భవన నిర్మాణం పూర్తయ్యింది. కాలేజీకి సంబంధించి రూ.11 కోట్ల బిల్లులు నేటికీ పెండింగ్‌లో వున్నాయి. నర్సంపేట, జనగామ మెడికల్ కాలేజీల పనులను ఒకే కాంట్రాక్టర్ చేపట్టారు.

క్రిటికల్ కేర్ యూనిట్‌ల నిర్మాణంలో తీవ్ర జాప్యం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు జిల్లాలకు క్రిటికల్ కేర్ సెంటర్లను మంజూరు చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో నిర్మించాల్సిన క్రిటికల్ కేర్ యూనిట్ (సిసియు) నిర్మాణానికి సంబంధించి రూ.12 కోట్లకుగాను రూ.5.68 కోట్ల మేరకు పనులు పూర్తయ్యాయి. ఇందులో కాంట్రాక్టర్ రూ.4.,84 కోట్లను చెల్లించారు. మరో రూ.84 లక్షలు గుత్తేదారుకు చెల్లించాల్సి వుంది. ములుగు జిల్లా కేంద్రంలో మంజూరైన క్రిటికల్ కేర్ యూనిట్‌కు సంబంధించి కేవలం రూ.1.37 కోట్ల పనులు మాత్రమే పూర్తి చేశారు. వరంగల్ జిల్లాలోని నర్సంపేట కేంద్రంలో రూ.12 కోట్ల అంచనా వ్యయంతో క్రిటికల్ కేర్ యూనిట్ పనులను ప్రారంభించారు. ఇప్పటి వరకు రూ.1.90 కోట్ల పనులు జరిగాయి. ఈ మేరకు సంబంధిత పనులకు సంబంధించిన చెల్లింపులు చేశారు. భూపాలపల్లి జిల్లాకేంద్రానికి మంజూరైన క్రిటికల్ కేర్ యూనిట్‌కు సంబంధించి రూ.1.75 కోట్ల మేరకు పనులు పూర్తి చేశారు. ఇప్పటి వరకు బిల్లులు చెల్లించారు.

సబ్‌సెంటర్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కరువు

2022లో సబ్ సెంటర్‌లకు పక్కా భవనాలు మంజూరయ్యాయి. ఏడాదిలోపు ఈ పనులను పూర్తి చేయాల్సి వుండగా, రెండేళ్లయినా పూర్తి కలేదు. మొత్తంగా 35సబ్‌సెంటర్ల భవనాల పనులు పూర్తయినా నేటికీ ఆ బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ ఆఫీసుల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో 69 సబ్ సెంటర్లను మంజూరు చేశారు. ఇందులో 20సబ్‌సెంటర్ల భవనాలను పూర్తి చేశారు. మరో 20 పురోగతిలో వున్నాయి. 29 సబ్ సెంటర్ల నిర్మాణానికి భూ సేకరణ జరుగలేదు. హన్మకొండ జిల్లాలో 30 సబ్ సెంటర్లను మంజూరు చేశారు. ఇందులో 10 సబ్‌సెంటర్ భవనాలను పూర్తి చేశారు. 20 పురోగతిలో వున్నాయి. భూపాలపల్లి జిల్లాకు 47 సబ్ సెంటర్లను మంజూరు చేయగా 5 సబ్‌సెంటర్ భవనాలే పూర్తి చేశారు. 30భవనాలు పురోగతిలో వున్నాయి. 12 సబ్‌సెంటర్ల నిర్మాణానికి స్థలం కరువైంది.

నవతెలంగాణకు 9వ వార్షికోత్సవం శుభాకాంక్షలు: డాక్టర్ సాంబయ్య, సుగుణ ఆదర్శ వైద్యశాల-నెక్కొండ



తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదో వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా నవతెలంగాణ పత్రికకు, యాజమాన్యం, విలేకరులకు, సిబ్బందికి శుభా కాంక్షలు. నవతెలంగాణ పత్రిక ప్రజల కోసం అనునిత్యం పోరాటాలను కొనసాగించాలని కోరుకుంటున్నాం.

కార్మికులకు అండగా నవతెలంగాణ: దయ్యాల సదానందం, కార్యదర్శి గ్రామపంచాయతీ-నెక్కొండ



నవతెలంగాణ పత్రిక అంటే కార్మిక పక్షపాతి. అన్ని కార్మిక రంగంలోని కార్మికుల హక్కుల సాధన, కార్మికుల రక్షణ కోసం పత్రిక పనిచేస్తోంది. ప్రజా క్షేత్రంలో కార్మిక పక్షపాతిగా పత్రిక నిలిచి కార్మికుల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ వారికి హ క్కుల సాధనలో నవతెలంగాణ ముందుం టుంది. ముఖ్యంగా గ్రామపంచాయతీ కార్మికుల కోసం పత్రిక వారి సమస్యల సాధన, ఉద్యమాలపై అలుపెరగని పోరా టాలను సాగిస్తోంది. తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న నవతెలంగాణకు వార్షికోత్సవం శుభాకాంక్షలు.

పురోగతి దిశగా ప్రభుత్వ పాఠశాలలు

పూర్తి దశకు చేరిన మౌలిక వసతుల పనులు
ప్రత్యేక దృష్టి సారిస్తున్న అమ్మ ఆదర్శ కమిటీలు
2024 పదో తరగతి ఫలితాల్లో 92శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ వరంగల్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు నాణ్యతమైన విద్యను అందించేందుకు, విద్యార్థు ల సంఖ్య పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలను నియమించడంతో కలెక్టర్, విద్యాశాఖ అధికారిలు సైతం ప్రతి ప్రభు త్వ పాఠశాలలను పర్యవేక్షించే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నడిచేందుకు కృషి చేయడంతో ప్రభుత్వ పాఠశాలలు పురోగతి దిశగా సాగుతున్నది. గతంలో సర్కారు పాఠశాలలో పరిసరాలను, తరగతి గదులను పరిశుభ్రం చేయడానికి ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న పారిశద్ధ్య కార్మికలు తరగతి గదులను శుభ్రం చేసే వారు వారు ప్రతి రోజు రాకపోవడంతో ప్రభుత్వం పాఠశాలలో దుమ్ము దూళితో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండేది. కానీ ఏడాది పారిశుధ్య కార్మికులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. గతంలో కొన్ని సర్కారు పాఠశాలల పరిశీలించినట్లయితే మౌలిక వసతులు లేక విద్యార్థులు బహిర్భూమికి వెళ్లి వివిధ ప్రమాదాల బారినపడిన సంఘటనలు లేకపోలేదు కానీ ఈ ఏడాది పాఠశాలలో తాగునీరు మరుగుదొడ్లు, విద్యుదీకరణ



ఏర్పాటు చేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏకకాలంలోనే పాఠ్యపుస్తకాల పంపిణీ

సర్కారు బడుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది అమ్మ ఆదర్శ కమిటీ ఏర్పాటుచేసి ప్రతి విద్యార్థికి యూనిఫాం పాఠశాల పున ప్రారంభంలోనే అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో కలెక్టర్, విద్యాశాఖ అధికారి ప్రత్యేక దష్టి కేంద్రీకరించడంతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకకాలంలో యూనిఫాంలో అందజేశారు అదేవిధంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ వర్క్ బుక్కులు కూడా విద్యార్థులకు అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు

గతంలో తమ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఉపాధ్యా యులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ ఈ ఏడాది మరుగుదొడ్లు, విద్యుదీ కరణ, మంచినీరు అందించడం వల్ల ఇబ్బందులు తొలగిపోయాయి. గతంలో నుండి ఇప్పటివరకు నాణ్యత మైన విద్య అందిస్తున్నప్పటికీ మౌలిక వసతులు లేక విద్యార్థులు సర్కారు బడులకు రాలేకపోయారు.కానీ కొన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నప్పటికీ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల రూపకల్పన గణనీయంగా పెరగడంతో ఇలాంటి పాఠశాలలో కూడా తమ పిల్లల్ని పంపేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తుండడం ఉపాధ్యా యులు కూడా విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి తమ వంతు ప్రయత్నం చేస్తూ కషి చేస్తుండడం శుభ పరిమాణంగా చెప్పవచ్చు, ఏది ఏమైనప్పటికీ వచ్చే విద్యా సంవత్సరం నుండి కూడా తక్కువ ఉన్న పాఠశాల లో విద్యార్థుల సంఖ్య గణనీ యంగా పెరిగే అవకాశం లేకపోలేదు.

సర్కారు బడులలోనే నాణ్యత మైన విద్య

సర్కారు బడుల లోనే నాణ్యతమైన విద్య అందు తుంది ఈ ఏడాది అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశాం. ఏకకాలంలో యూనిఫారంలు, పుస్తకాలు, వర్క్స్ బుక్స్, నోట్ బుక్స్ విద్యార్థులకు పాఠశాల పున:ప్రారంభంలోనే అందజేశాం. 2022-2023లో పదవ తరగతి విద్యార్థులు 89శాతం ఉత్తీర్ణత సాధించగా 2024 న 92 శాతం పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు 10వ తరగతి పరీక్షల్లో ప్రభంజనం సృష్టించాయి. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు విద్యుదీకరణ మరుగుదొడ్లు జిల్లాలో చాలావరకు పూర్తి అయ్యాయి. మరికొన్ని పురోగతి దిశలో ఉన్నాయి.



జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి

దేవాదుల మొదటి దశ

సాగునీటికి అంతరాయాలు..

అదనంగా పెరిగిన రూ.30.26 కోట్ల అంచనా వ్యయం

ఈసారైనా సాగునీరందేనా..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దేవాదుల ప్రాజెక్టు మొదటి దశ కింద ఉత్తర, దక్షిణ కాలువల నిర్మాణం పూర్తి కావడంతో ఈసారైనా సాగునీరు ఆయకట్టు రైతులకు అందుతుందా ? లేదా ? అని ఈ ప్రాంత రైతాంగం ప్రశ్నిస్తుంది. కాలువల సంగతెలా వున్నా, డిస్ట్రిబ్యూటరీ పనులకు పలుచోట్ల భూసేకరణకు సంబంధించిన వివాదాలు, కోర్టులను ఆశ్రయించడంతో పలుచోట్ల పనులకు బ్రేక్ పడింది. దేవాదుల ప్రాజెక్టు మొదటి దశలో ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి ఉత్తర, దక్షిణ కాలువలను నిర్మించి డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తే 1 లక్షా 23 వేల 768 ఎకరాలకు సాగునీరందించాల్సి వుంది. 45, 46 ప్యాకేజీల కింద అటు ఉత్తర, ఇటు దక్షిణ కాలువల నిర్మాణ పనులు చేపట్టారు. ఈ రెండు ప్యాకేజీల నిర్మాణం 2005లో పనులు ప్రారంభం కాగా 2007లోనే పూర్తి కావాల్సి వుంది. భూసేకరణలో వచ్చిన సమస్యలతో 17 ఏండ్లు జాప్యం జరిగింది. దీంతో ఈ ప్యాకేజీలో రూ.30.26 కోట్ల మేరకు అంచనా వ్యయం అదనంగా పెరిగింది. ఈ కాలువల నిర్మాణం పూర్తయినా డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సంబంధించి పలుచోట్ల న్యాయవివాదాలు చోటు చేసుకున్నాయి. ప్యాకేజీ 46 కింద దక్షిణ కాలువ 11.60 కిలోమీటర్ల నుండి 28.5 కిలోమీటర్ల మేరకు కాలువ నిర్మాణ పనులను పూర్తి చేశారు. దీని కింద 91 వేల 700 ఎకరాలకు సాగునీరందనుంది. ప్యాకేజీ 46ని 2005లో రూ.71.99 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టారు. 30 నెలల్లో పూర్తి కావాల్సిన పనులు 2024 వరకు కొనసాగడం గమనార్హం. రూ.71.99 కోట్ల అంచనా వ్యయం రూ.90.41 కోట్లకు పెరిగింది. రూ.19.22 కోట్ల మేరకు అంచనా వ్యయం అదనంగా పెరిగింది. దక్షిణ కాలువ కింద 31 వేల ఎకరాలకు సాగునీరందించాల్సి వుంది. ప్యాకేజీ 45 కింద ఉత్తర కాలువకు సంబంధించి కాలువ పనులతోపాటు దక్షిణ కాలువ కాలువ పనులు కూడా వున్నాయి. 2005లో రూ.48.90 కోట్లతో దక్షిణ కాలువ నిర్మాణాన్ని ప్యాకేజీ 45 కింద చేపట్టారు. ఈ పనులను 30 నెలల్లో అంటే 2007 సెప్టెంబర్‌లో పూర్తి చేయాల్సి వుంది. కాని ఈ పనులు 2024 వరకు కొనసాగాయి.

17 ఏండ్లపాటు కొనసాగిన పనులు

దేవాదుల ప్రాజెక్టు మొదటిదశలో ప్యాకేజీ 45, 46 పనులు 17 ఏళ్లపాటు కొనసాగాయి. 2005-06లో చేపట్టిన పనులు 30 నెలల్లో పూర్తి కావాల్సి వుంది. కాని భూసేకరణలో వచ్చిన సమస్యలతో, న్యాయపరమైన వివాదాలతో దీర్ఘకాలంగా ఈ పనులు

న్యాయ వివాదాలతో పలు పనులు పెండింగ్

కోర్టుల నాశ్రయించడంతో పనులకు బ్రేక్.. 13,765 ఎకరాలపై ప్రభావం దక్షిణ కాలువకు సంబంధించి డి5ఎ, డి5బి, డి 6, డి7, డి8, డి9, డి10, డి11, డి12 మైనర్, సబ్ మనర్, ఫీడర్ ఛానళ్లకు సంబంధించి డి8లో 13ఎల్ కాలువ నిర్మాణంలో 2.50 కిలోమీటర్ల మేరకు కాలువ తవ్వకపు పనులకు బ్రేక్ పడింది. 4 కేసులు కోర్టులో పెండింగ్‌లో వున్నాయి.దీంతో 13,765 ఎకరాలకు సాగునీరందించలేని దుస్థితి నెలకొంది. డి8లో 10.300 కిలోమీటర్ల నుండి 11.000 కిలోమీటర్ల మేరకు కేసులు కోర్టులో వుండడంతో 3.250 కిలోమీటర్ల మేరకు లైనింగ్ పనులకు బ్రేక్ పడింది.



నిలిచిపోయి ఆయకట్టు రైతులకు సాగునీరందించని దుస్థితి నెలకొంది.

రూ.11.04 కోట్లు అదనంగా పెరిగిన అంచనా వ్యయం

తొలుత రూ.48.90 కోట్లతో చేపట్టిన పనులు కాలాతీతం వల్ల రూ.59.94 కోట్లకు అంచనా వ్యయం పెరిగింది. రూ.11.04 కోట్ల అంచనా వ్యయం అదనంగా పెరిగింది. ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి దక్షిణకాలువ నిర్మాణ పనులు ఇటీవలే పూర్తి చేశారు. దక్షిణ కాలువ పనులకు ప్యాకేజీ 45 కింద చేపట్టారు. 11.600 కిలోమీటర్ల కావుల నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది. ఈ కాలువకు సంబంధించి 29 నిర్మాణాలను కూడా పూర్తి చేశారు. 11.600 కిలోమీటర్ల లైనింగ్ పనులను సైతం పూర్తి చేశారు. దక్షిణ కాలువ నిర్మాణానికి 1,534 ఎకరాల భూమిని సేకరించారు.

డిస్ట్రిబ్యూటరీల పరిస్థితి..?

దేవాదుల ప్రాజెక్టు మొదటి దశలో ప్యాకేజీ 45, ప్యాకేజీ 46ల కింద డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం పూర్తి కావాల్సి వుంది. ఈ డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం పూర్తయితే 1 లక్షా 23 వేల 768 ఎకరాలకు సాగునీరందే అవకాశముంది. వరంగల్ జిల్లాలోని ఖిలా వరంగల్ మండలం 18,884 ఎకరాలు, సంగెం మండలంలో 15,997 ఎకరాలు, గీసుగొండ మండలంలో 5,335 ఎకరాలు, హన్మకొండ జిల్లాలోని కాజీపేట మండలంలో 4,651 ఎకరాలు, ఐనవోలు మండలంలో 31,505 ఎకరాలు, ధర్మసాగర్ మండలంలో 3,969 ఎకరాలు, జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో 7,496 ఎకరాలకు మొత్తంగా 91 వేల 700 ఎకరాలకు సాగునీరందించాల్సి వుంటుంది.

మోడల్ మార్కెట్‌లో మడిగెల కథ కంచికేనా?

- అగ్రిమెంటు లేదు.. వసూళ్లు రావు - రూ. కోటి దాటిన అద్దె బకాయిలు - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్ పాలన అస్తవ్యస్తంగా మారింది. రిటైల్ వ్యాపారుల కోసం కవర్ షెడ్ లో 158 ప్లాట్లను కేటాయించారు. 2022 ఫిబ్రవరిలో కేటాయించిన అద్దెల ఖరారుపై ఇప్పటికే సందిగ్ధం నెలకొంది. అగ్రిమెంట్ ప్రక్రియను ఇప్పటివరకు మార్కెట్ అధికారులు పూర్తి చేయలేదు. మడిగెల కేటాయింపు సమయంలో మార్కెటింగ్ ఇంజనీరింగ్ శాఖ నిర్ణయించిన ప్రకారం (వైశాల్యం) ఒక్కో దానికి రూ.2300లు అద్దెగా నిర్ణయించారు. ఈలెక్కన మార్కెట్ కమిటీకి ప్రతినెల రూ. 3,63,400లు అంటే ఇప్పటివరకు రూ 1,01,75,200ల ఆదాయం కోల్పోయింది. ఇంత మొత్తంలో ఆదాయం కోల్పోతున్న అప్పటి మార్కెట్ కమిటీ పాలక వర్గంతో పాటు మార్కెటింగ్ శాఖ అధికారుల పట్టింపులేనితనంపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి.

అలస్యం.. అలసత్వం

మోడల్ మార్కెట్లో 99మంది కమిషన్ లైసెన్స్ దారులకు మడిగెలు (షెటర్లు), చిల్లర వ్యాపారులకు కవర్ షెడ్‌లో 158 ప్లాట్లు, మార్కెట్ ఆవరణలోని ఖాళీ స్థలంలో మినీ హోల్ సేల్, చిల్లర వ్యాపారులకు మరో 200 మంది మార్కెట్ లోపల, కమిషన్ వ్యాపారులకు అద్దెలు నిర్ధారించిన అధికారులు ఖాళీ స్థలంలోని చిల్లర వ్యాపారుల విషయంలో మాత్రం అలసత్వం చేయడంపై మీడియాలో కథనాలు రావడంతో స్పందించారు. ఓపెన్ ప్లాట్ల అద్దెల నిర్ణయం జరగడంతో చిరు వ్యాపారులు ప్రతినెల చెల్లింపులు చేస్తున్నారు. కవర్ షెడ్ లోని ప్లాట్ల అద్దెలపై స్పష్టత లేకపోవడం, వ్యాపారులు తగ్గించాలని, అధికారులు తగ్గేదేలే... అని భీష్మించుకోవడంతో అగ్రిమెంటు కాక... అద్దెలు వసూలు చేయక మార్కెట్ కమిటీ పెద్ద మొత్తంలో ఆదాయం కోల్పోయే పరిస్థితి నెలకొన్నాయి.



అద్దెలు తగ్గిస్తే అగ్రిమెంట్ చేసుకుంటాం..

మోడల్ కూరగాయల మార్కెట్ లోని మడిగెలకు ఇంజనీరింగ్ శాఖ అధికారులు వైశాల్యాన్ని బట్టి కవర్ షెడ్డు లోని 158 ప్లాట్లకు ఒక్కో దానికి నెలకు రూ. 2300 లు అద్దెలు కట్టాలని నిర్ణయించారు. ఆలెక్కన అగ్రిమెంట్లు వ్యాపారులకు మార్కెట్ అధికారులు వ్యాపారులకు తెలిపారు.మార్కెట్‌లో ఓపెన్ ప్లాట్లు కేటాయించడంతో కవర్ షెడ్‌లోకి వచ్చి కూరగాయలు కొనుగోలు చేయడం లేదని అందువల్ల అధికారులు నిర్ణయించిన అద్దెలు కట్టలేమని తగ్గిస్తే అగ్రిమెంట్ చేసుకొని అద్దెలు చెల్లిస్తామని 158 మంది చిల్లర వ్యాపారులు పలుమార్లు అధికారులతో పాటు అప్పటి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు మొరపెట్టుకున్నారు. ఖాళీ స్థలంలో 8ఇ8 సైజు ప్లాట్లకు రు.800, 6ఇ6 ప్లాట్లకు రూ.600, 4ఇ4ప్లాటుకు రూ.4000గా నిర్ణయించారు. కవర్ షెడ్యూల్ లోని ప్లాట్లకు రూ. 1000 నుండి 1500లు వరకు ఖరారు చేస్తే అద్దెలు చెల్లిస్తామని వ్యాపారులు అధికారులకు తెలిపారు. మడిగెలు కేటాయించి 28 నెలలు గడిచిన మార్కెట్ అధికారులు దృష్టి సాధించకపోవడంతో పెద్ద మొత్తంలో ఆదాయం నష్టపోయే అవకాశాలున్నాయి అద్దెలు వసూలు చేసి మార్కెట్ లో మౌలిక వసతులు కల్పించాలని చిరు వ్యాపారులు వినియోగదారులు కోరుతున్నారు.

నెక్కొండలో జాడలేని డబుల్ బెడ్‌రూం ఇండ్లు

ఈ ప్రభుత్వంలోనైనా పేదల'ఇళ్లు' కళ నెరవేరేనా

ప్రభుత్వ స్థలమున్నా... నిర్మాణ ప్రణాళికలు కరువే

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వాలు చేసే వాగ్దానాల్లో కూడు, గూడు అనే పదం ప్రకటనలకే పరిమితమైంది. ఈ ప్రభుత్వాలు ఎన్నికల ప్రకటనల్లో వాగ్దానాలు చేయడమే తప్పా వాటిని ఆచరణలోకి తీసుకురావడం కష్టసాధ్యమే. పేదోడి కూటి కోసం ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికి బుక్కెడు గింజలతో సరి పెట్టుకుంటాడు. కానీ పేదింటి వ్యక్తి మాత్రం తన కుటుంబ సంరక్షణకు ఓ గూడును కోరుకుంటాడు. అలాంటి వ్యక్తికి నేడు గూడు అనే పేదింటి వ్యక్తులకు కళగానే మిగిలిపోతున్నాయి. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన పేదోడి తలరాత మారక పేదింటి కళలు కళగానే మిగిలిపోతున్నాయి. ఎండ, వానకు, చలికి చస్తూనే కాలం వెల్లదీస్తున్నారే తప్పా ప్రభుత్వాలను ప్రశ్నించడం, తిరగబడడంలేదు. ప్రభుత్వం తనకు ఓ డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయిస్తే ఆ ఇంటిని చూసి మురిసిపోవాలనే గంపెడంతా ఆశతో పేదింట్ల ఆడబిడ్డలు ఎన్నో ఏళ్లకానుండి ఎదురుచూపులే వారికి మిగుతున్నాయి. ప్రభుత్వ స్థలాలున్నప్పటికి నెక్కొండ మండలంలో ఇన్నేళ్లగా పేదోడికి డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టి అమలు చేయాలనే ఆలోచన కానరావడంలేదు. నెక్కొండ మండలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాకి నేటికి ప్రణాళికలు, కార్యాచరణలు రూపొందక పోవడం ఆశ్చర్యకరం. ప్రభుత్వాలు ప్రకటిస్తున్నారే తప్పా నర్సంపేట నియోజకవర్గంలో నిర్మాణాలే కరువైయ్యాయనే విమర్శలు ఏళ్లపాటు వినిపిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు, పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఎన్నో ఏళ్లగా ఎదిరిచూస్తున్న పేదింటి లబ్దిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ఆశ కల్పించింది. నెక్కొండ మండలంలో



వందలమంది లబ్దిదారులు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం, ఇంటి స్థలాల కోసం దరఖాస్తుల్లో నమోదు చేసుకోగా నేటికి ఆ దరఖాస్తులను పరిశీలించిన దాఖలాలు లేవు. వేలాది మంది లబ్దిదారులు దరఖాస్తు సమర్పించిన వాటికి పరిష్కారంకు కానరావడంలేదు. లబ్దిదారుడు దరఖాస్తు సమర్పించగా నమోదు చేసుకున్నారే తప్పా ఆ దరఖాస్తుల్లో ఏం కావాలనేది పరిష్కారం చూపలేక పోయారు. నేటికి ప్రజాపాలన దరఖాస్తుదారులు గ్రామపంచాయతీలు, మండల పరిషత్, విద్యుత్‌శాఖ కార్యాలయాలు, గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నారే తప్పా వారి సమస్యలకు ఎక్కడ పరిష్కారం దొరకడంలేదు. వేలమంది నిరుపేదలు దరఖాస్తుల్లో తమకు ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు కావాలంటూ దరఖాస్తులు పెట్టినప్పటికి కొత్తవారికి ఆశ నిరాశగానే మిగిలిందంటూ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు తమ రాజకీయ వాగ్దానాలను ఓటర్లకు రుద్దుతారే తప్పా ప్రజల ఆశలను, ఆశయాలను నెరవేర్చరనేది నేటికి నిరూపితమవుతుందని పలువురు బహిరంగాగానే విమర్శిస్తున్నారు.

అర్హులందరికీ కేటాయిస్తాం: సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి (పీసీసీ సభ్యులు)

ప్రభుత్వం ప్రకటించినట్లు నియోజకవర్గానికి 2500 కేటాయించగానే మండలంలోని అర్హులైన లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయించిన నిర్మాణాలు చేపడుతాం. నియోజకవర్గంతో పాటు మండలంలో ఇళ్ల స్థలంలేని వారికి స్థలంతో పాటు ఇళ్లు కేటాయించేలా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో నిర్మాణాలు చేపడుతాం. మండలానికి కేటాయించిన ఇళ్లతో పాటు అదనంగా మరిన్ని లబ్దిదారులకు అందేలా కృషి చేస్తా. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా తప్పకుండాను ఇళ్ల నిర్మాణం చేపట్టి లబ్దిదారులకు అందజేస్తాం.

ప్రభుత్వ ఆదేశాలొస్తే స్థలాలు కేటాయిస్తా రాజ్‌కుమార్ (నెక్కొండ తహసీల్దార్)

ప్రభుత్వం నుంచి లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంకు స్థలం కేటాయింపు ఆదేశాలొస్తే ప్రభుత్వ స్థలాలను గుర్తించి వెంటనే కేటాయిస్తాం. అవసరమైన గ్రామాల్లో ప్రభుత్వ స్థలం లేకుంటే ఉన్నతాధికారుల ఆదేశాలతో కొనుగోలు చేపడుతాం. ప్రభుత్వం ఆదేశాలను ప్రకారం పనిచేస్తాం.

నవతెలంగాణ పత్రిక ప్రజా పత్రికగా గుర్తింపు

నవతెలంగాణకు వ్యవసాయరంగంలోని రైతాంగంకు అండగా నిలిచే పత్రికగా ప్రత్యేక గుర్తింపు ఉంది. రైతుల కష్టనష్టాలను అనునిత్యం పరిశోధిస్తూ రైతుల్లో పంట సాగులపై అధికారులతో సమాలోచనలు చేస్తూ రైతుల్లో అవగాహన పెంపొందేలా నవతెలంగాణ పత్రిక కృషి చేస్తోంది. వ్యవసాయ పద్ధతులను అనునిత్యం ప్రజలకు చేరువచేయడంలో పత్రిక సేవల అభినందనీయం. తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న నవతెలంగాణ పత్రికకు వార్షికోత్సవం శుభాకాంక్షలు.



ఏ. నాగరాజు, ఏఓ-నెక్కొండ

సమాజంలో స్పూర్తితో పనిచేసే పత్రిక నవతెలంగాణ: మారం రాము, సొసైటీ చైర్మన్-నెక్కొండ

సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూనే సమాజ పోకడలపై స్పూర్తినిచ్చే విధంగా నవతెలంగాణ పత్రిక పనిచేస్తోంది. నవ తెలంగాణ దినపత్రిక పాఠకుల మనసులను గెలుచుకుంటుంది. ప్రతిరోజు ఉదయాన్నే డిజిటల్ మీడియా మమ్మల్ని పలకరిస్తోంది. సమాజంలో ప్రజలకు చైతన్యం కోసం పత్రిక కృషి చేస్తోంది.





కార్మిక,కర్షకుల కోసం పనిచేసే పత్రిక నవతెలంగాణ: కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్-నెక్కొండ

నవతెలంగాణ దినపత్రిక కార్మిక, కర్షకులు, రైతులు కోసం పని చేస్తుండడం అభినందనీయం. కార్మీకుల పక్షాన అండగా నిలిచి వారి హక్కుల సాధనకు వెనుంటు సాధించే దిశగా పత్రిక పోరాటాలు సాధించడం సంతోషకరం. రైతులకు సైతం వారి పంటల విత్తన, ఎరువులు ప్రభుత్వాలు అందించేలా తనవంతుగా పత్రిక పని చేస్తుంది. పత్రిక కార్మికుల కోసం పనిచేస్తూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న నవ తెలంగాణకు తొమ్మిదవ వార్షికోత్సవం శుభాకాంక్షలు.


తెలంగాణ ప్రజల గుండెచప్పుడు నవతెలంగాణ: కొమ్ము రమేష్‌యాదవ్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు-నెక్కొండ



నవతెలంగాణ తెలంగాణ దినపత్రిక తెలంగాణ ప్రజల గుండె చప్పు డుగా నిలుస్తోంది. ప్రజా సమస్యలత ోపాటు ప్రభుత్వాలపై అలుపెరగని పోరాటాలు సాగించడం నవతెలంగాణకే సాధ్యం. ప్రభుత్వంను ప్రశ్నించి ప్రజల పక్షాన నిలిచి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల గుండె చప్పుడుగా నవతెలంగాణ పత్రిక నిలుస్తోంది. తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న నవతెలంగాణ దినపత్రికకు, పత్రిక యాజమాన్యంకు, పాత్రికేయ మిత్రులకు, సిబ్బంది శుభాకాంక్షలు.




















పర్యాటక కేంద్రంగా ఖిలా వరంగల్ కోట

నవతెలంగాణ-వరంగల్

ఖిలా వరంగల్ కోట పరిసర ప్రాంతంలో పచ్చటి పంట పొలాలతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండడంతో చాలా మంది పర్యాటకులు వచ్చి తిలకిస్తూ ఉంటారు. ఖిలా వరంగల్ కోట సమీపంలోని స్వయంభు లింగేశ్వరస్వామి గుడిలో రాణిరుద్రమదేవి వీరభద్రుడుతో వివాహం అంగరంగ వైభవంగా జరిగిందని చరిత్రకారులు చెబుతున్నప్పటికీ ప్రస్తుతం స్వయంభు లింగేశ్వరస్వామి ఆలయం ఇప్పటికీ ఆనవాళు అనిపిస్తున్నాయి. మత్తిక క్రమక్షయం వల్ల ఎత్తుగా ఉన్న స్వయంబులింగేశ్వరస్వామి దేవాలయం భూమి లోపలికి వెళ్లినట్లు కనిపిస్తుంది. ఖిలా వరంగల్‌లో ఒక పెద్ద కొండ ఉన్నది దాని మీదకి వెళ్లి చూస్తే వరంగల్ కాజీపేట కిల వరంగల్ మొత్తం పరిసర ప్రాంతాలను చూడవచ్చు. కాకతీయులు కాలంలో వ్యవసాయం రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు గొలుసు కట్టు చెరువులో నిర్మించారు. ఖిలా వరంగల్ కోట సమీపంలో చెరువులో ఇప్పటికీ బోటింగ్, గార్డెన్, పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది.



వరంగల్ కోట భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో ఉంది. ఇది కాకతీయ రాజవంశం. ఇది కాకతీయుల రాజధానిగా ఉన్న 12వ శతాబ్దం నుంచి ఉనికిలో ఉన్నట్లు చరిత్రకారులు చెప్తున్నారు. కోటలో నాలుగు అలంకారమైన ద్వారాలు ఉన్నాయి. వీటిని కాకతీయ కళా తోరణం అని పిలుస్తారు. కాకతీయ రాజవంశ పాలకులలో ఒకరైన రుద్రమ దేవి విగ్రహం, కోట సముదాయాన్ని నిర్మించింది. గణపతిదేవ, రుద్రమ దేవి, ప్రతాపరుద్ర అందరూ కోట ఎత్తును పెంచారు. గేట్‌వేలు, చతురస్రాకార బురుజులు, అదనపు వత్తాకార మట్టి గోడలను నిర్మించారు. ఆక్రమణదారులు కందకం అంతటా 450అడుగుల(140 మీ) మట్టి రాంప్‌ను ఏర్పాటు చేశారు. అందమైన దేవాలయాలు, రాజ ఆవరణలు, నీటి ట్యాంకులు, రాజభవనాలు, వ్యవ సాయ భూములు ఇతర ముఖ్యమైన నిర్మాణాలను కోల్పోయి, పూర్తిగా శిథిలావస్థకు చేరుకు న్నాయి. వరంగల్ కోట రక్షణాత్మక కోటలతో మూడు కేంద్రీకత వత్తాకార గోడలలో నిర్మించ బడింది. రుద్రమ దేవి పాలనలో నిర్మించిన మొదటి నిర్మాణం, 1.5మైళ్ల 2.4 కిమీ) వ్యాసం కలిగిన మట్టి కట్ట రూపంలో ఉంది. ఈ గోడ చుట్టూ దాదాపు 150 అడుగుల (46 మీ) వెడల్పు కందకం తవ్వబడింది. ఇది కాకతీయ పాలకుల పాలనలో కోట బయటి సరిహద్దులను ఏర్పరుస్తుంది. మట్టి గోడ, కందకం తర్వాత కోటను రక్షించడానికి నిర్మించబడిన మరొక గోడ సుమారు 0.75 మైళ్ల (1.21 కిమీ) వ్యాసం కలిగిన బల వర్ధకమైన లోపలి రాతి గోడ. ఇది కాకతీయ రాజధాని కేంద్ర భాగం, దీనిని కోట అని పిలుస్తారు. ఈ గోడ చాలా పెద్ద కొలతలు కలిగిన భారీ గ్రానైట్ రాతి దిమ్మెలతో నిర్మించబడింది. ఈ రాళ్లు ఏ విధమైన క్రమమైన ఆకతిలో లేవు కానీ ఏ రకమైన మోర్టార్‌ను ఉపయోగించకుండా దగ్గరగా అమర్చబడ్డాయి. రుద్రమ దేవి పాలనలో, గణప తిదేవుడు గతంలో నిర్మించిన నిర్మాణం నుండి గోడ ఎత్తు 29 అడుగుల (8.8 మీ) కి పెంచబడింది. గోడ 45 పెద్ద దీర్ఘచతురస్రాకార బురుజులతో బలోపేతం చేయబడింది. ఇది ఒక వైపున 40-60 అడుగుల (12-18 మీ) ఉంటుంది. అవి గోడ ముఖం దాటి కందకంలోని నీటి వరకు విస్తరించి ఉన్నాయి. 18 రాతి మెట్లు కూడా ఉన్నాయి. ప్రాకారాలకు ప్రవేశం కోసం మట్టి గోడ లోపలి వాలుపై క్రమంగా వాలు నిర్మించబడింది. ఈ దశలు కోటలోని ఏ ప్రదేశం నుండి అయినా, ప్రాకా రాల పైభాగంతో సహా యుద్ధ సమయాల్లో సైనికులను త్వరగా సులభంగా చేరుకోవడానికి అను మతిం చాయి.కోట మూడవ రింగ్ ప్రస్తుత వరంగల్ నగరాన్ని చుట్టుముట్టే 12.5 కిలోమీటర్ల (7.8 మైళ్లు) వ్యాసం కలిగిన మట్టి గోడ రూపంలో ఉంది.

ఖిలా వరంగల్ పర్యాటక ఆకర్షణలు కోట లోపల ఉన్న ప్రాంతం తూర్పు-పశ్చిమ దిశలో అక్షసంబం ధమైన రహదారిని కలిగి ఉంది, అక్కడ ఇప్పుడు కొంత మా నవ నివాసం ఉంది. కోట మధ్య భాగం పురావస్తు జోన్‌గా గుర్తించబడింది, ఇక్కడ ఒక గొప్ప శివాలయం శిథిలాలు ఇప్పుడు నాలుగు వైపులా స్వేచ్ఛా ప్రవేశ ద్వారాలు లేదా ద్వారాలతో మాత్రమే కనిపిస్తాయి. ప్రతి ద్వారం కోణ బ్రాకెట్లతో జంట స్తంభాలను కలిగి ఉంటుంది. దానిపై భారీ లైంటెల్ ఉంటుంది. ఈ గేటు ఎత్తు 10 మీటర్లు (33 అడు గులు). ద్వారాలు తామర మొగ్గలు, లూప్డ్ దండలు, పౌరా ణిక జంతువులు, పక్షుల తోకలతో కూడిన విస్తతమైన క్లిష్టమై న చెక్కడాలను కలిగి ఉన్నాయి. శిల్పాలలో ఎలాంటి మత పరమైన చిహ్నాలు లేవు, ఇది సంరక్షించబడిన స్థితికి ముస్లిం ఆక్రమణదారులచే నాశనం కాకుండా ఉండటానికి కారణం అని చరిత్రకారులు చెబుతున్నారు. నాలుగు గేట్‌వేలలో (స్థానిక పేరు చార్కమౌ), ఉత్తర, దక్షిణ చివరలు 480 అడుగుల (150 మీ) దూరంలో ఉన్నాయి. తూర్పు, పశ్చిమ ద్వారాలు ఒకదానికొ కటి 433 అడుగుల (132 మీ) దూరంలో ఉన్నాయి. శివా లయం పూర్తిగా ధ్వంసమైనప్పటికీ, గోడ పలకలు, బ్రాకెట్లు, సీలింగ్ ప్యానెల్లు అనేక శిథిలాలు ఉన్నాయి. రాతి కోటను పర్యట కేంద్రంగా తీర్చిదిద్దుతే ఖిలా వరంగల్ కోటను అప్పుడు కాకతీయ రాజులు ఏలిన గడ్డను, వాళ్ల ఉపయోగించిన ఆయుధాలను స్వయంబులింగేశ్వర స్వామి గుడిని చూసేందుకు అనేక ప్రాంతాల నుండి సెలవుల్లో వచ్చి పర్యాటకులు ఆహ్లాదంగా గడిపే అవకాశం ఉంటుంది తద్వారా స్థానిక యువతకు కొంత ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

నలభీములకు చిరునామా @ కొత్త రాయపర్తి

నవతెలంగాణ-రాయపర్తి

మహాభారతంలో నల భీముడి చరిత్ర నుండి మొదలు నేటికీ వంటకు ఉన్న ప్రాముఖ్యత కింద ఏదైనా దిగదుడుపె అని చెప్పడం అక్షర సత్యం.. ఎంతటి ఫంక్షన్ అయినా ఎలాంటి వంట అయినా రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యకరమైన వంట చేయడం కొత్త రాయపర్తి వంట మాస్టర్లుకు వెన్నతో పెట్టిన విద్య. గత 40 సంవత్సరాలుగా వంట చేసే వృత్తిని జీవనాధారంగా చేసుకొని ఆదర్శంగా జీవిస్తున్నారు.

వరంగల్ జిల్లా రాయపర్తి మండల (రాయపర్తి గ్రామపంచాయతీ) సమీపంలోని ఆమ్లెట్ గ్రామపంచాయతీగా ఉండే కొత్త రాయపర్తిలో సుమారు 200 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో 100కు పైగా వంట మాస్టర్లు ఉన్నారు. వీరు శుభకార్యాలకు, రాజకీయ పార్టీల మీటింగులకు, సమావేశాలకు, జాతరలో వంట చేయడమే కాకుండా వరంగల్, హన్మకొండ, హైదరాబాద్ పట్టణాల్లోని ప్రముఖ హొటల్స్‌లో చెఫ్‌గా పనిచేస్తున్నారు. 20 సంవత్సరాల యువ కుడి నుండి మొదలు 60సంవత్సరాల వద్ధుడు కూడా వంట మాస్టర్‌గా పనిచేస్తుండడం గొప్ప విషయం. వీరిలో ఎవరు హొటల్ మేనేజ్మెంట్ చదువులు చదవలేదు. ప్రత్యేకంగా ఎక్కడ శిక్షణ తీసుకోలేదు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర ఆయన మేడారం జాతరలో, ఐనవోలు మల్లన్న జాతరలో వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానే కాకుండా ఇతర జిల్లాల్లోనూ జరిగే జాతరలో దేవదాయ శాఖ సిబ్బందికి, పోలీస్ శాఖ వారికి, ఆర్టీసీ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మి కులకు వంటలు చేస్తుంటారు. జిల్లా కేంద్రంలో పేరుగాంచిన హొటల్లో కొత్త రాయపర్తికి చెందిన వారు మెన్ చెఫ్‌లుగా పనిచేస్తున్నారు. ఈ హొటలలో బస చేయడానికి వచ్చే ముఖ్య మంత్రులకు, మంత్రులకు, ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నత అధికారులకు కొత్త రాయపర్తి చెందిన చెఫ్ లే వండి వడ్డిస్తుంటారు. ఇలా వారి వంట ప్రతిభను కనబరుస్తూ గ్రామానికి సైతం పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నారు.

వంట వత్తే జీవనాధారం : గారె యాకుబ్



(సీనియర్ వంట మాస్టర్)

గత 30ఏండ్లుగా వంట వత్తిపైనే ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్న.. ప్రముఖ హొటలలో మొదలు అన్ని కార్యాలకు వంట చేస్తాము. పెద్ద ఫంక్షన్ హాల్‌లో, రాజకీయ పార్టీల సమావేశాల్లో, మీటింగుల్లో వంటలు చేస్తూ రుచికరమైన ఆహారాన్ని అందిస్తాము. మేడారం ఐనవోలు జాతరలో వంటలు చేసి దేవదాయ శాఖ ఉన్నతాధికారులతో ప్రశంస పత్రాలు తీసుకోవడం జరిగింది. కొత్త రాయపర్తిలో ఇంటికొక వంట మాస్టర్ ఉన్నారు. సామాన్యులకు అందుబాటు ధరల్లో వంటలు చేస్తాము. ప్రభుత్వ ఉద్యోగాలు దొరకలేని పరిస్థితుల్లో చదువుకున్న యువతకు వంట వత్తి ఒక వరంగా దొరికింది. సాయిబాబా క్యాటరింగ్ పేరుతో నిర్విరామంగా వంట కార్యక్రమాలు చేస్తున్నాము.

వంట పని చేస్తూనే.. : గారె కుమారస్వామి, సీనియర్ వంట మాస్టర్)

గత 35ఏండ్లుగా వంట పని చేస్తూ కుటుంబానికి పోషించుకుంటున్నాను. ఆడపిల్లల పెళ్లిళ్లు సైతం వంట పని చేసి వచ్చిన డబ్బులతోనే పెళ్లిళ్లు చేశాను. ప్రస్తుతం హన్మకొండలోని ప్రముఖ కార్పొరేట్ హాస్టల్లో మెన్ చెఫ్‌గా పని చేస్తూ తప్తి కలిగిన జీతభత్యాన్ని తీసుకుంటున్నాను. ఊరిలో అధిక శాతం వంట పని చేస్తున్నారు. అందులో ఎక్కువమంది మాస్టర్లుగానే స్థిరపడడం సంతోషకరం.

గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్

నవతెలంగాణ-నెక్కొండ

శ్రీ సేవలాల్ మహరాజ్, మేరమ్మ తల్లికి పూజలు చేసే ప్రధాన క్రమంలో ఈ తీజ్ వేడుకలకు నాంది పలికింది. యువతులు కోరుకున్న వరుడు కావాలని, తండాల్లో పంటలు సమృద్ధిగా పండాలని, పాడిపశు సంపద పెంపొందాలని, తండావాసులందరూ ఆరోగ్యాలకు విరసిల్లాలని కోరుకుంటూ తొమ్మిదిరోజులపాటు తీజ్ వేడుకను నిర్వహించుకుంటారు. ఈ వేడుకలను ప్రతియేటా నియమ, నిష్ఠలతో కూడిన గిరిజన సాంప్రదాయాలు, సంస్కృతిని పాటిస్తూ వేడుకలు నవరాత్రులు చేపడుతారు.





గిరిజన తండాల్లో చేపట్టే తొమ్మిది రోజులపాటు కఠిన నియమ, నిష్టలతో తీజ్ వేడుకలను చేపడుతారు. తీజ్ వేడుకల్లో భాగంగా తండా లోని పెద్ద మనిషి ఇంటివద్ద మొదటిరోజు తండావాసులంతా పొగై సా యంత్రంవేళ గోధుమలతో పాటు శెనగలు, నవధాన్యాలు నానబెట్టి తీజ్ వేడుకలను ప్రారంభించుకుంటారు. ఈ క్రమంలో మరుసటిరోజు చిన్న చిన్నగా అల్లిన తీగకర్ర బుట్టల్లో మట్టితో అలికి అందులో గోధుమలను నా టుకుంటారు. ఆ మరుసటి మూడోరోజున ఓ కర్రలతో తయారు చేసుకున్న మంచె(పందిరి) ఏర్పాటు చేసుకుని ఆ మంచెపై గోధుమ బుట్టలను పెట్టి ఆ రోజునుండి ప్రతిరోజు తొమ్మిది రోజుల వరకు పెళ్లి కాని యువతులు ప్రతిరోజు నియమ, నిష్టలతో, ఆట పాటలతో బుట్టల్లో నీరు పోస్తుంటారు. ప్రతిరోజు ఉదయం, మద్యాహ్నం, సాయంత్రంవేళ బుట్టల్లో నీళ్లు పోస్తూ ఆడిపాడి సందడి చేస్తారు. ఈ వేడుకల తొమ్మిది రోజులు ఆ యువతులు మాత్రం నియమాలను పాటిస్తూ ప్రత్యేకంగా ఆహార నియమాలను పాటి స్తారు. యువతులు మాత్రం తొమ్మిది రోజుల్లో ఎలాంటి మాసం(మసాలా) పదార్థాలు తీసుకోకూడదనే నియమంతో పూజలు చేస్తారు. తీజ్ గోధుమ బుట్టలను కాపాడుకునేందుకు పూర్తిగా ఆకు కూరలు, కూరగాయలు, జోన్న రొట్టెలు మాత్రమే తీసుకుంటూ నియమాలను పాటిస్తారు. సాంప్రదా యమైన తీజ్ వేడుకను సేవలాల్ మహరాజ్, మేరమ్మా దేవతలే జరిపి స్తారని తండాల్లోని గిరిజనుల నమ్మకం, విశ్వాసం.గ్రామంలోని గుట్ట ప్రాం తాల్లో ఎవ్వరూ తొక్కని మట్టిని తీసుకువచ్చి యువతి, యువకుల బొమ్మ లను తయారు చేసారు. రొట్టెలను బియ్యపు పిండితో తయారు చేసి నైవేధ్యం పెట్టి సమర్పిస్తారు. అనంతరం డప్పు చప్పుళ్లు, డిజే సౌండ్స్‌తో ఇం టింటికి వెలుతూ నైవేద్యంను అందిస్తూ ఆటపాటలతో తండాల్లో సందడి చేస్తారు. తొమ్మిదవరోజు సాయంత్రంవేళ తండావాసులందరూ చేరుకుని మంచెవద్ద మట్టితో చేసిన బొమ్మలను పెట్టి ప్రత్యేక పూజలు చేస్తారు. అన్నం, బెల్లంతో కూడిన నైవేద్యంను తయారు చేసి మంచెవద్ద పెట్టి సేవాలాల్ మహరాజ్‌కు చిన్నా పెద్దా తేడాలేకుండా పూజల్లో పాల్గొంటారు. అనంతరం మంచె పైనుంచి గోధుమ బుట్టలను తీసుకుని యువతులు నెత్తిన ఎత్తుకుని డప్పు , చప్పుళ్ల నడుమ ఆట, పాటలతో నృత్యాలు చేసు కుంటూ ఓ పక్క బాధతో బుట్టలను నిమజ్జనానికి తరలిస్తారు. స్థానిక చెరు వులు, కుంటల వద్దకు బుట్టలను తీసుకెళ్లిన యువతులు ఆ బుట్టలను నీళ్లలో నిమజ్జనం చేస్తారు. ఇంటికి చేరుకున్న ఆడపడుచుల కాళ్లను కడిగి అన్నాదమ్ములు ఆశీర్వాదం తీసుకోవడంతో తీజ్ వేడుక ముగుస్తుంది.

తీజ్ గిరిజన సంప్రదాయానికి ప్రతీక: బానోత్ సాయి, గొట్లకొండ

గిరిజన తండాల్లోని ప్రతియేటా ఏంతో గోప్ప పండుగగా చేపట్టే తీజ్ గిరిజన సాంప్రదాయం, సంస్కృతికి ప్రతీక నిలుస్తుంది. గిరిజన తండాల్లో అతిపెద్ద పండుగ తీజ్ చేపడుతాం. తీజ్ పండుక పెళ్లి కాని యువతులకు ఓ వరంలాంటిది. ఈ వేడుక మా సంతోషాన్ని రెట్టింపు చేస్తుంది.

నియమ, నిష్టలే తీజ్‌లో ప్రత్యేకం : గుగులోత్ అస్మిత

తీజ్ వేడుక మొదలైనప్పటినుండి నిమజ్జనం వరకు నియమ, నిష్టలే ప్రధానం పాటిస్తాం. ప్రతిరోజు ఉదయం, మద్యాహ్నం, సాయంత్రం బుట్టల్లో నీళ్లు పోసేందుకు ఇష్టంగా చేపడుతాం. ప్రతిరోజు బుట్టల్లో నీళ్లు పోసేందుకు మూడు పూటల స్నానం ఆచరించి నీరు పోసి పూజిస్తాం. భక్తి శ్రద్దలతో ప్రీతికరంగా పూజలు చేపడుతాం.

బంగారు భవిష్యత్, తండా సౌభాగ్యం కోసం: దారావత్ వర్ష

యువతులు ముఖ్యంగా తీజ్ వేడుకల్లో పాల్గొంటారు. తీజ్ వేడుకల్లో పూజల్లో పాల్గొన్న మాకు మంచి భవిష్యత్‌తో పాటు మంచి భర్త లభించాలనే కోరికతో పూజలు చేస్తాం. తండాల్లోని పాడి పశు సంపద వృద్ధి చెందాలని, సమృద్ధిగా పంటలు పండాలని ఆశతో పూజలు చేస్తాం. ఆట, పాటల్లో అందరి ఆనందం పంచుకుంటాం.

విద్యార్థుల బంగారు భవిష్యత్తే శ్రీ మహాత్మా స్కూల్ లక్ష్యం

ఒత్తిడి లేని విద్య విధానం స్కూల్ ప్రత్యేకత
బీద, మధ్యతరగతి కుటుంబాల వారికి అందుబాటులో ఫీజులు
ఆహ్లాదకరమైన వాతావరణంలో స్కూల్ ఏర్పాటు
సామాజిక బాధ్యతగా విద్య సేవ స్కూల్ యాజమాన్యం

నవతెలంగాణ-రాయపర్తి

గ్రామీణ ప్రాంతంలోని మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తూ... విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఉన్నతమైన విద్యను అందించడమే లక్ష్యంగా శ్రీ మహాత్మా హై స్కూల్ యాజమాన్యం పని చేస్తుంది. చిన్నతనం నుంచే పిల్లలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందిస్తూ ఒత్తిడి లేని విద్యా విద్యావిదానం, బీద మధ్యతరగతి కుటుంబాల వారికి అందుబాటు ఫీజులతో అత్యుత్తమ విద్యను అందించడం స్కూల్ ప్రత్యేకత. మండలకేంద్రంలో 2011 సంవత్సరం నుంచి విజయవంతంగా రన్ అవుతుంది. స్వతంత్ర, గణతంత్ర దినోత్సవాలే కాకుండా మహనీయుల జయంతులను పురస్కరించుకొని ప్రతి ఒక్క కార్యక్రమాన్ని యజమాన్యం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంది. స్వతంత్ర సమర యోధుల వేషధారణతో విద్యార్థులు మండల ప్రజలను ఆకట్టుకున్నారు. పచ్చటి ప్రకతిలో పాఠశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్య, క్రీడా, సంస్కృతిక రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు.



సందర్భంగా శ్రీమహాత్మా హై స్కూల్ చైర్మన్ కుంట రమేష్ మాట్లాడుతూ... సృజనాత్మకతతో కూడిన విద్యా విధానం అందించడంలో తాము ముందువుంటామని తెలిపారు. విద్యార్థి కేంద్రంగానే బోధన చేస్తూ విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అందుకే ప్రతి ఏటా విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ మార్కులు సాధిస్తున్నామని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే పిల్లలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎల్ఈడీ టివిల ద్వారా విద్య బోధనలు అందిస్తున్నాము అన్నారు. విద్యార్థులకు విద్యపై ఆసక్తి కలిగించేలా ప్రోత్సహిస్తున్నాము అని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అన్ని రంగాల్లోనూ నైపుణ్యత ఉంటేనే ఉన్నతంగా రాణించగలరని తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టి తీర్చిదిద్దుతు న్నామన్నారు. విద్యార్థుల యొక్క చదువు ప్రావీణ్యత, ఉన్నతిని ప్రతి నెలా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటుచేసి తెలియ చేస్తున్నామన్నారు. అంతేకాకుండా విద్యా సంస్థ అభివద్ధికి



సంబంధించి తల్లిదండ్రుల వద్ద నుండి కూడా సలహాలను తీసుకుంటున్నట్లు తెలిపారు.

శ్రీ మహాత్మ హై స్కూల్ ప్రత్యేకత...

సొంత భవనంలో చక్కటి విద్యను అందించడంతో పాటు బస్సు సౌకర్యం కూడా ఉంటుంది. సాధారణ విద్యార్థులు అసాధారణ ఫలితాలను వచ్చేలా తీర్చిదిద్దుతారు. నైపుణ్య రంగాలలో ప్రతిభను పెంచడంతో పాటు ప్రాథమిక, మాధ్యమిక పరీక్షలకు శిక్షణ ఇస్తారు. చేతిరాతకు సంబంధించి ప్రత్యేక క్లాసులను బోధిస్తారు. అందరికీ అందుబాటులో ఉండేలా ఫీజులు ఉంటాయన్నారు. పూర్తిస్థాయి అనుభవం, అంకిత భావం గల ఉపాధ్యాయులచే శిక్షణ అందిస్తున్నారు.



1 నుండి 5వ తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాలు గల పాఠ్యపుస్తకాలచే విద్యాబోధన చేస్తారు. నర్సరీ, ఎల్‌కెజీ, యుకెజి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా పద్ధతుల ద్వారా బోధన, మనో వికాసానికి ఆటవస్తువులను ఏర్పాటు చేసి పీఈడీ ఉపాధ్యాయులచే శిక్షణ ఇస్తారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు ప్రతిరోజు తమతమ ప్రతిభగల క్రీడల్లో శిక్షణ ఇస్తూ క్రీడారంగంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించడానికి తమ వంతు కషి చేస్తున్నారు. స్పోకెన్ ఇంగ్లీషులో ప్రత్యేక శిక్షణ, ప్రాథమిక విద్య నుండే కంప్యూటర్ విద్యను అందిస్తారు. ప్రతిరోజూ పిల్లల ప్రోగ్రెస్‌ను తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్ ద్వారా పంపిస్తారు. చివరిగా యాజమాన్యం ఈ విధంగా తెలిపారు... నేటి బాలలను భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా తీర్చిదిద్దుతాము అని స్పష్టం చేశారు.

నిధులు విడుదల చేస్తేనే..


పాకాల, రంగయ్య చెరువు ప్రాజెక్టు పనులు పూర్తి

నవతెలంగాణ-నర్సంపేట

చారిత్రక పాకాల సరస్సులోకి, రంగయ చెరువులోకి తా త్కాలికంగా నీటిని విడుదల చేశారు. దీంతో రైతుల్లో కొంత భరోసా నెలకొంది. కానీ, రూ.305కోట్లతో మం జూరు కాగా 32వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడిన రంగయ్య చెరు వు ప్రాజెక్టు కింద కాల్వల లైనింగ్ పూర్తి కాలేదు. ఆయకట్టుకు నేరుగా నీరందడానికి పంపిణీ పిల్లల కాల్వలు తవ్వకాలు చేపట్ట లేదు. నల్లబెల్లి, దుగ్గొండి, నర్సం పేట మండలాల పరిధిలలో స్థిరీకరించిన ఆయకట్టుకు నేటికీ నీరందని పరిస్థితి. మరో వైపు రామప్ప నుంచి పాకాలకు పైప్‌లైన్ ద్వారా నీరందుతున్నప్పటికీ చివరి ఆయకట్టుకు నేటికీ నీరందకుండా పోయింది. కాల్వల ఆధునీకరణ పనులు చేయ కపోవడం వల్ల యాసంగిలో చివరి ఆయకట్టులో సాగు చేసిన పంట ఎండిపోయి నష్ట పోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. వందల కోట్ల ప్రాజెక్టులు దాదాపు పూర్తి కావచ్చినా కాల్వలు పూర్తిస్థాయిలో లేవు. ఈ రెండు ప్రాజెక్టులకు సాంకేతిక అడ్డం కులను తొలగించి నిధులు విడుదల చేస్తేనే పనులు పూర్తవుతాయని రైతులు పేర్కొంటున్నారు.

నియోజవర్గంలో ఉన్న రంగయ్య చెరువు, పాకాల కింద 70వేల ఎకరాల ఆయకట్టుకు రెండు పంటలకు సరిపడా సాగు నీరు అందనుంది. రంగయ చెరువు కింద 32వేలు, పాకాల కింద ఏడు నుంచి ఎనిమిది వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు సాగునీరు అందే అవకాశం ఉంది. కాకతీయుల కాలం నాటి పాకాల చెరువు తూములు, కాల్వలు ఆధునీకరిస్తేనే చివరి ఆయకట్టుకు సాగు నీరందుతుంది. ఇందుకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.200కోట్లతో అంచనా రూపొందించి ప్రభుత్వానికి నివేదించినా నిధులు మంజూరు కాలేదు. ఇప్పటికే పాకాల చెరువు కింద ఉన్న జాలు బంధం కాల్వ కింద ఉన్న 2వేల పైచిలుకు చివరి ఆయకట్టుకు నీరందక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాల్వకు లైనింగ్ చేయ కపోవడంతో పిచ్చి మొక్కలు పేరుకపోయి నీటికి అడ్డంకిగా మారింది. ఏటా ప్రజా ప్రతినిధుల సహకారంతో తాత్కలికంగా పనులు చేపట్టిన ఫలితం లేకుండా పోతోంది. తుంగబంధం, సంగె తూముల్లో నుంచి లీకేజీలు ఏర్పడి చెరువులోని నీరంతా వృథాగా పోతుంది. 3 టీఎంసీల నీటి సామార్థ్యం కలిగి చెరువు కింద అధి కారికంగా 28వేల ఆయకట్టు నిర్దేశించారు. అనధికారికంగా మరో 3వేల ఎకరాల మేర సాగవుతుందని అంచనా. జే-చొక్కరావు దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా చెరువుల్లోకి మొత్తంగా 5 టీఎంసీల నీరు విడుదల చేసి. రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు నీరందించాలనే లక్ష్యం నెరవేరాల్సి ఉంది.

రంగారావుపల్లె వద్ద చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు మూడో దశలోని ఐదో ప్యాకేజీ పంపుహౌస్ (రంగరాయచెరువు ప్రాజె క్టు) నిర్మాణం పూర్తయింది. ఇప్పటికే సాగునీటి శాఖ ఇంజి నీర్లు ఈ పంపుహౌస్ నుంచి రెండేండ్ల పాటు యాసంగి పంటకు నీటి విడుదల చేశారు. ఇదే తీరులో ప్రతి సంవత్సరం 131 రోజుల పాటు రెండు మోటర్లతో ఎత్తిపోయడం ద్వారా నర్సంపేట నియోజకవర్గానికి రెండు టీఎంసీల నీరు అందనుంది. రం



గారావుపల్లె వద్ద ఇదే పంపుహౌస్‌ను ఆనుకుని చేపట్టిన రామప్ప- పాకాల ప్రాజెక్టు పంపుహౌస్‌ల ద్వారా ఈ నియోజకవర్గానికి ప్రతి సంవత్స రం ఇంకో మూడు టీఎంసీల నీరు చేరనుంది. రామప్ప-రంగయ్య చెరువు ప్రాజెక్టు ద్వారా 32వేల ఎకరాలకు సాగు అందాల్సి ఉంది. రామప్ప- పాకాల ప్రాజెక్టు పూర్తయ్యాక మరో 35వేల ఎకరాలకు మొత్తాంగా ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా 70వేల ఎకరాలకు దేవాదుల ప్రాజె క్టు మూడో దశ నుంచి నీరు అందేలా సాగునీటిశాఖ ఇంజినీర్లు రూపొందించారు. ప్రాజెక్టు నిర్మాణ పనులను 2020 జూలై 31వరకు మాత్రమే పూర్తి చేయాల్సి ఉండగా కాల్వల పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. మెగా కన్‌స్ట్రక్షన్ కంపెనీ చేపడుతున్న ఈ పనులపై సాగు నీరు ఇంజనీరింగ్‌శాఖ సరైన పర్యవేక్షణ లేకుండా పోయింది.

రంగయ్య చెరువు ప్రాజెక్టు లక్ష్యం..

సుమారు 35వేల ఎకరాలకు సాగు నీరందించేలా నీటి పారుదల శాఖ ఇంజినీర్లు రంగరాయ చెరువు ప్రాజెక్టుకు రూ పకల్పన చేశారు. ఇందులో భాగంగా ములుగు జిల్లా కేంద్రం శివారులోని రంగారావుపల్లె వద్ద రామప్ప రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు ఈ ప్రాజెక్టు పంపుహౌస్ నిర్మాణం చేపట్టారు. పంపుహౌస్ నిర్మాణం పూర్తయింది. ఎత్తిపోతల కోసం రెండు మోటర్లు ఏర్పాటు చేశారు. వీటిలో ఒక్కో మోటరు సామర్థ్యం 5.07 మెగావాట్లు. ఈ రెండు మోటర్లు సంవత్సరంలో 131 రోజుల పాటు ఎత్తిపోస్తే 2టీఎంసీల నీరు రంగరాయచెరువు ప్రాజెక్టు ప్రతి పాదిత ఆయకట్టుకు చేరనుంది. రామప్ప రిజర్వాయర్ నుంచి పం పుహౌస్ వరకు 800 మీటర్ల పొడవు అప్రోచ్ కెనాల్ నిర్మించారు. రామప్ప చెరువు లోకి వచ్చే దేవాదుల నీరు అప్రోచ్ కెనాల్ ద్వారా పంపుహౌస్‌లోకి చేరుతుంది. ఈ నీటిని రెండు మోటర్లతో ఎత్తిపోతల ద్వారా నర్సంపేట నియో జకవర్గానికి తరలించేందుకు ఇక్కడి నుంచి 23.70 కిలోమీటర్లు (గ్రావిటీ పైపులైన్ కలిపి) 1.70మీటర్ల డయాతో కూడిన పైపులైన్ వేశారు. ఈ 6.208 కిమీ, 11.905కిమీ, 13.525కిమీ, 23.70కిమీ వద్ద డెలివరీ సిస్టర్న్(డీసీ) నిర్మించారు. వీటి నుంచి లింక్ మెయిన్ కెనాల్(ఎల్ఎంసీ), రైట్ మెయిన్ కెనాల్(ఆర్ఎంసీ), లెఫ్ట్ మెయిన్ కెనాల్(ఎల్ఎంసీ) ద్వారా నిర్దేశిత ఆయకట్టుకు నీరందనుంది. ఇదే డీసీల నుంచి అవసరమైతే పాకాల చెరువులోకి దేవాదుల ప్రాజెక్టు నీరు చేరేలా ఏర్పాట్లు చేశారు. ప్రతిపాదిత ఆయకట్టుకు నీరిచ్చేందుకు డీసీల పరిధి కాల్వల నిర్మాణాలు అర్థాంతంగా ఆగిపోయాయి. ప్రభుత్వం చొరవ చూపి పనులు పూర్తి చేయిస్తేనే రైతుల సాకారం నెరవేరుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పేదోడికి ఇంజనీరింగ్ విద్య..మిథ్యేనా ?

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులు భారీగా పెరిగాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అమాయకత్వమే ఆసరాగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు దోపిడీకి తెరలేపాయి. ఫీజులు పెంచుకోవడానికి ఏకంగా హైకోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవడం, లక్షల్లో ఫీజులు నిర్ధారించడం ఆందోళన కలిగిస్తున్నది. 40 ఇంజినీరింగ్ కాలేజీల్లో ఏడాదిఫీజు రూ. 30-50లక్షపైనే చెల్లించాల్సి వస్తే ఇంజనీరింగ్ విద్యలో చేరే పేద విద్యార్థులు ఎందరుంటారు? ఫీజులను కట్టడి చేయాల్సిన ప్రభుత్వం ఆ బాధ్యతను గాలి కొదలగా, సర్కారు వర్సిటీలు కూడా ప్రైవేటు కాలేజీలకు ఏమాత్రం తీసిపోకుండా ఫీజులు పెంచుతున్నాయి. ఇదంతా పేదోడికి ఇంజనీరింగ్ విద్యను దూరం చేసే కుట్రలో భాగమే!

ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో కనీస ఫీజు రూ.60 వేలు ఉంటే, వర్సిటీ క్యాంపస్, సర్కారు కాలేజీల్లో మాత్రం రూ. 80వేలకు పెంచేశారు. గడిచిన కొన్నేళ్లలో సర్కారు కాలేజీల్లోనే మూడింతల ఫీజు పెరగడం దేనికి సంకేతం? సెల్ఫైనాన్స్ లోనూ ప్రైవేటు కాలేజీలకు పోటీగా సర్కారు వర్శిటీలు, కాలేజీలు రూ.లక్షల ఫీజును నిర్ధ యించాయి. జేఎన్టీయూ, ఓయూ వరుసగా కొన్నేళ్లలో బీటెక్ ఫీజులు పెంచడంతో పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులపై తీవ్ర భారం పడనుంది. ప్రైవేటు కాలేజీల్లో ఇంజనీ రింగ్ ఫీజులను కంట్రోల్ చేయాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా, సర్కారు యూనివర్శిటీలు ఫీజులు పెంచడం ఎంత వరకు న్యాయం.

అడ్డగోలు సీట్ల అమ్మకం

ఇంజనీరింగ్ అడ్మిషన్ ప్రక్రియ ఇంకా మొదలుకాక ముందే ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు లక్షలాది రూపాయలకు సీట్లు అమ్ముకుంటూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నాయి. రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం ఇంజనీరింగ్ సీట్లకు ఇప్పటికే ఏఐసీటీఈ అను మతులు ఇచ్చింది. ఇప్పటికే కొనసాగుతున్నసీ ట్లతోపాటు ఈసారికొత్తగా సీఎస్ సంబంధిత కోర్సుల (7,815 సీట్ల)కు ఏఐసీటీఈ అనును తులు ఇచ్చింది. సంబంధిత యూనివర్సిటీలు జేఎన్టీయూ, ఓయూ ఆయా కాలేజీల్లో సౌలత్ లు, క్వాలిఫైడ్ ఫ్యాకల్టీ, లేబరేటరీలు నిబంధనల ప్రకారం ఉన్నాయా? లేవా? అని తనిఖీలు నిర్వ హించి గుర్తింపు ఇవ్వాల్సి ఉంది. కానీ, ఇప్పటి వరకు



అలాంటి చర్యలేమీ తీసుకోవడం లేదు. దీంతో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు ఎలాంటి సౌకర్యాలు లేకున్నా.. ఒక్కో సీటును లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నాయి.

ఫీజులు రెగ్యులేటరీ కమిటీ ఉన్నా..

సాధారణంగా ప్రతి మూడేండ్లకోసారి ఇంజనీరింగ్ ఫీజులను తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ సవరిస్తుంది. కరోనా కారణంగా ఈసారి ఫీజులను పెంచేది లేదని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా, దాన్ని సహించని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు హైకోర్టుకు వెళ్లి ఫీజులు పెంచుకోవడానికి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చుకున్నాయి. కానీ, తుది నిర్ణయం తీసుకునే వరకు కట్టిన ఫీజులను కాలేజీ అకౌంట్స్‌లోనే ఉంచాలని హైకోర్టు నిర్ణయించింది. అంటే ప్రభుత్వం ఫీజులను నిర్ణయించే దాకా కూడా ప్రైవేటు కాలేజీలు ఓపిక పట్టడం లేదు. ఇంకోవైపు 'బి' కేటగిరీ సీట్లను ఇష్టానుసారం అమ్ముకుంటున్నాయి. ఇవి కూడా మెరిట్ ప్రకారమే భర్తీ చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఒక పథకం ప్రకారం కన్వీనర్ కోటా సీట్లను 'బి' కేటగిరీ సీట్లుగా మార్చిడబ్బులు పొందడమే లక్ష్యంగా పని చేస్తున్నాయి. సదుపాయాలు, క్వాలిఫైడ్ ఫ్యాకల్టీ, లేబరేటరీల మీద దష్టి పెట్టాల్సిన కాలేజీ యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పడి ఫీజులు పెంచుకునే కుట్ర చేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలపై తక్షణమే తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలి.

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

విచ్చలవిడిగా ఫీజులు పెంచుకోవడానికి అను మతులు ఇస్తున్న ప్రభుత్వం, దానికి తగినట్టుగా పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ మాత్రం ఇవ్వడం లేదు. పెంచిన పీజుల భారాన్ని విద్యార్థులపై మోపడం ద్వారా వేలాది మంది పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

– ఎద్దు రాహుల్(ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల ప్రధాన కార్యదర్శి)

నవతెలంగాణ

ప్రజల, ప్రభుత్వాల వారధిగా నవతెలంగాణ పత్రిక: సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి -పీసీసీ సభ్యులు



ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ పత్రిక పనిచేస్తుంది.ప్రజా సమస్యలను గళం విప్పి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తోంది. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో చైతన్యం నింపడం పత్రిక లక్ష్యంగా చేసుకోవడంలో నవతెలంగాణ సేవల అభినందనీయం. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో కృషి ఎనలేనిది. నవతెలంగాణ తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యంకు, పాత్రికేయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.








నైతిక విలువలతో కూడిన పత్రిక నవతెలంగాణ : బూర్గుపల్లి శ్రావణ్‌కుమార్,జ్యోతిష్యవాస్తు బ్రహ్మ-నెక్కొండ

పత్రిక రంగంలో ప్రజా ఉద్యమాలను , ప్రజా ఆక్షాంక్షల కోసం నైతిక విలువలతో పోరాటాలు సాగిస్తున్న నవ తెలంగాణకు అభినందనలు.



ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలను పరిష్కరి స్తూనే వినియోగ˘దారులను చైతన్యం పరచడంలో పత్రిక సేవలు ప్రశంసనీయం. ప్రతిక ప్రజల పక్షాన నిలిచిపోరాటాలు సాగిస్తూ మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నాం. తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేస్తున్న నవతెలంగాణ సంపాదకీయానికి, పాత్రికేయులకు, సిబ్బందికి వినియోగదారుల మండలి తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.




నవతెలంగాణకు 9వవార్షికోత్సవం శుభాకాంక్షలు : వేముల రాజ్‌కుమార్ - తహసీల్దార్, నెక్కొండ

ప్రతిక రంగంలో ఎన్నో ఒడిగుడుకులు ఎదురుకుంటూ 9 వసంతాలు పూర్తి చేసుకున్న నవతెలంగాణ పత్రికకు వార్షికోత్సవం శుభాకాంక్షలు. ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా నిలుస్తూ సవాళ్లను స్వీకరిస్తూ ప్రతిక పోరాటాలు సాగించడం అభినందనీయం.













ప్రజల పక్షంగా నిలిచే పత్రిక నవతెలంగాణ: రావుల హరీష్‌రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ -నెక్కొండ

నవతెలంగాణ గత తొమ్మిది సంవ త్సరాలు ప్రజల పక్షాల నిలిచి ప్రజా సమస్యలపై అక్షర యుద్ధం చేయడం సంతోషకరం. నవతెలంగాణ పత్రిక ప్రజా, రైతాంగ పత్రికగా నిలిస్తోంది. ప్రజల పక్షాన నిలిచే నవ తెలంగాణ తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పత్రిక యాజమాన్యంకు, పాత్రికేయులకు శుభాకాంక్షలు.

ప్రజల్లో చైతన్యం,అవగాహన పెంపే నవతెలంగాణ లక్ష్య: మహేందర్, ఎస్సై -నెక్కొండ

సమాజంలోని మోసాలపట్ల ప్రజల్లో చైతన్యం, అవగాహన పెం పొందించడంలో నవ తెలంగాణ పత్రిక ప్రత్యేకం. ప్రజలను చైతన్యం పరిచేందుకు పోలీసులు అనునిత్యం తపన పడుతుంటే నవ తెలంగాణ పత్రిక తన వంతుగా అవగాహన పెంపొందించడం గోప్ప విషయమన్నారు తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవ తెలంగాణ పత్రిక భాగస్వామ్యానికి, విలేకరులకు శుభాకాంక్షలు.









మేడారంలో ఘనంగా పొట్ట పండుగ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని మేడారంలో బుధవారం సమ్మక్క పూజారులు పొట్ట పండుగ ఘనంగా నిర్వహించారు. మాఘ కార్తె సందర్భంగా పూజారులు పొట్ట పండుగ నిర్వహిస్తారు. మేడారం సమ్మక్క గుడి శుద్ధి చేసి పసుపు, కుంకుమలతో అలంకరించారు. సమ్మక్క సారలమ్మ గద్దెలను కూడా అలికి ముగ్గులు వేసి పూజలు చేశారు. బుధవారం రాత్రి సమ్మక్క గుడిలో పొట్ట పండుగ పూజలు నిర్వహించి రాత్రంతా వనదేవత గద్దెల వద్ద పూజారులు డోలు వాయిద్యాలతో సంబరాలతో, జాగారాలు నిర్వహించారు. అనంతరం పొట్టకు వచ్చిన కూరగాయలు, ఈ సీజన్లో కాసిన వివిధ రకాల కూరగాయలు, పండ్లు, మొక్కజొన్న కంకులు, ఆకుకూరలు నైవేద్యంగా సమర్పించారు. పొట్ట పండగ నాడు వనదేవతలకు మొదటి పంట సమర్పించనిదే ఏ కాయగూర పండ్లను ముట్టబోమని పొట్ట దశలో ఉన్న పంటలను అమ్మవార్లకు సమర్పించడం సాంప్రదాయమని ఆదివాసి గిరిజనులు తెలిపారు. పొట్ట పండుగతో మేడారంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఆదివాసి గిరిజన మ్యూజియం అసిస్టెంట్ క్యూరేటర్ కుర్సం రవి, పూజారులు కొక్కెర కృష్ణయ్య, రమేష్, మునేందర్, మహేష్, అరుణ్, సిద్ధబోయిన స్వామి, బోజారావు, పాపారావు, దీప దూప నైవేద్య పూజారి దోబె నాగేశ్వరరావు, సందీప్ తదితర పూజారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



భూ క్రమబద్ధీకరణ పారదర్శకంగా నిర్వహించాలి

జిడబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖ డే

నవతెలంగాణ-వరంగల్

భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిడబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని చింతగట్టు, భీమారం ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక, ఇరిగేషన్ విభాగాల అధికారులు ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను సంబంధించి నమోదు చేస్తున్న భూమి, ప్లాట్ల వివరాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరి శీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన యాప్లో యాప్ లో క్రమబద్ధీకరణ చేయు భూముల, ప్లాట్ల వివరాలు నిబంధనల మేరకు పకడ్బం దీగా నిర్వహించాలన్నారు. ఎల్ఆర్ఎస్ వివరాల నమోదు సమయంలో ప్రభుత్వ భూములకు నష్టం కలగకుండా, నీటి వనరులు కాలువలు చెరువుల ఆక్రమణలకు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటీని కట్టుదిట్టంగా నిర్వహించి సకాలంలో క్రమబద్ధీకరణ పూర్తి చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు సంబంధిత ధ్రువపత్రాలు లేనిచో సంబంధిత దరఖాస్తుదారుడి నుంచి సేకరించాలని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీంద్రరెడ్డి, ఏసీపీలు శ్రీనివాస్‌రెడ్డి, రజిత ఈర్షద్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ములుగు

మంత్రి సీతక్క హామీ ప్రకారం కొత్త జీవో వచ్చేవరకు రిటైర్మెంట్ అవుతున్న అంగన్వాడి టీచర్లు ఆయాలకు జూలై నెల డ్యూటీ చేసినారనీ, వేతనం చెల్లించాలని సిఐటి జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కే సరోజన అధ్యక్షతన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కొత్త జీవో త్వరలో ఇస్తున్నామని అది వచ్చేవరకు ఎవరిని రిటైర్మెంట్ చేయమని చెప్పి రిటైర్మెంట్‌కు దగ్గర ఉన్న అంగన్వాడి టీచర్లు ఆయాలు జూలై నెలలో విధులు నిర్వహించినప్పటికీ అధికారులు వేతనాలు చెల్లించ పోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇటీవల ప్రభుత్వ నిబంధనలను ప్రకారం టీచర్లుగా ప్రమోషన్ పొందిన అంగన్వాడీలకు మినీ టీచర్ జీతం ఇచ్చారని, మెయిన్ అంగన్వాడి టీచర్ ఇవ్వాల్సి ఉందని అన్నారు. ప్రమోషన్ వచ్చినప్పటికీ కొన్ని నెలలు మెయిన్ టీచర్ జీతం ఇచ్చి మళ్లీ మినీ టీచర్ జీతం తక్కువగా ఇయ్యడం అంటే అధికారుల తీరు అర్థం కాకుండా అంగన్వాడీలు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి సమ్మక్క, వెంకటరమణ, రమాదేవి, రోహిణి, సత్యనారాయణమ్మ, సరోజ, సారమ్మ, రజిత పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ పరిధి గొర్రెకుంటలోని అంబేద్కర్ విగ్రహానికి బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేదాసి మోహన్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ఆగస్టు 1న సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ చేయుటకు తమ సిద్ధంగా ఉన్నామని ప్రకటించారని గుర్తు చేశారు. కాబట్టి వెంటనే ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఆలస్యం చేయకుండా ఎస్సీ వర్గీకరణను అమలుపరచాలన్నారు. ఆలస్యం అయ్యే కొద్దీ మాదిగ మాదిగ ఉప కులాల విద్యార్థులకు విద్య ఉద్యోగ రంగాలలో నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జి నామిండ్ల క్లైమెంట్ నాయకులు కొమ్ముల బిక్షపతి, వక్కల కుమార్, ల్యాదల్ల ఆనందం, బరిగల యాకోబు, ప్రేమ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్‌ను సందర్శించిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ కాశిబుగ్గ

నగరంలోని దేశాయిపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను బుధవారం వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ సందర్శించారు. దేశాయిపేట పరిధిలో ఇటీవల నమోదైన మలేరియా పాజిటివ్ కేసు నమోదైన సందర్భంగా డాక్టర్ వెంకట రమణ దేశాయిపేట బొడ్రాయి ప్రాంతాలను సందర్శించి, సిబ్బందితో కేసు పరిసరాలలో వ్యాధి నిరోధక మరియు నివారణ చర్యలు చేపట్టారు. జెడ్ఎంఓ కార్యాలయం నుండి వచ్చిన ఎంటమాలాజికల్ టీం మస్కిటో కలెక్షన్, లార్వా ఆపరేషన్ చేశారు. దేశాయిపేట ఏరియాలో స్పెషల్ డ్రైడే కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని, త్వరలోనే ఇక్కడ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయనున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సిబ్బంది, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మలేరియా విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మహిళల సామాజిక భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ

వారిలో అభద్రత భావాన్ని పోగొట్టేందుకు చర్యలు

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించేలా మా ప్రభుత్వం కృషి చేస్తోందనీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం సచివాలయంలో మహిళలకు భద్రతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలయితేనే క్రైమ్ రేట్ తగ్గుతుందనీ, మహిళల మీద దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని,అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు.మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నాయనీ, వాటి కట్టడి కోసం ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందనీ,మత్తు బానిసలపై నిఘ పెంచుతామన్నారు.ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు కూడా అభద్రతాభావంలో ఉండటం బాధాకర మన్నారు. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందనీ, మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు వేస్తామని, మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. అమ్మాయిలు మహిళల భద్రత మీ బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియచేస్తామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా పాఠశాలల్లో పాఠాలు బోధిస్తామని, పబ్లిక్ ప్లేసుల్లో ఆసుపత్రిలో సీసీ కెమెరాలను పెంచేలా చర్యలు చేపడతామని, మహిళా భద్రత కోసం మా ప్రభుత్వం ప్రారంభించిన టి సేఫ్ యాప్ బాగా పని చేస్తుందనీ, టి సేఫ్ యాప్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు.ఈ యాప్ ను ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందుకొచ్చాయనీ, టి సేఫ్ యాప్ కు మరింత ప్రచారం కల్పిస్తామని, ఆటోలు, క్యాబ్ ల్లో టి సేఫ్ నెంబర్లను ప్రచారం చేస్తమని, మహిళా భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను త్వరలో సీఎంకు సమర్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద, మహిళా సహకార అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్ పర్సన్ బండ్రు శోభారాణి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమీషనర్ కాంతి వెస్లీ, ఉమేన్ సేఫ్టీ డీజీ శిఖా గోయల్, ఐజీ రెమా రాజేశ్వరి, సీనియర్ మహిళా ఐఏఎస్ లు అనితా రామచంద్రన్, శైలజా రామయ్యార్, ఐ అండ్ పీఆర్ కమీషనర్ హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.



రైతు రుణమాఫీపై నిబంధనలు ఎత్తేయాలి

రైతులందరి పంట రుణాలు మాఫీ చేయాలి

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-ములుగు

రైతు రుణమాఫీపై నిబంధనలు ఎత్తివేయాలనీ, రైతులందరి పంట రుణాలు మాఫీ చేయాలనీ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుదవారం రైతుల రుణాల పై నిబంధనలు ఎత్తివేసి రైతులందరూ రుణాలు మాఫీ చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ గఫూర్ పాషా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులందరి రుణాలు రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, రుణమాఫీ అమలు కాడికి వచ్చేసరికి అనేక నిబంధనలు పెట్టి 40శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని అన్నారు. ఇంకా 60శాతం మంది రైతులకు రుణమాఫీ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టిందని రేషన్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం ఇలా అనేక ఆంక్షలు పెట్టి రైతులందరికీ రుణమాఫీ కాకుండా కుట్ర చేస్తుందని అన్నారు. ములుగు జిల్లాలో చాలావరకు ఏజెన్సీ ప్రాంతం కలిగి ఉన్న జిల్లా ఈ జిల్లాలో రైతులకు అనేక మందికి పట్టాదారు పాసుపుస్తకాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి తరుణంలో వీరికి రైతు రుణమాఫీ కూడా వర్తింప చేయకుండా ప్రభుత్వం పెట్టే నిబంధనలు వీరికి నష్టదాయకంగా ఉన్నాయని వెంటనే ప్రభుత్వం రైతుల రుణమాఫీ పై పెట్టిన నిబంధనలను ఎత్తివేసి పంట రుణం తీసుకున్న రైతులందరికీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల రైతాంగాన్ని సమీకరించి రాబోయే రోజులలో పంట రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ సాధించుకునే అంతవరకు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ, సభ్యులు పడుకపురం సారయ్య , ఎండి యాకూబ్, గుండు రామస్వామి, కోర్ర రాజు, రత్నం ప్రవీణ్, తోకల రవి, కోదాటి స్వామి రావు, ఉప్పుల రఘుపతి రెడ్డి, కట్ల దేవేందర్, వాంకుడోత్ శంకర్, కరెంట్ సదయ్య, సీతారాం నాయక్, కురుమల సారమ్మ, ఇరుప సమ్మక్క, పొడెం అన్నయ్య, యాలం సారయ్య, తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులు పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

నవతెలంగాణ-వరంగల్

తల్లిదండ్రులు క్రీడల్లో రాణిస్తున్న తమ పిల్లలను ప్రోత్సహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా సూచించారు. జాతీయ స్థాయిలో స్విమ్మింగ్ పోటీల్లో రాణించిన చిన్నారులను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం అభినందించారు. గత నెల 19 నుండి 21 వరకు జాతీయ అండర్ వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఇండియా అధ్వర్యంలో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో నిర్వహించిన 7వ స్వి మ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో వరంగల్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న భిక్షపతి తనయులైన కట్ల ధీరజ్ సాయి, కట్ల వేధాంశ్‌లు ఇద్దరు ఈ పోటీల్లో స్వర్ణ, రజిత పతాకాలను సాధించారు. ఇందులో వేధాంశ్ ఫ్రీ స్టైల్ విభాగం స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, ధీరజ్‌సాయి మిక్సిడ్ విభాగంలో రజిత పతాకాన్ని గెలుచుకొని థాయిలాండ్‌లో నిర్వహించబడే ఇంటర్‌నేషనల్ స్విమ్మింగ్ పోటీలకు అర్హత సాధించారు. ఈ సంద ర్భంగా పతకాలను గెలిచిన చిన్నారులకు పోలీస్ కమిషనర్ పుష్పగుచ్చాలను అందజేసి అభి నందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి ఉన్నత విద్య అభ్యసించడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం సులభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఆర్.ఐ స్పర్జన్ రాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ తదితరులు పాల్గొ న్నారు.



సమస్యాత్మకంగా మారిన మంగపేట పీహెచ్‌సీ

రోగికి వైద్యురాలికి మధ్య వాగ్వాదం

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రతినిత్యం ఏదో ఒక రకంగా ప్రజల నోళ్లల్లో నానుతూ వార్తల్లో నిలుస్తూ సమస్యత్మకంగా మారుతుంది. బుధవారం ఉదయం ఆసుపత్రి వైద్యురాలు వైశాలికి వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చిన పేషెంట్‌కు మధ్య వాగ్వాదం జరుగుతుందనే వార్త మండల కేంద్రంలో దావణంలా వ్యాపించింది. సంఘటన వివరాలు తెలుసుకునేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా వైద్యురాలు సదరు పేషెంట్ వాగ్వాదం చేస్తుండటం 'నవతెలంగాణ' కంటపడింది. మండల కేంద్రంలోని పొదుమూరుకు చెందిన ముకుందం బుధవారం ఉదయం వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లగా డ్యూటీలో ఉన్న వైద్యురాలు టీబి పేషెంట్లు ఉన్నారని చెప్పడంతో పాటు క్యాంప్‌లో పాల్గొనాలని వెళుతుండటంతో, రాత్రి విధుల్లో లేరని ఇప్పుడు బయటకు వెళితే మాకు వైద్యం ఎవరు చేస్తారని ప్రశ్నిస్తుండగా వైద్యురాలు వైశాలి తన మొబైల్లో ప్రశ్నిస్తున్న ముకుందంను చిత్రించడం మొదలు పెట్టిందని, ముకుందం కూడా తన మొబైల్లో ఆసుపత్రిలో ఉన్న రోగులను వైద్యురాలిని చిత్రీకరిస్తుండగా వైద్యురాలు వైశాలి ముకుంద మొబైల్ ను గుంజుకొని దౌర్జన్యం చేసింది. ఈ క్రమంలో వైద్యురాలి మొబైల్‌ని కూడా ముకుందం గుంజుకునే యత్నం చేయగా అతని చేయి వైద్యురాలికు తాకిందని తెలిపాడు. కాగా ఈ విషయమై వైద్యురాలు వైశాలిని వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉండడానికి క్వార్టర్స్, వాష్‌రూమ్ సదుపాయాలు లేవని, దీంతో ఆసుపత్రిలో ఉండడం తనకు కుదరడం లేదని తెలిపింది. ఆసుపత్రికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోనే ఉంటున్నానని ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వచ్చి వైద్యం అందిస్తున్నానని తెలిపింది. కాగా ఆసుపత్రి లో గొడవ విషయం ఆ నోట ఈ నోట పాకి పోలీసుల వరకు వెళ్లడంతో పోలీసులు ఆసుపత్రికి వచ్చి ముకుందంను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించినట్లు సమాచారం.



ఔట్ సోర్సింగ్ ఉద్యోగ భర్తీ ఏజెన్సీల ఎం ప్యానల్‌లను నమోదు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి

నవతెలంగాణ-ములుగు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగ భర్తీ ఏజెన్సీలను ఎం ప్యానల్‌లను నమోదు చేసిన తరువాత ఉద్యోగ భర్తీ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి అన్నారు. బుధవారం రవి మాట్లాడుతూ జిల్లాలోనే ఎక్కువ శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు జనాభా కలిగి నిరుద్యోగశాతం ఎక్కువ ఉన్నదని అన్నారు. ప్రభుత్వం నూతనంగా నిర్వహించబడిన వైద్య కళాశాల, ఏరియా ఆసుపత్రిలో, గిరిజన యూనివర్సిటీ అదే విధంగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మోడల్ స్కూల్ వివిధ శాఖలో ఉద్యోగ భర్తీ అధికారులు కావాలని ఒక ఏజెన్సీ మాత్రమే కేటాయిస్తున్నారన్నారు. ఇందులో అవినీతి కలిగి ఉందని ఎస్ఎఫ్ఐ భావిస్తుందనీ నూతనంగా ఏర్పాటు అయ్యే ఉద్యోగ భర్తీలను జిల్లాలో ఉన్న ఏజెన్సీలను అన్నిటిని ఎం ప్యానల్ చేసి టెండర్ విధానం ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఈ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.



ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కొరకు ఏర్పాటు చేసిన బందాలతో కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి. హెచ్. మహేందర్‌జీలతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తులు కు డాక్యుమెంట్లు, ప్లాట్ ఇమేజెస్, మాస్టర్ ప్లాన్ జత చేసి ఉండాలన్నారు. ఆ స్థలం ప్రభుత్వాన్నిదా, సికం భూమి, ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నదా అని పరిశీలించాలని సూచించారు. బందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లేటప్పుడు గ్రామాల వారీగా, సర్వే నెంబర్ల ప్రకారం వెళ్తే పని సులభం అవుతుందని తెలిపారు. బందంలోని సభ్యులందరూ లాగిన్ అయ్యేలా చూడాలన్నారు. మీకు కేటాయించిన మండలానికి సంబంధించిన అప్లికేషన్ లు మాత్రమే పరిశీలించాలి అని అన్నారు. బందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లే ముందు షెడ్యూల్ తయారు చేసుకోవాలని ఆ షెడ్యూల్ ప్రకారం ఆ దరఖాస్తుదారిది ఏ గ్రామం, ఎప్పుడు వెళ్ళేది తెలుసుకొని దరఖాస్తుదారులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని అన్నారు. అలా చేయడంవల్ల ఎవరైనా డాక్యుమెంట్లు జత చేయనట్లయితే వారిని అడిగి జత చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, డి పి ఓ ఇంచార్జీ సంపత్ రావు, జిల్లా ఇర్రిగేషన్ అధికారి అప్పలనాయుడు, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఇర్రిగేషన్ ఏఈలు, ఆర్ఐలు, పంచాయితి సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.



వీధి బాలలకు అన్నదానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని దేశాయిపేటకు చెందిన సేవా స్వచ్ఛంద సంస్థ సభ్యుడు నాగోతు పవన్‌కుమార్-నిధిళ దంపతులు బుధవారం వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని డాన్ బోస్కో నవజీవన వీధి బాలల పాఠశాలలోని విద్యార్థులకు అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ తమ వివాహ నిశ్చితార్థం సందర్భంగా వీధి బాలల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. వివాహ, పుట్టినరోజు లాంటి రోజులలో వధా ఖర్చులు చేయకుండా అనాథ పిల్లలకు సహాయపడాలన్నారు. కార్యక్రమంలో సేవా సచింత సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషా భాస్కర్ పాఠశాల నిర్వాహకులు ఫాదర్ కోషి సంతోష్ ఉపాధ్యాయులు రాజు, భారతి, దివ్య, శారద పాల్గొన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ
గురువారం ఆగస్టు 22, 2024 www.navatelangana.com

పిచ్చికుక్క స్వైర విహారం - ఇద్దరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి ఇద్దరిని గాయపరిచిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. శాయంపేటకు చెందిన వంగరి రాజువిజయ దంపతుల కుమారుడు శివసాయి ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల ముందు ఉన్న రోడ్డుపై తోటి పిల్లలతో ఆడుకుంటున్నాడు. పిచ్చికుక్క శివసాయిపై దాడిచేసి గాయపరచడంతో అక్కడే ఉన్న స్థానికులు కట్టెలతో తరిమికొట్టారు. ఈ ఘటనలో బాలుడికి ఎడమ చేయి, కాలుపై గాయాలుకావడంతో తల్లిదండ్రులు పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేయించారు. సుమారు అరగంటసమయంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మెహరున్నిసా కాలును పిచ్చికుక్క కొరికి గాయపరిచింది. స్థానికులు కుక్కను చంపేందుకు ప్రయత్నించగా దొరకకుండా తప్పించుకొని పారిపోయింది. ఒకేప్రాంతంలో ఇద్దరినీ పిచ్చికుక్క కరవడంతో కాలనీవాసులు భయాందోళనలతో బిక్కుబిక్కుమంటున్నారు.

గతంలో శాయంపేటలో పిచ్చికుక్క 9 మందిని గాయపరచగా స్థానికులు కుక్కను కొట్టిచంపారు. రోజురోజుకు కుక్కల బెడద తీవ్రతర మవుతుందని, గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి కుక్కలబెడద నుండి కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర్ ప్రహసిత్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ కళాశాలలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధ్వర్యంలో మానసిక ఆరోగ్యఅవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మాట్లాడుతూ నేటితరం యువతీ యువకులైన మీరు విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధనకు స్థిరత్వంతో కూడిన నిత్యసాధన చేయాలని కోరారు. నిరాశ, నైరాశ్యం, నిర్వేదంవంటి రుగ్మతలను దరి చేరకుండా ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో జీవన ప్రస్థానం కొనసాగాలాన్నారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,వాటి వలన అసాంఘిక నేరప్రవృత్తి, మానసిక శారీరక అనారోగ్యాలకు దారి తీస్తుందన్నారు. నైపుణ్యాల చదువులో యువత నిర్లక్ష్యం వహిస్తే సరైన లక్ష్యాన్ని చేరుకో లేక ఆత్మహత్య ఆలోచనలకు దారితిస్తాయని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న కాలంలో యువత ఆసక్తి ఉన్న కెరీర్‌లో పట్టు కోసం కృషి చేయాలని, అలాగే నియమబద్ధమైన జీవనం కొనసాగించాలని విద్యార్థులకు భోదించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ గోపీనాథ్, ఎన్ఎస్ఎస్ అధికారి మంజుల, అధ్యాపకులు వెంకట్, రాములు, అజం, రాజేందర్, సదానందం, ప్రభాకర్, గణేష్, విద్యార్థులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బెదిరించిన కేసులో నాలుగేళ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-శాయంపేట

మహిళ ఇంట్లోకి చొరబడి ఆమె గౌరవ మర్యాదలకు ఆటంకం కలిగించిన సంఘటనలో వ్యక్తికి పరకాల సబ్‌జూనియర్ సివిల్ జడ్జి లింగం శాలిని నాలుగేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.7వేల జరిమాన విధించినట్లు ఎస్ఐ సిహెచ్. ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఎస్సైకథనం ప్రకారం మండలంలోని మాందారిపేటకు చెందిన పల్లెపు వీరమ్మ ఇంట్లోకి అదేగ్రామానికి చెందిన వల్లెపు దుర్గయ్య చొరబడి చంపుతానని బెదిరించి, ఆమె గౌరవం మర్యాదలకు ఆటంకం కలిగించాడు. ఈ విషయమై బాధితురాలు 2020లో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణ చేపట్టి దుర్గయ్యపై సెక్షన్ 448, 354, 506 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్సై ప్రవీణ్ కుమార్ చార్జిషీట్ ఫైల్ చేసి పరకాల కోర్టుకు పంపించారు. పరకాల మేజిస్ట్రేట్ లింగం శాలిని సాక్షులను విచారించి వల్లెపు దుర్గయ్యకు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.7వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కేసులో సాక్షలను విచారించడంలో ఏపీపీ రుధిరక్రరు, సాక్షులను సక్రమంగా కోర్టులో ప్రవేశపెట్టి నిందితులకు శిక్షపడేలా కోర్టు విధులు సక్రమంగా నిర్వర్తించిన కోర్టు కానిస్టేబుల్లు కే.రతీష్, శ్రీనివాసప్రసాద్, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, శాయంపేట సర్కిల్ సీఐ పీ.రంజిత్‌రావు, ఎస్సై ప్రమోద్ కుమార్ లను జడ్జి లింగం శాలిని అభినందించారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్



నవతెలంగాణ-సుబేదారి

ట్రైని మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ అన్నారు. బుధవారం టీఎస్ యుటిఎఫ్ , అధ్వర్యంలో వైద్య విద్యార్థిని హత్యాచారాన్ని నిరసిస్తూ కాళోజీ విగ్రహం నుంచి అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళా ఉద్యోగులపై, విద్యార్థినిలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అత్యాచార కేసులలో నిందితులకు కఠినశిక్షలు లేకపోవడం వల్ల, విచారణల పేరుతో కేసులను కాలయాపన చేయడం వంటి కారణాలతో నిందితులు రెచ్చిపోతున్నారని వెంటనే విచారణ చేసి కఠినశిక్షలు విధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రభాకర్ రెడ్డి ,హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు , తాటికాయల కుమార్, సుజన్ ప్రసాదరావు. జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్., ఎస్ జ్యోతి, జిల్లా కోశాధికారి డి కిరణ్ కుమార్ జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, వి వెంకటేశ్వరరావు ,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అండర్-9 చెస్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-9 చదరంగ పోటీలు కేయూ బైపాస్ రెడ్డి కాలనీ నందుగల రోజరీ హై స్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పోటీల కరపత్రాన్ని రోజరీ హైస్కూల్ డైరెక్టర్ అల్లం సునీల్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. క్రీడాకారులు జనవరి 1- 2015 న ఆ తరువాత జన్మించిన వారు ఈ అర్హులు క్రీడాకారులు తమ వెంట చెస్ బోర్డును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రేమ్ సాగర్ శ్రీనివాస్, కన్న వైశాలి, తదితరులు పాల్గొన్నారు మరిన్ని వివరములకు నిర్వహణ కార్యదర్శి కన్న 9059522986 లో సంప్రదించవచ్చని తెలిపారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో కుళ్లిపోయిన గుడ్లు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు హనుమకొండ పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల నుంచి సరఫరా చేసే గుడ్లు పూర్తిగా కుళ్లిపోయి పాడైపోతున్నాయని, దానిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. పౌష్టికాహారం అందించడం కోసం సరఫరా చేసే గుడ్లు నాణ్యత లేకుండా పోతుందని, నాసిరకమైన గుడ్లను సరఫరా చేయడం వల్ల, అవిత్వదరగా పాడై దుర్వాసన వెదజలుతుందని, వాటి సైజు, పరిమాణం చాలా చిన్నగా ఉంటుందని, వీటిని సరాపర చేసే సంస్థ, కాంట్రాక్టర్ బిల్లుల కోసమే తప్ప ప్రజల ఆరోగ్యాల తో సంబంధం లేకుండా పోతుంది. పౌష్టికారమంటే కుళ్ళిపోయిన గుడ్లను సప్లై చేయడమేనా దీనివల్ల , అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని, కుళ్ళిపోయిన గుడ్ల గురించి సంబంధిత సెంటర్లను అడిగితే మేమేం చేయాలని సమాధానం చెబుతున్నారని, ప్రజల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అంగన్వాడి సెంటర్లకు సప్లై చేస్తున్న గుడ్లపై విచారణ చేయాలని తిరుపతి డిమాండ్ చేశారు.

నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : నాయిని

- 4వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ప్రజా ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది అగ్రగామిగా నిలుపుతానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద ఎస్‌డీఎఫ్ నిధులతో బుధవారం హనుమకొండ నగరంలోని 4వ డివిజన్ జ్యోతిబస్ నగర్‌లో రూ.10లక్షలతో అంతర్గత రోడ్ల (సీసీ) నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాలనీ వాసులతో 4వ డివిజన్‌పరిధిలోని లోటస్ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజ్, నాలాలపై పేరుకుపోయిన పిచ్చిమొక్కలను త్వరితగతిన తొలగించాలని ఆదేశించారు. లోటస్ కాలనీకి రోడ్ల నిర్మాణం కొరకు సంబంధిత అధికారులు నివేదికలు అందించాలని తెలిపారు. లోటస్ కాలనిలో ప్రతీయేటా వర్షాలతో నీటమునిగే ప్రాంతాలకు పరిష్కార మార్గాలను చూపుతానని నేరుగా కాలనీవాసులకు వివరించారు. సాయంత్రం వరకు సంబంధిత శాఖల అధికారులు వార్డులో పర్యటించి సమస్యలను నివత్తం చేసే పనిలో ఉంటారని తెలియజేశారు. ప్రత్యేక ప్రణాళికతో 'గ్యాంగ్ వర్క్'ని ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా రోజుకు ఒకటి లేదా రెండు వార్డుల్లో/కాలనీలలో మున్సిపాలిటీ, ఇతర శాఖల సిబ్బంది 20మంది పనులు చేస్తారన్నారు.

ముంపు ప్రాంతాల ప్రజలకి వచ్చే ఏడాది నాటికి ఎలాంటి అవంతరాలు లేకుండా, కబ్జాలకు గురైన ప్రాంతాలను తిరిగి యథాస్థానంలో ఉండేలా పనులు చేపడుతామని గుర్తుచేశారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట 4వ డివిజన్ లో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ నాయకులు వీరగంటి రవీందర్, నాలబోల సతీష్, బిన్ని లక్ష్మణ్, చీకటి ఆనంద్, 60వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ ఏనుకొంటి పున్నం చందర్, యుగేందర్, నవీన్, కమల్, అక్మల్, సాదిక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు పిల్లలను బాధ్యతగా పెంచాలి : డీసీపీ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తల్లిదండ్రులు పిల్లలను బాధ్యతగా విలువలతో కూడిన సంస్కారంతో పెంచాలని డీసీపీ షేక్ సలీమా అన్నారు. సోమిడి కాజీపేటలోని తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు, తల్లిదండ్రులకు విలువైన మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రేమగా,అబ్బాయిలను బాధ్యతగా పెంచాలని, బాలికలు తమ భద్రతను చూసుకోవాలన్నారు. తెలంగాణ పోలీసు శాఖ, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని భద్రతా సౌకర్యాలను షీ టీమ్స్‌ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అబ్బాయిలు డ్రగ్స్, మద్యపానం, ధూమపానం ముఖ్యంగా సోషల్ మీడియాకు బానిసలుకావద్దని కోరారు.

సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనలు, మహిళల గోప్యత, లైంగిక వేధింపులు మొదలైన అనేక కేసులను చూస్తున్నందున అబ్బాయిలు అమ్మాయిలు సోషల్ మీడియాకు బానిసలు కావద్దని ఆమె కోరారు. ప్రస్తుతం బాలురు బాధ్యతారాహిత్యమైన డ్రైవింగ్‌తో తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ-చైతన్య, డాక్టర్ తాళ్ల వరుణ్, ప్రిన్సిపాల్ ఆర్.వేలు, పరిశ్రమల నిపుణుడు వినయ్‌కుమార్, మడికొండ సీఐ పుల్యాల కిషన్, డాక్టర్ విజయలక్ష్మి, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, అహ్మద్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్ట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గంజాయి విక్రయిస్తున్న యువకుడిని అరెస్ట్ చేసినట్లు కేయు సీఐ సంజీవ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింతగట్టు క్యాంపు కెనాల్ వద్ద మంగళవారం రాత్రి ఎస్సై రవీందర్ అతని సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఒక యువకుడు అనుమానస్పదంగా కనిపించడంతో అతడిని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద సుమారు రూ.1,16000లు విలువైన 4.6కేజీల గంజాయి లభించింది. వెంటనే పోలీసులు తమదైన శైలీలో విచారించగా జగిత్యాలకు చెందిన కాసాల మణికంఠగా తెలిపాడు. మణికంఠ తన స్నేహితుడైన మారంపల్లి జాక్ అను ఇద్దరు కలిసి భద్రాచలం వెళ్లి అక్కడ నుండి కొనుగోలు చేసుకుని వచ్చినట్టుగా తెలిపాడు. వెంటనే అతడిని కేయు పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

ఈ సందర్భంగా కేయు ఇన్స్పెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలను నిర్మూలించడమే లక్ష్యం గా పోలీస్ వ్యవస్థ అహర్నిశలు కష్టపడుతుందని యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా అందరు గంజాయి నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దర్యాప్తు లో భాగమైన సిబ్బందిని కేయు ఇన్స్పెక్టర్ సంజీవ్ ఈ సందర్భంగా అభినందించారు.



గ్రామాల్లో ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని కురుమ కులస్తులు శ్రావణ బుధవారాన్ని పురస్కరించుకొని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డోలు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి, చల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మఅశోక్, రవి, రాజు, రంజిత్, రమేష్, సాంబయ్య, అభి, రాజ్‌కుమార్, రాకేష్, చిట్టిరమేష్ పాల్గొన్నారు.



నడికుడ : మండల కేంద్రంతో పాటు కౌకొండ, సర్వాపూర్, నర్సక్కపల్లి, రాయపర్తి, వరికోల్, ముస్తాలపల్లి, చౌటుపర్తి, రామకృష్ణాపూర్, ధర్మారం తదితర గ్రామాలలో గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలను పోచమ్మతల్లికి మొక్కులు చెల్లించి గ్రామస్తులంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు చల్లగా ఉండాలని ఆ అమ్మ వారిని కోరుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో పిల్లలు పెద్దలు బోనాలు చెల్లించి కళ్ళు, బెల్లం శాకంతో అమ్మవారికి మొక్కులు చెల్లించి పొరుదొండాలు పెట్టి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

జాతీయ రహదారుల భూసేకరణలో వేగం పెంచాలి

నవతెలంగాణ-సుబేదారి

నేషనల్ హైవే భూసేకరణలో వేగం పెంచాలని ఆర్అండ్ బి సెక్రటరీ దాసరి హరిచెందన అన్నారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణ పనులను సంబంధించి భూసేకరణ పనుల పురోగతి గురించి అటవీ పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో కలిసి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్అండ్‌బి సెక్రటరీ దాసరి హరిచందన మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రైతులతో మాట్లాడి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ 1195 మంది రైతుల నుంచి 141 హెక్టేర్ల భూమిని గుర్తించడం జరిగిందని దీనిలో 118 హెక్టేర్ల భూమి సేకరించి జాతీయ రహదారుల అథారిటీకి ఇవ్వడం జరిగిందని, 23 హెక్టేర్ల భూమికి సంబంధించి కోర్టులో రెండు కేసులు ఉన్నాయని తెలిపారు.38మంది రైతులకు ఆర్బిట్రేషన్ ఆర్డర్స్ జారీ చేయడమైనదన్నారు .



ఇప్పటి వరకు భూసేకరణకు సంబం ధించి రైతులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. నిర్ణయించిన ధరకు రైతులు ఒప్పుకోలేదని, రైతులతో మరొక సారి సమావేశం నిర్వహించి భూసేకరణ పనులను పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెం కటరెడ్డి, ఆర్డిఓ లు వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు రుణమాఫీ మోసంపై బీఆర్ఎస్ రణం

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి, కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి బుధవారంపిలుపునిచ్చారు.

ఈ ధర్నా కార్యక్ర మానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొంటారని పార్టీ నాయకులు కార్యకర్తలనుఅధిక సంఖ్యలో తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయోమెట్రిక్‌లో హాజరు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది బయోమెట్రిక్ యంత్రాల ద్వారా హాజరు నమోదు చేసుకొని ఆ వివరాలను గ్రూపులో అప్డేట్ చేయవలసిందిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆసుపత్రులు సూపరింటెండెంట్‌లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆసుపత్రుల నిర్వహణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో బెడ్లకు నంబర్లు ,వార్డులకు నెంబర్లు వేసి పేషంట్ల వివరాలను ఆసుపత్రి ముందు బోర్డులపై ప్రదర్శించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో తాగునీరు, శానిటేషన్, విద్యుత్తు, జనరేటర్లు, ప్లంబింగ్, డీజిల్ వాడకం, శివరేజి సంబంధించిన రిజిస్టర్‌లను నిర్వహించాలని, వాటిని ఆసుపత్రి సూపరింటెండెంట్లు ప్రతిరోజు లేదా రెండు రోజులకు ఒకసారి తనిఖీ చేయాలన్నారు. ఆసుపత్రిలోని వార్డుల్లో ఉన్న లైట్లు ఫ్యాన్లు ఇతర మరమ్మత్తులు వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే నిధులు సక్రమంగా వినియోగించాలని, మంజూరైన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ లో నమోదైన జబ్బుల వివరాల లిస్టులను ఉంచాలని అధికారుల ను ఆదేశించారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని అన్నారు. టీబి ఆసుపత్రికి అంబులెన్స్ కొరకు ప్రతిపాదనలు పంపించాల్సిందిగా కోరారు. పేషంట్లకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వారిని ఓపికతో పరీక్షించాలని సూచించారు. ఆసుపత్రులలో ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవోలు నారాయణ, వెంకటేష్, డిఎంహెచ్వో డాక్టర్ లలిత, ఆసుపత్రి సూపర్డెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా బుధవారం హనుమకొండ నక్కలగుట్ట రోడ్ ప్రముఖ వజ్రాభరణాల స్టోర్ తనిష్క్‌లో ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ బాధ్యులను స్టోర్‌కు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. తనిష్క్ ఫ్రాంచైజీ యశోద నారాయణరావు మాట్లాడుతూ భారత దేశం నేటి అభివృద్ధి నిన్నటి యువత నేటి సీనియర్ సిటిజన్స్ మాత్రమేనని, స్వాతంత్ర్య పోరాటం తొలి, మలి దశ తెలంగాణా ఉద్యమానికి సాక్షీభూతాలుగా అత్యంత అరుదైన శాస్త్ర విజ్ఞాన్ని జౌపోసన పట్టిన సీనియర్ సిటిజన్ అపారమైన అనుభవం నేటి యువతకు మార్గమని వారు అన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ముఖ్య అతిధులుడాక్టర్. అనితా రెడ్డి, పుల్లూరి సుధాకర్, ప్రొఫెసర్ సురేష్ లాల్ కేయు ఈ కార్యక్రమంలో తనిష్క్ జ్యువలర్స్ నిర్వాహకులు సీనియర్ సిటిజన్స్ పాత్రను గుర్తిస్తూ ఘనంగా శాలువాలతో సన్మానించారు. సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ బాధ్యులు డాక్టర్ చంద్రమౌళి, సిరాజుద్దీన్, గోపాల్ రెడ్డి,డాక్టర్. హరిప్రియ హరినాథ్, ఎంజీఎం వైద్యులు డాక్టర్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మరపేట తండాలో పోలీస్ కళాజాత

నవతెలంగాణ-వేలేరు



గ్రామాల్లోని యువకులు గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని పోలీసు కళాజాత బృందం మంగళవారం రాత్రి అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు వేలేరు ఎస్సై ఎ.సురేష్ ఆధ్వర్యంలో జాగృతి పోలీస్ కళాబృందం మంగళవారం సాయంత్రం కమ్మరపేట తండాలో కొత్త చట్టాలను తెలియపరుస్తూ గంజాయి విక్రయించినా, సేవించినా నేరమని 8712685128 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని తెలిపారు. చదువు, రోడ్డు ప్రమాదాలు,డయల్100, ఈవ్ టీజింగ్, సీసీటీవీ కెమెరాలు, షీ టీమ్స్ తదితర సామాజిక అంశాలపై పాటల ద్వారా అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ గురించి తెలిపారు. కార్యక్రమమంలో కానిస్టేబుల్, కళాబృందం ఇంచార్జి ఏఎస్సై నాగమణి, హెడ్ కానిస్టేబుల్స్ విలియమ్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు రత్నయ్య, హోంగార్డ్స్ శ్రీనివాస్, విక్రంరాజ్, చిరంజీవి, గ్రా మ ప్రజలు 150 మంది పాల్గొన్నారు.

దండేపల్లిలో చోరీ కేసులో నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడి నగదు, 7 తులాల బంగారం, చోరీ ఆగస్టు 2న జరిగిందని సీఐ పులి రమేష్ తెలిపారు. బుధవారం నిందితుని పట్టుకొని, అతని వద్ద నుండి ఏడు తులాల బంగారం, రూ.15 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని దండేపల్లికి చెందిన కోదాటి ప్రమీల ఇంటిలో ఎవరు లేని సమయం చూసి, నాయినేని కనకారావు దొంగతనం చేసినట్లు ఆయన తెలిపారు. నూతనంగా సిఐగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని వెంటబడి వారంరోజుల్లో కేసును ఛేదించారు. సీసీఎస్ సీఐ అబ్బయ్య, ఎస్సై గోదరి రాజకుమార్, హెడ్ కానిస్టేబుల్, మల్లేశం సిబ్బంది కృష్ణమోహన్, భాస్కర్, ఉన్నారు. ఎస్సై గోదరి రాజకుమార్ ను సీఐ పులి రమేష్ అభినందించారు.

ఎస్ఐని కలిసిన నాయకులు

లింగాలఘణపురం : లింగాలఘణపురం మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బండి శ్రవణ్ కుమార్ ని బుధవారం బీఆర్ఎస్ నేతలు మర్యాద కేమిడియాదగిరి, జానీమి యా, వీరయ్య కృష్ణ, రవి, చంద్రయ్య, బొయిని శ్రీను, సత్తయ్య, నర్సిరెడ్డి, పూర్వకంగా కలిసి శుభాకాం క్షలు తెలియజేశారు.

వృద్ధులను గౌరవించడం మన సంస్కృతి

సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాం రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వృద్ధాప్యంలో ఉన్న పెద్దవారిని గౌరవించడం మన సంస్కృతి అని ఇంటికి మూల ఆధారం పునాది అయితే కుటుంబ వ్యవస్థకి మూల ఆధారం వృద్ధాప్యంలో వున్న పెద్దవారని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాంరెడ్డి తెలిపారు. ప్రపంచ సీనియర్ సిటిజన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ అవగాహన సమావేశం స్థానిక అమృతవర్షిణి అక్షర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జయరాం రెడ్డి హాజరై మాట్లాడుతూ... వృద్ధాశ్రయంలో నివాసం ఉంటున్న పెద్దవారితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వయో భారంతో వున్న పెద్దమనుషలకు ఓదార్పునిచ్చి వారికి ధైర్యం చెప్పారు. ఒక్కొక్కరుగా వారి మనస్సులోతుల్లోంచి చెప్పున్న బాధలను సావధానంగా విని వారికి పండ్లు పంపిణి చేశారు. పెద్దమనుషులును ఇబ్బందులకు గురిచేయకూడదని హితవు పలికారు. సేవా సంస్థ వ్యవస్థాపకులు శ్యామ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, అమతవర్షిణి అక్షర స్వచ్ఛంధ సేవ సంస్థ వ్యవస్థాపకులు శ్యామ్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికో హత్యా నిందితుల్ని ఉరితీయాలి

సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కలకత్తాలో జరిగిన మెడికో హత్యా నిందుతులను వెంటనే ఉరిశిక్ష వేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెడికో హత్యా ఘటననలు నిరసిస్తూ భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి దేశంలో మహిళలపై హత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. దానికి నిదర్శనమే మణిపూర్ ఘటన అని అది మరవక ముందే కలకత్తాలో మెడికల్ విద్యార్థిపై దుండగులు పాషవికంగా అత్యాచారం చేసి హతమార్చడం దారుణమన్నారు. దేశంలో మహిళలకు భద్రత లేదని, ఇలాంటి నిందుతులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందుతులకు శిక్షలు పడేలా కఠిన చట్టాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్భయ లాంటి అనేక ఘటనలు జరిగినా ప్రభుత్వాలు సత్వర న్యాయ చర్యల తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. అత్యాచార ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలని, లేదంటే రాబోయే రోజుల్లో పెద్దెత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు క్యాతరాజ్ సతీష్, ఆసీఫ్ పాష, నూకల చంద్రమౌళి, తాళ్ల పోషం, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసఫ్, పొనగంటి లావాణ్య,సాకేత్ రెడ్డి,యాకుప్ పాషా, ఆరబోయిన వెంకటేష్, పీక రవి, గోలి లావణ్య శ్రావణి, వైష్ణవి, రక్షిత, తిరుపతమ్మ స్వప్న పూజా, నజీయా, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం

శ్రావణ మాస ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోచమ్మ గుడిలో విశ్వబ్రాహ్మణ కుల పెద్దల ఆధ్వర్యంలో గత బుధవారం తొలి మొక్కులు చెల్లించడంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. తిరుగువారం బుధవారం ఉదయం నుండి పెద్ద ఎత్తున మహిళలు బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కుల పెద్దలు, పూజారులు చిలుమోజు పెద్దరాజు శంకర్, భాస్కర్, రాజు, కిరణ్, బాలాజీ నవీన్, చిలుమోజు ప్రమీల వీరలక్ష్మి, రాధిక, బాలాజీ సరోజన, రాజయ్య, ఉమాదేవి, మమత ఉమ, తదితరులు పాల్గొన్నారు.

దాన బస్తాల వితరణ



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు వరంగల్‌కు చెందిన వ్యాపారవేత్తలు తొనుపునూరి రమాదేవి నాగేశ్వరరావు, కొండూరు నిర్మల వెంకట్రాజం దంపతులు బుధవారం దాన బస్తాలను అందజేశారు. మొదట వారు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం సదరు దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో వెనిశెట్టి రాజకుమారి పంచాక్షరయ్య, వెనిశెట్టి హారిక, చందు దంపతులు పాల్గొన్నారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కి తగ్గుతున్న వరద

1లక్ష66వేల510 క్యూసెక్కుల నీరు విడుదల

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద ప్రవాహం వచ్చి చేరుతోంది దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద తగ్గుముఖం పట్టడంతో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కి ఒక లక్ష 66వేల510 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి వచ్చిన నీరు వచ్చినంత 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో దిగువకు వదులుతున్నారు. వరద మరింత తగ్గే అవకాశం ఉన్నది. అలాగే కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి తగ్గుముఖం పడుతోంది.

జూనియర్ లైన్ మెన్లకు అసిస్టెంట్ లైన్ మెన్లుగా ప్రమోషన్స్

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం డివిజన్ విద్యుత్ శాఖ పరిధిలో పలువురు జూనియర్ లైన్ మెన్లకు అసిస్టెంట్ లైన్ మెన్లుగా ప్రమోషన్స్ వచ్చినట్లుగా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాటారం డివిజన్ ఐదు మండలాల పరిధిలో 18మంది జెఎల్ఎంలు ఏఎల్ఎంలుగా పదోన్నతులు సాధించారు. మహాదేవపూర్ సెక్షన్ నుంచి నార్ల సతీష్, వినయ్,రాజు, హరిశంకర్.కాటారం నుంచి ముగ్గురు, కొయ్యూర్ సెక్షన్ పరిధిలో ఇద్దరు, మహముత్తారాం నుంచి ఐదుగురు ప్రమోషన్ పొందినట్లుగా తెలిపారు. ఇందులో రుద్రారం గ్రామానికి నార్ల సతీష్ ఉన్నారు.

డీజే బాలాజీ గార్డెన్ ప్రారంభోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి నియోజకవర్గ పరిధి మోరంచపల్లి గ్రామం కొత్తపల్లి రోడ్డు పరిధిలో నూతనంగా విజయ బాలాజీ గార్డెన్ నిర్మించారు. బుధవారం యాజమాని ముకిరాల తిరుపతిరావు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. డీఎస్పీ సంపత్ రావు, నరెడ్ల తిరుపతిరెడ్డి, ముకిరాల మధు వంశీకృష్ణ, ఒద్దుల విజయ అశోక్ రెడ్డి, భూపాలపల్లి రూరల్ మండల అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య, నూకల నరసింహారెడ్డి, పైడిపల్లి రమేష్, సుక్క రమేష్, వెంకట్ స్వామి, రామినేని రవీందర్, అంబాల శ్రీనివాస్,నలిమెల సదయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్, సాయి చరణ్, తోట రంజిత్, పోలుసాని కోటేశ్వరరావు, భాస్కర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అధికారులు లేక.. 'తాళం' ?



నవతెలంగాణ-పలిమెల

జయశంకర్-భూపాలపల్లి జిల్లా పలిమెల మండల ప్రజలకు నిత్య కష్టాలు తప్పడం లేదు. పేరుకే మండలమెనా అధికారులు లేక ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. రూ.30లక్షలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కార్యాలయం అధికారులు లేక నిత్యం ఖాళీగా దర్శనమిస్తోంది. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలు నిత్యం తాళాలు వేసి ఉండడంతో సమస్యలు విన్నవించికోడానికి వస్తున్న వారు ఇక్కట్ల పాలవుతున్న దుస్థితి నెలకొంది. ముఖ్యంగా జీరో విద్యుత్ బిల్లుల కోసం వచ్చే బాధితులు కార్యాలయాలకు తాళాలు వేసి ఉండడంతో వెనుతిరిగి వెళ్తున్నారు. అధికారులు మహాదేవపూర్‌లో ఉన్నారని తెలుసుకొని పోయినా కూడా ఎంపీడీవో కలవడం లేదని, దీంతో జీరో కరెంటు లబ్ది పొందలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా విద్యార్థులు కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం, రైతులు పానీ నకల్‌ల కోసం, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు కూడా మహాదేవపూర్ మండలంకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వెలిబుచ్చుతున్నారు. పలిమెల మండలానికి అధికా రులు ఉండి కూడా ప్రజల కష్టాలు తీరుస్త లేరని, జిల్లా కలె క్టర్ స్పందించి వివిధ అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులను అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

తగు చర్యలు తీసుకోవాలి : బౌతూ రామచంద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్వేపేట గ్రామం



నూతన పలిమెల మండలవంలో ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ భవనంలో అధికారులు ఎవరు ఉండడం లేదు. నిత్యం తాళాలతో దర్శనమిస్తోంది. అధికారులు ఎవరు కూడా పలిమెల మండల కేంద్రంలో ఉండడం లేదు. కూలినాలి చేసి రెండు వందల రూపాయలు వస్తే వాటిని పట్టుకొని ఆటోలో ప్రయాణం చేసి మహదేవపూర్‌లో ఉన్న అధికారులను కలవడానికి వెళ్తే... నిరాశ మిగులుతుంది. స్థానికంగా ఉండని అధికారులపై తగు చర్యలు తీసుకోవాలి.

అధికారులు స్థానికంగా ఉండేలా చూడాలి : ఆదివాసీనాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు పోలం రాజేందర్



పేరుకే పలిమెల మండలం కానీ అక్కడ బతికే ఆదివాసి గిరిజన, దళిత పేదల ఇబ్బందులు వర్ణనాతీతం. గత ప్రభుత్వం పలిమెల మండలంను నూతనంగా ఏర్పాటు చేసి ఇంటిగ్రేటెడ్ భవనాన్ని కట్టించారు. కానీ, తాసిల్దార్, ఎంపీడీవో పలిమెల మండలంలో ఉండగా పాత మండలం లోనే వారి కార్యకలాపాలు నడుస్తున్నాయి. అక్కడకు వెళ్లినా అధికారులు కలవక ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ స్పందించి స్థానికంగా అధికారులు ఉండేలా చూడాలి.

నేషనల్ హైవే భూసేకరణలో వేగం పెంచాలి



నవతెలంగాణ-భూపాలపల్లి

నేషనల్ హైవే భూసేకరణలో వేగం పెంచాలని ఆర్అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ దాసరి హరిచెందన అన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణ పనులను సంబంధించి భూసేకరణ పనుల పురోగతి గురించి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విడియో కాన్ఫరెన్స్ కు ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ దాసరి హరిచెందన మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని రైతులతో మాట్లాడి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణకు జిల్లాలోని మూడు మండలాల పరిధిలోని 14 గ్రామాల రైతులకు సంబంధించిన 130.5 హెక్టార్ల విస్తీర్ణం అవసరం ఉందని, భూసేకరణ జరుపుతున్నామని తెలిపారు. ఇప్పటి వరకు భూసేకరణకు సంబంధించి రైతులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించడం జరిగిందని రిజిస్ట్రేషన్ ధరకు రెండు రెట్లు ఎక్కువ ఇవ్వడానికి అవార్డు జారీ చేస్తే రైతులు ఒప్పుకోలేదని రైతులతో నిర్వహించిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కూడా పాల్గొని రైతులకు న్యాయం చేయాలని కోరారని పేర్కొన్నారు. మరోసారి రైతులతో సమావేశం నిర్వహించి భూసేకరణ పనులను పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ వసంత, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి సాగు పట్ల రైతు ఉత్పత్తి దారుల సంఘం సభ్యులకు అవగాహన



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ సుస్థిర, సుగంధ ద్రవ్యాల(ఎన్ఎస్ఎస్పీ) కార్యక్రమాన్ని బుధవారం వరంగల్ పోతన ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో మిర్చి సాగు చేస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులకు అవగాహన, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి డి సంజీవరావు ముఖ్యదితిగా హాజరై మాట్లాడారు మిర్చి సాగులో విత్తనం ఎంపిక నుంచి ఎత్తు నారు, మడుల తయారీ, పంటల సాగు, బార్డర్, మొక్కల సాగు, మల్చింగ్, డ్రిప్ నీటి పారుదల, ఎరువుల యాజమాన్యం, సమగ్ర సంరక్షణ పద్ధతులు కోత, అరబెట్టడం, మార్కెట్ వరకు తీసుకపోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌భాస్కర్ మాట్లాడారు. రైతులకు అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎస్ఎస్పి అవసరం ఉన్న వారికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తాడిచెర్ల ఓసీపీకి డేంజర్ జోన్‌లో ఉన్న గృహాలు సేకరించాలి

- మంత్రి దుద్దిళ్లకు నిర్వాసితుల వినతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల ఓసీపీకి 500 మీటర్ల డేంజర్ దూరంలో ఉన్న ఇండ్లు, భూములు సేకరించి పరిహారం,ప్యాకేజీ అందేలా చర్యలు చేపట్టాలని తాడిచెర్ల, కాపురం భూనిర్వాసితులు కోరారు. భూనిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ జెన్కో అధికారులతో మాట్లాడి ఒక సమయం చెపుతానని భరోసా ఇచ్చినట్లు వివరించారు. తాను సమయం తీసుకున్న రోజు గ్రామంలో ముఖ్యులు హైదరాబాద్‌కు వస్తే విద్యుత్తు శాఖ, ఆర్థిక శాఖ,ఉప ముఖ్యమంత్రి బట్టితో పాటు జెన్కో అధికారులను పిలిచి అందరి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చినట్టు పేర్కొన్నారు. తాడిచెర్ల డేంజర్ జోన్‌లో ఉన్న నివాస గృహాల సేకరణకు కావాల్సిన బడ్జెట్ మంజూరు చేయించి మళ్ళీ నోటిఫికేషన్ వెయిస్తానని డేంజర్ జోన్ పరిధిలో నివాసముంటున్న ప్రజలు ధైర్యంగా ఉండాలని హామీ ఇచ్చినట్లు తెలిపారు. భూనిర్వాసితులు కేసారపు చంద్రయ్య, దన్నపునేని అశోక్ రావు, దన్నపునేని సురేష్ రావు, బొబ్బిలి రాజు గౌడ్, అర్ని ఉదయ్ పాల్గొన్నారు.

మంత్రి దుద్దిళ్లకు ఘనస్వాగతం



తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియల తదితర విదేశీ పర్యటన దిగ్విజయం గా ముగించుకుని మొదటి సారిగా మంథని నియో జక వర్గానికి విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షు డు దండు రమేష్ బుధవారం మంథని ఎమ్మెల్యే కా ర్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికి సత్కరించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మాదకద్రవ్యాల వాడకంతో అనర్థాలు'



నవతెలంగాణ-మహదేవపూర్

మాదకద్రవ్యాల వాడకంతో అనేక అనర్థాలు జరుగుతాయని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో మాదకద్రవ్యాల వాడకంపై సీఐ రామచంద్రరావు, ఎస్సై పవన్ కుమార్‌తో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వాడకం, సరఫరా లాంటివి చేస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు. ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లు తమ దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ ద్వారా మార్చడానికి ప్రయత్నిస్తామని అన్నారు. యువత లక్ష్య సాధనలో ముందుకెళ్లాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో 2002 పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థి వన యూపీఎస్సీ సివిల్ సర్వీ సెస్‌లో ఐఆర్ఎస్ సాధించడం గర్వకారణమన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాలుర బాలికల పాఠశాలల గ్రంథాలయ పుస్తకాలు మ్యాగ్జిన్స్ కోసం విరాళంగా రూ.10వేలు అందజేస్తానని డీఎస్పీ హామీ ఇచ్చారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సరిత, అభిరామ్, మడక మధు ప్రదీప్తిక, రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాముత్తారం మండల కేంద్రంలో కస్తూర్బా బాలికల హాస్టల్ విద్యార్థులకు మత్తు పదార్థాలపై కాటారం సీఐ నాగార్జునరావు బుధవారం అవగాహన కల్పించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ ఏర్పాటుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం స్పీచ్ కాంటెస్ట్ నిర్వహించి గెలు పొం దిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మహాముత్తారం ఎస్సై పి మహేంద్ర కుమార్ హాస్టల్ ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కాటారం సీఐ నాగా ర్జున రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన పెగడపల్లి గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో మిగిలిన గ్రామాల ప్రజలు కూడా వారి వారి గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎస్సై మహేందర్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టేకుమట్ల : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏఎస్ఐ అమరేందర్‌రెడ్డి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు కవిత, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది రమేష్, మల్లయ్య, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండలంలోని కాళేశ్వరంలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల నియంత్రణపై కాళేశ్వరం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాళేశ్వరం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కాళేశ్వరం ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన నిర్వహించారు. హెచ్‌ఎం అన్నపూర్ణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

మల్హర్‌రావు : యువత చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ సూచించారు. బుధవారం మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఆదర్శ పాఠశాలలో ప్రిన్స్‌పాల్ దూడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. నిర్వహించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎస్సీ కార్పొరేషన్ నిధులు రికవరీ చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2016-17 నుండి 2018-19 వరకు మంజూరు చేసిన యూనిట్లకు సబ్సిడీ నిధులు డ్రా చేసిన లబ్ధిదారుల నుండి 15 రోజులలో నిధులు రికవరీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీ నిధులు డ్రా చేసిన అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సి కార్యాచరణ ప్రణాళిక ద్వారా మంజూరైన యూనిట్లు గ్రౌండింగ్, తదుపరి రుణం, సబ్సిడీ నిధులు లబ్దిదారులు డ్రా చేయాల్సి ఉంటుందని, అలా కాకుండా లబ్ధిదారులు నేరుగా సబ్సిడీ నిధులు డ్రా చేశారని, బ్యాంకుల వారిగా జాబితా అందజేశామని రికవరికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, ఎల్డీఎం తిరుపతి, వివిధ బ్యాంకుల యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

23న ముసాయిదా ఆర్ఓఆర్ చట్టం అమలుపై సమావేశం

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముసాయిదా ఆర్ఓఆర్ చట్టం-2024 అమలుపై ఈ నెల 23న సాయంత్రం-3 గంటలకు ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రజా ప్రతినిధులు, న్యాయ వాదులు, విద్యా వేత్తలు, రైతులు, రైతు సంఘాలు, మేధావులు, విశ్రాంత రెవెన్యూ ఇతర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, అవగాహన ఉన్న ఇతర వ్యక్తులతో చర్చా వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్ ఓ ఆర్ ముసాయిదా చట్టం-2024 అమలుకు ఆయా వర్గాల నుండి తగు సూచనలు సలహాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్చా వేదికకు హాజరై ఆర్ఓఆర్ ముసాయిదా చట్టం-2024 అమలుకు అమూల్యమైన సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు.

'కళాశాల'ను డీఐఈఓ తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను భూపాలపల్లి డీఐఈఓ భూక్య వెంకన్న బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వహణ సంబంధిత రికార్డులు పరిశీలించారు తరగతుల నిర్వహణ ఎంసెట్ క్లాసుల నిర్వహణ, కళాశాలకు హాజరు కాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాలి నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ చంద్ర పలకల ప్రసాద్, అధ్యాపకులు రమేష్, సమ్మయ్య, సదాశివ్, సదానందం సంధ్య, శ్వేత, రమాదేవి, నాగలక్ష్మి, శైలజ, పోచయ్య, పిన్నయ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ లక్ష్మణ్, రాజయ్య పాల్గొన్నారు.

మెడికో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

డీఎస్పీ సంపత్‌రావు



నవతెలంగాణ-గణపురం

మెడికల్ కళాశాల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు అన్నారు. బుధవారం స్థానిక పోలిస్ స్టేషన్ పరిధి మెడికల్ కళాశాలను భూపాలపల్లి డిఎస్పీ సంపత్‌రావుతో పాటు ఎస్సై రేఖ అశోక్ పరిశీలించారు. మెడికల్ కాలేజీ విద్యార్థులకు భద్రత గురించి ఆరా తీశారు. సంబంధింత సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌తో మాట్లాడారు. కాలేజీలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లాంటి కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ర్యాగింగ్ నిర్మూలించడానికి ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్ కమిటీ గురించి ప్రిన్సి పాల్‌ను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు భద్రతకు సంబంధించి ఎలాం టి సమస్య వచ్చిన నేరుగా డయల్ 100కు గాని, స్థానిక పోలిసు స్టేషన్ ఎస్ఐని గాని సంప్రదించాలని కోరారు.

ఓసీపీ-2లో మొక్కలు నాటిన జీఎం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓ సీటు-2 ఆవరణలో ఏరియా జీఎం హుస్సేన్ గని అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జి ఎం వెంకటరామిరెడ్డి, గని ఇన్‌చార్జి మేనేజర్ ఎండీ నజీర్, ఏరియా ఎన్విరాన్మెం టల్ అధికారి పోషమల్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్ కష్ణయ్య, సర్వే అధికార వినోద్, సేఫ్టీ అధికారి ప్రశాంత్, ఐఎన్‌టియుసి నాయకులు జోగ బుచ్చయ్య, ఫిట్ సె క్రటరీ కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు నారాయణ, ఫిట్ సెక్రటరీ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం ఆగస్టు 22, 2024 www.navatelangana.com

స్త్రీ నిధి రుణాలను 50 శాతం రికవరీ చేయాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్త్రీ నిధి రుణాలను 50 శాతం రికవరీ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కు మార్‌తో కలిసి కలెక్టర్ జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మండల సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలతో స్త్రీనిధి జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 12 మండలాల వారీగా మొత్తం టీఎల్ఎఫ్ లు ఒకటి, ఎస్ఎల్ఎఫ్ లు 36 కాగా సెర్ప్ కింద వీఓలు 466 మంది ఉన్నారన్నారు. మహిళా శక్తి పథకం కింద కొత్త ఎంటర్‌ప్రైజ్‌లకు స్త్రీ నిధి అధిక రుణాలను నిబంధనల మేరకు మంజూరు చేయాలన్నారు. క్రెడిట్‌ప్లాన్ పెంచాలన్నారు. తక్కువ శాతం స్త్రీ నిధి రుణాల రికవరీ ఉన్న మండలాలు తప్పనిసరిగా 50 శాతం రికవరీకి చేరుకోవాలని సూచించారు. అలాగే 33 నుంచి 55శాతం రుణాల రికవరీ ఉన్న మండలాలు ఖచ్చితంగా 65 శాతం లక్ష్యాన్ని సాధించాలని, రఘునాథపల్లి, జనగామ మండలాలు 85 శాతం రుణాల రికవరీ సాధించాలని తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం సెప్టెంబర్ 10 నుంచి 15 లోపు పూర్తవ్వాలని పేర్కొన్నారు.

అదే విధంగా పెండింగ్ రుణాల రికవరీకి విజిట్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించి పరిష్కరించాలన్నారు. ప్రతి వీఓ ప్రణాళికాబద్ధంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైతే స్త్రీ నిధి రుణాల రికవరీ సరిగా చేయకుండా, క్రెడిట్ ప్లాన్ రుణాలను మంజూరు చేయకపోయినా, లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేసినా, అటువంటి వీఓఏలను తొలగిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. అంతకుముందు మండల సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మండలాల వారీగా సమీక్షించారు. అనంతరం సంబంధించిన లబ్ధిదారులతో మాట్లాడి, వారికి తగిన సూచనలు చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, డీఏఓ వినోద్ కుమార్, డీవీహెచ్ఓ ఎస్ఎల్ మనోహర్, అడిషనల్ డీఆర్డీఏ (సెర్ప్) శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలు, స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ లు, తదితరులు పాల్గొన్నారు.

'ఐద్వా' ఆధ్వర్యంలో మహిళల కొవ్వొత్తుల ర్యాలీ



నవతెలంగాణ-జనగామ

మహిళా వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్క్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు ఈర్రి అహల్య మాట్లాడుతూ ఈనెల 9న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆర్జికార్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్లో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిపి దారుణంగా హత్య చేసిన ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే జ్యూడిషియల్ ఎంక్వయిరీ నిర్వహించి బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోస్టుమార్టం నివేదికలో ఒకరి కన్నా ఎక్కువ నిందితులు పాల్గొన్నారు అని తెలినప్పటికీని కోల్‌కత్తా ప్రభుత్వం ఒక వ్యక్తిని మాత్రమే బాధ్యుడిని చేయడం అనుమానానికి తావిస్తుందని అన్నారు. వాస్తవ విషయాలను బయటకు రాకుండా చేస్తున్నారని విమర్శించారు. వెంటనే అన్ని వాస్తవాలను వెలికి తీసి దోషులందరినీ కఠినంగా శిక్షించాలన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయవిచారణ చేపట్టాలని, తద్వారా దోషులను గుర్తించి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

తెలంగాణలో డాక్టర్లకు ప్రత్యేకంగా మహిళా డాక్టర్లకు, ఇతర మహిళా సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐద్వా ఉపాధ్యక్షురాలు పందిళ్ళ కళ్యాణి, సహాయ కార్యదర్శి మోకు భవాని, జిల్లా కమిటీ సభ్యులు ఎండి గౌసియా, చింతల శ్రీలత, ఎండి నాజియా, ఎర్ర అనిత, చంద్రకళ బొట్ల పద్మ,అండాలు, యాదమ్మ, లక్ష్మి, రేణుక, భాగ్య, రమ, మమత తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి



నవతెలంగాణ-పాలకుర్తి

ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ట్రైబల్స్ ఇచ్చిన హామీలను, ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు బానోతు రామ్ కోటి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆధ్వర్యంలో గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు లాకావత్ రవి నాయక్ అధ్యక్షతన బుధవారం తహసిల్దార్ శ్రీనివాస్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కామ్మగాని శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి నిరంజన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ వేల్పుల దేవరాజ్, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, మండల ఉపాధ్యక్షులు ఈర్ల రాజు, మండల నాయకులు హరిలాల్, కమ్మగాని శ్రీను, లకావత్ భాస్కర్, భూక్య నరసింహ, సోషల్ మీడియా కన్వీనర్ బానోత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాలల భారత్ బంద్ ప్రశాంతం



నవతెలంగాణ-జనగామ

ఎస్సీ వర్గీకరణకు నిరసనగా బుధవారం జనగామ జిల్లాలో బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ ఈ బంద్ ను దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సంఘాలు బంద్ కు పిలుపునిచ్చాయి. అందులో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలో మాలల ఐక్య సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వ హించారు. జనగామ జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి నాయకులు ఇచ్చిన బంద్ పిలుపుమేరకు విద్యాసంస్థలు, వాణిజ్య వ్యాపార సంస్థలుబంద్‌కు సహకరించి విజయవంతం చేశాయి. ఈ సందర్భంగా తాటికుమార్‌మాల, మహాసభ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర రాజకీయ వ్యవహా రాల ఇంచార్జీ ముత్యం నాగభూషణం, మాల మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్ద సాయిమాలలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమైనా సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ కాపీని పూర్తిస్థాయిలో చదివి తదుపరి ఎస్సీల వర్గీకరణపై తమ నిర్ణయాన్ని ప్రకటించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నీలం స్వామి, గునిగంటి చంద్రశేఖర్, ఎండబట్ల పరశు రాములు, అఖిల్ మాల, చెవుల రాజేష్, బందెల నరసింహులు, మహయనమల్ల మహేష్, మద్దెల కార్తీక్ , డాక్టర్ వెంకన్న బాబు, పల్లె హరీష్ మాల, గద్ద ఉపస్వామి, మేకల శంకరయ్య, ధర్మయ్య ఏష మల్ల ఎల్లయ్య మల్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ సర్టిఫికెట్లు సృష్టించిన కేసులో వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని లకవత్ తండాకు చెందిన లకావత్ నందు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి కళ్యాణలక్ష్మి డబ్బులు తీసుకున్నందున కేసు నమోదు చేయగా బుధవారం అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగిందని ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తిరుమలగిరి నీలిబండ తండకు చెందిన అంగోత్ నరేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎంతటి వారైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

గరుడ బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-లింగాలఘణపురం

గరుడ బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి మండలం లోని నెల్లుట్ల బైపాస్ లోని వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిందని ఎస్ ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని గురించి పోలీసు లను సంప్రదించాలని కోరారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-జనగామ

విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమా అధ్యక్షత వహించగా ధర్మ భిక్షం పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో స్కాలర్షిప్స్ రాకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్న మాట ప్రకారం పెండింగ్ స్కాలర్షిప్ల విడుదల చేయాలని అన్నారు. పెండింగ్ స్కాలర్షిప్ల విడుదల గాక ప్రైవేట్ యాజమాన్యం విద్యార్థులతో ఫీజు వసూలు చేసేంతవరకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జీపుయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పేద విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్ల విడుదల చేయాలన్నారు. లేనియెడల పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆర్య , శ్రీనాథ్, సంధ్యా, రేఖ, పూజ, కీర్తన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు యాప్‌లో నమోదు చేయాలి

- మండల కార్యాలయాల్లో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్కులు
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎల్ఆర్ఎస్ యాప్‌లో దరఖాస్తుదారుల వివరాలను సరైనవిధంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఎంపీడీఓలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) యాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఎల్ఆర్ఎస్ కింద 52వేలు దరఖాస్తులు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశంగా ఈ ఎల్ఆర్ఎస్‌పై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. పంచాయతీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు, ఇరిగేషన్ ఏఈలందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దరఖాస్తుదా రు లకు అవగా హన కల్పించేందుకు వివరాల్లో కరెక్షన్స్ కోసం సంబంధించిన పత్రాలను సమర్పించాలని గ్రామ పంచాయతీల నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు.

ప్రతి మండల కార్యాలయంలో ఈ ఎల్ఆర్ఎస్ గురించి హెల్ప్‌డెస్కులను ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారులకు తగిన సూచనలు అందించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. గ్రామాల వారిగా సర్వేనంబర్‌ల ప్రకారం దరఖాస్తుల వివరాలను నమోదు చేయాలని, దీంతో ఫీల్డ్ విజిట్‌లో ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ ల్యాండ్స్, నిషేధిత ఆస్తుల వివరాల్లో భూములను కాపాడాలన్నారు.

ఘన్‌పూర్ (స్టేషన్), చిల్పూర్, జఫర్‌గడ్‌లు కుడా మాస్టర్‌ప్లాన్ కిందికి వస్తున్నందున విలేజ్ మాస్టర్‌ప్లాన్ ప్రకారం రోడ్డు వెడల్పును సరిచూసుకోవాలన్నారు. శనివారం నాటికి ప్రతి గ్రామ పంచాయతీల వారిగా వంద దరఖాస్తుల లక్ష్యంగా ఎల్ఆర్ఎస్ యాప్‌లో ప్రణాళికాబద్ధంగా నమోదు చేయాలన్నారు. త్వరితగతిన ఈ ప్రక్రియను పూర్తి చేసిన మూడు మండలాల బందాలను ఎంపిక చేసి పురస్కరిస్తామని తెలిపారు.

అనంతరం పాము కాట్లు, కుక్కల బెడదపై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాము, కుక్కకాటు వేసిన వెంటనే ఏరియా ఆసుపత్రికి తీసుకురావాలని, సొంత వైద్యం, పసరు మందులు ఉపయోగించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, గ్రామాల్లో ప్రజలకు విస్తత ప్రచార కార్యక్రమాలు చేపట్టి, అవగాహన కల్పించాలని సూచించారు. వానాకాలం దృష్ట్యా జిల్లాలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నందున గ్రామాల్లో దోమల నివారణకు నీరునిల్వకుండా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీలలో పిచికారీ, ఫాగింగ్ చేయాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

అనంతరం ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ఈ ఎల్ఆర్ఎస్ యాప్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. ఈ అవగాహన సమావేశంలో జెడ్పీసీఈవో సరిత, డీపీఓ స్వరూప, ఈడీఎం గౌతమ్, ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచా యతీ కార్యదర్శులు, ఆర్ఐలు, నీటిపారుదల ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ్యం జీవిత విధానాన్ని నేర్పే మార్గం

- బాధ్యత నెరిగి అభివృద్ధికి కృషి
- క్రైస్తవ భవన నిర్మాణానికి సహకరిస్తా
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కావ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

క్రైస్తవ్యం జీవిత విధానాన్ని నేర్పే ఒక మార్గమని, పాస్టర్లు ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని స్వతహాగా ఎవరు తప్పులు చేయొద్దని, కొట్లాటకు పోకూడదని శాంతి సమాధానానికి మారురూపకంగా ఉండి, సమాజ హితానికి న్యాయం చేసేవిధంగా ఉంటే, ఏసుప్రభు శిలువను వెలువర్చే వారిగా నిలుస్తారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఏడుమండలాల పరిధిలోని పాస్టర్లు లోక్‌సభకు ఎన్నికైన సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్యను బుధవారం నియోజకవర్గ ఆర్గనైజర్ దైవజనులు బాలస్వామి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలహామీ మేరకు తప్పకుండా క్రైస్తవుల కోసం గళమెత్తుతానన్నారు. రానున్న రోజుల్లో ప్రతీ రోజూ అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని, ఫలభరితమైన విధంగా ప్రజలకు సేవ చేసే విధంగా ప్రార్థించాలని కోరారు. ఏసు క్రీస్తు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేస్తానని హామీఇచ్చారు. రెండేళ్లకాలంలోపు నియోజకవర్గంలో 80శాతం సమస్యల్ని పరిష్కరించే దిశగా ప్రయత్నం ఎమ్మెల్యే కడియం చేస్తారని ఎంపీ కావ్య పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం, పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా కడియం కావ్యకోసం ప్రార్థనలు చేసిన ప్రతీ ఒక్కరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆశించిన స్థాయిలో కాకుండా సగానికి పైగా సమస్యల్ని పరిష్కరిస్తానని తెలిపారు.

భారత దేశంలో మాత్రమే ప్రజాస్వామ్యం భద్రంగా ఉందని అన్నారు. చుట్టూ ఉన్న అన్ని దేశాల్లో అలజడి ఉందని, భారత దేశంలో మాత్రం రాజకీయ సుస్థిరత ఉందని, ఇందుకుగల కారణం దేశ ప్రజల భక్తి, క్రమశిక్షణతో జీవించడమే అన్నారు. తనని మాత్రమే కాకుండా, తన కూతురిని నియోజక వర్గ ప్రజల ఆశీర్వాదంతో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బాలస్వామి, దేవవరం, కేసీ జాన్ బన్నీ, థామస్, మార్టిన్ లూథర్, గడ్డం ప్రతాప్, మోజస్ రావు, సీమోను, కాలేబు, రమేష్, బి.జయరాజు, జోసఫ్ కుమార్, సంపత్, కొర్నేలు, ఆనందం,ప్రభుదాస్, పాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నే గ్రామంలో తాడిచెట్టు డేవిడ్ (54) అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఆ కుటుంబాన్ని కోడూరు శివ కుమార్‌గౌడ్ పరామర్శించి అంతక్రియలకుగాను రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మల్గ సిద్ధిరాములు చెవిటి శ్రీకాంత్ ఉప్పరి రఘుపతి, సత్తయ్య, యాదగిరి, తాడిచెట్టు భాస్కర్, తాడిచెట్టు సుధాకర్ , చెవిటి రామయ్య, మల్ల నాగులు, కొమ్ము ఐలయ్య, జగతి, ఓరుగంటి ఐలయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

23న ఆర్ఓఆర్ చట్టంపై చర్చ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన ఆర్ఓఆర్ చట్టం-2024పై సూచనలు, సలహాలు చర్చించేందుకు ఈనెల 23న శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో చర్చించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం తెలిపారు. జిల్లాలోని రైతు సంఘాలు స్వచ్ఛంద సంస్థలు, ఈ చట్టంపై అవగాహన కలిగిన ఎవరైనా నూతన ఆర్ఓఆర్ చట్టం -2024పై మీ సలహాలు సూచనలు చర్చించేందుకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నూతన ఆర్ఓఆర్ చట్టంలోని అంశాలు తప్ప ఇతర అంశాలను చర్చించకూడదని అన్నారు.

పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ రాజీలేని పోరాటం
- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో బదిలీలకు కసరత్తులు ప్రారంభించి బదిలీలతో పాటు పదోన్నతులకు అవకాశం ఇవ్వడంతో పాఠశాలలు పరిపుష్టం అయ్యాయని, పరిష్కరించాల్సిన పెండింగ్ సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తున్నారని, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చేటి చంద్రశేఖరరావు ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు తో పాటు చంద్రశేఖర రావు వేరువేరుగా క్లస్టర్ల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు లు మాట్లాడుతూ రాష్ట్రంలోని పాఠశాలలో ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ అయినప్పటికీ పాఠశాలలు ఇంకా అనేక సమస్యలతో కునారిల్లుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల మేరకు సర్వీస్ పర్సన్ నియామకాలు. ఉచిత విద్యుత్ సౌకర్యం వంటి అంశాలపై నిర్మాణాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు. బాలబాలికల మరుగుదొడ్ల నిర్మాణం కూడా కొన్ని పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరారు... ఉద్యోగులు, ఉపాధ్యాయులకు బకాయి పడ్డ 6విడతల కరువు భత్యాన్ని మంజూరు చేయాలని, వేతన సవరణ కమీషన్ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి సర్వీస్ నిబంధనలు అమలు జరిగేలా చొరవ చూపాలని, స్కూల్ ప్రొఫెసర్ల నుండి మండల విద్యాశాఖాధికారి పోస్టుల వరకు పదోన్నతుల ద్వారా భర్తీ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉప విద్యాధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారుల వంటి పోస్టులు భర్తీ చేసినప్పుడే పాఠశాలల పర్యవేక్షణ సక్రమంగా జరుగుతుందని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్, ఉపాధ్యక్షురాలు తాళ్లపల్లి హేమలత, మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్, నాయకులు తాళ్లపల్లి నీలకంఠం, యాకయ్య, కూటికంటి శ్రీనివాస్, కొండయ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-లింగాలగణపురం

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడివో జలంధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో సందర్శించిన అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేజినల్ వ్యాదుల వ్యాప్తి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా వారికి అవగాహన కల్పించడం జరిగింది. స్థానిక అంగన్ వాడి కేంద్రాని సందర్శించి పిల్లల ఆహార, హాజరు వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్య దర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఆశా వర్కర్లు, అం గన్ వాడి, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీకి ప్రామాణికమేది ?

- భూమి పట్టాపాస్ పుస్తకమా ? రేషన్‌కార్డు నా ?



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రైతులకు బ్యాంకులో ఉన్న రూ.2లక్షల వరకు ఉన్న అప్పును మాఫీ చేస్తానని ప్రకటించింది. విడతలవారీగా మూడు విడతల్లో మాఫీ చేస్తానని ప్రకటించిన ప్రభుత్వం జూలై నెలలోనే రూ.1లక్షలోపు అప్పు ఉన్నవారికి వర్తింపజేసింది. తర్వాత క్రమంలో రూ.1.5 లక్షల వరకు రైతు రుణమాఫీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన విధం గానే ఆగస్టు 15 వరకు రైతులకు మొత్తం కుటుంబం అప్పు బ్యాంకులో రెండు లక్షలకు లోబడి ఉన్న వారికి మాత్రమే అమలులోకి తెచ్చింది. కానీ రూ.2 లక్షలకు పైబడి బ్యాంకులో కుటుంబ రుణం ఉన్నవారికి మాత్రం రుణమాఫీ పథకం వర్తించలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. రుణమాఫీ కానీ రైతులు ఈనెల 15 వరకు వేచి చూసినా వారికి కొందరికి నిరాశే మిగిలింది. బ్యాంకులు, రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ.2 లక్షలపైన అప్పు బ్యాంక్‌లో ఉన్నవారు మిగతా మొత్తం చెల్లిస్తేనే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ వర్తిస్తుందని చెబుతున్నాయి.

బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ఆరేళ్లుగా రుణమాఫీ అవుతుందని ఎదురుచూసిన రైతులకు ప్రస్తుతం నిరాశ మిగిలింది. ఐదేళ్ల క్రితం రూ.1.50 లక్షలు ఉన్న అప్పు నేడు దాదాపు రూ.3 లక్షలకు చేరిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసుడు ఏమో కానీ ప్రస్తుతం అదనంగా రూ.1.50 లక్షలు వడ్డీనే చెల్లించవలసిన అవసరం ఏర్పడిందని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఒక కుటుంబంలో ముగ్గురి పేరుమీద రూ.3 లక్షల వరకు అప్పు ఉంటే వారిలో ఎవరికి కూడా వర్తించలేదు. దీని ద్వారా ప్రభుత్వం ఇచ్చే మాఫీ ఏమో కానీ ఆందోళన మిగిలిందని విమర్శిస్తున్నారు. రైతు భూమి పట్టాపాసుబుక్ ఆధారంగా రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం నేడు కొత్త తిరకాసు పెడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. రేషన్ కార్డు ఆధారంగానే ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నట్లు అనిపిస్తుందని రుణమాఫీ వర్తించని రైతులు వాపోతున్నారు.

షరతులు లేకుండా అమలు చేయాలి : మాచర్ల సారయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు



ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం షరతులు లేకుండా రైతుకు ఉన్న రుణముతో సంబంధం లేకుండా రెండు లక్షల రుణమాఫీ వర్తింపచేయాలి.

పాస్‌బుక్ ప్రామాణికంగా మాఫీ చేయాలి : సింగారం రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



భూమి ఉన్న రైతు పాస్ బుక్ ఆధారంగా రైతులకు రుణమాఫీ చేయాలి. ప్రభుత్వం మూడో విడత రుణమాఫీ జా బితాలో స్పష్టత కొరవడింది. కుటుంబంలో నలుగురి పేరు మీద బ్యాంకులో రుణంఉంటే అందులో రూ.1 లక్ష లోపు ఉ న్న వారికి కూడా వర్తించలేదు. దీనిపై ప్రభుత్వం సరైన నిర్ణ యం తీసుకొని ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ సమ పాళ్లలోఅందరికి న్యాయం అందించాలి.

ఇంట్లో ముగ్గురిలో ఒక్కరికీ వర్తించలే : కావాటి బిక్షపతి, రైతు

నాకు 90వేలు, భార్య లక్ష్మి పేరు మీద 90వేలు, అమ్మ సోమక్కకు లక్షా 40 వేల అప్పు ఉంది. మా ఇంట్లో ఎవరికి రుణమాఫీ వర్తించలే.

మా ముగ్గురికి రుణమాఫీ వర్తించాలి : గట్టుమల్లు, రైతు



నాకు రూ.1 లక్ష26వేలు, భార్య పద్మకు రూ.86 వేలు, కూతురు కోమలతకు రూ.95వేలు బ్యాంకులో పెట్టుబడులకు అప్పు తీసుకున్నాము. మా కు ముగ్గురికి రూ.2 లక్షలలోపే అప్పు ఉన్నందున రుణమాఫీ ఎవరికి కాలేదు. ఇప్పుడు మేము బ్యాంకులో అప్పు ఎంత చెల్లించాలి. మాకు ప్రభుత్వం ఇచ్చే రుణ మాఫీ ఎంత ?

రుణమాఫీలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు : వై.రవళి, ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్, పాలకుర్తి

రుణమాఫీలో మొదట మహిళకే ప్రాథమిక ఇస్తామని అన్నారు. కొంతమంది రైతులు అవగాహన లేక వారికి 60వేల అప్పువుంటే రెండు లక్షల రూపాయ లు ప్రభుత్వం మాకు మంజూరు చేసిందని అంటున్నా రు. 2018 నుండి రైతు అప్పు ఖాతాలు లోను కట్టకుం డా పెండింగ్ ఉండడంతో గందరగోళంగానే ఉంది. రెండు లక్షల పైబడి రుణము ఉన్నవారు పైన ఉన్న రు ణం చెల్లిస్తేనే మాఫీ వస్తుంది. రుణమాఫీ కావడంతో రైతులంతా ఒకేసారి బ్యాంకుకు రావడంతో తిరిగి లోని ఇవ్వడం సమస్యగానే ఉన్నది.

పాసుబుక్ ఆధారంగానే రుణమాఫీ : పరుశరాములు, ఏడీఏ పాలకుర్తి



ప్రభుత్వము రుణమాఫీ రైతుల పాసుబుక్ ఆధారంగానే జరుగుతున్నది. కొంతమందికి రెండు లక్షల పైన ఉన్న అప్పుమాఫీ కాలేదు. ప్రభుత్వం వ్యవసాయ శాఖకు పూర్తి పర్యవేక్షణ బాధ్యత ఇచ్చి పరిశీలించమని అన్నది. క్షుణ్ణంగా పరిశీలించి రుణమాఫీ కానీ రైతులందరికీ అందజేయడం జరుగుతుంది. మొత్తం మండలంలో కేజీవీబీ ,పంజాబ్ నేషనల్ బ్యాంక్, పాలకుర్తి రైతు సేవా సహకార సంఘం, ప్రాథమిక సహకార సంఘం, ఎల్ల రాయాని తొర్రూర్ ,మొత్తం నాలుగు బ్యాంకుల ద్వారా 6,504 మంది రైతులకు 47 కోట్ల 67 లక్షల 77 వేల 492 రూపాయల మాఫీ వచ్చినది. ఇంకనూ 7,807 మంది రైతులకు 95 కోట్ల 59 లక్షల 67 వేల 895 రూపాయల మాఫీ రావలసి ఉన్నది.

ఆస్పత్రుల్లో మందుల కొరత తీర్చాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల్లో వివిధ వ్యాధుల బారిన పడిన పేషెంట్లకు అవసరమైన మందుల కొరత తీర్చాలని సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంథ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ ఆఫీస్‌లో జరిగిన సమ్మేళనంలో రవి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రభలి గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాలలో కూడా ప్రజలు అనేక అవస్థలు పడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌కు వస్తే మందులు లేవని చెప్పడం సిగ్గుచేటన్నారు. మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక జనాభా గిరిజన, దళిత బడుగు బలహీన వర్గాల పేదలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లలేక ప్రభుత్వం జనరల్ ఆస్పత్రికి వస్తే మందులు లేవని పేషెంట్లను వట్టి చేతులతో పంపడం సరికాదన్నారు. గత 20 రోజులు గా పెద్ద ఎత్తున విష జ్వరాలు ప్రభలి ముఖ్యంగా డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి ప్రాణాంతక జ్వరాలతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. సరైన వైద్యం అందక కొందరు చనిపోన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన అవసరమగు టెస్టులు, పరికరాలతో కూడిన మొబైల్ హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన హెల్త్ క్యాంపులు నిర్వహించాలని రవి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో లో కావాల్సిన మందులను వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చి మందుల కొరతను తీర్చి రోగులకు అవసరమగు మందులను తక్షణమే అందించాలని రవి కోరారు. లేదంటే ప్రభుత్వం జనరల్ హాస్పిటల్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన ఈసమావేశం లో సీపీఐ(ఎంల్)మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిళ్లకంటి సూర్యం పైండ్ల యాకయ్య, ప బండపల్లి వెంకటేశ్వర్లుతో పాటుగా మందుల వీరన్న, రాజు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



నవతెలంగాణ-గూడూరు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు తక్షణమే వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టే వెంకన్న యూత్ జిల్లా అధ్యక్షులు కంకర అయ్యప్పరెడ్డి లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. గతాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని సంక్షేమంలోకి తీసుకు వెళుతుంటే ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమిటని ప్రశ్నించారు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని ముఖ్యమంత్రికి క్షమాపణ తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గూడూరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, టౌన్ అధ్యక్షుడు రసమల్ల యాకయ్య టౌన్ యూత్ ప్రెసిడెంట్ వల్లపు నాగరాజు, జిల్లా సహా కార్యదర్శి అగ్రెమ్ వీరస్వామి, గూడూరు మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ కిషన్‌నాయక్, మండల యూత్ అధ్యక్షులు బొల్లికొండ మాదులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేసే అర్హత లేదు

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి

నవతెలంగాణ-గూడూరు

సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసే అర్హత అతనికి లేదని, ఎమ్మెల్సీ తక్కెళ్ళ పల్లి రవీందర్‌రావు నోరు అదుపులో పెట్టుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో నువ్వు ఒక గల్లీ లీడర్ అయి ఉండి సీఎంను విమర్శిస్తావా.. తెలంగాణ ఉద్యమం పేరుతో మహబూబాబాద్ లో నువ్వు చేయని దందా లేదు.. విద్యాసంస్థల పేరుతో వ్యాపారం చేస్తున్నావని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్పడానికి కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఖబర్దార్ త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో మాజీ ఎంపీటీసీ చల్ల నిర్మల వెంకట్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు కోర కుమారస్వామి, కన్నబోయిన వెంకన్న, మాజీ సర్పంచ్ కట్ల భవానివిష్ణు, మాజీ ఎంపీటీసీ బోడ భాస్కర్, మాజీ వార్డు సభ్యుడు హెచ్.శివ, శ్రీనివాస్, బండెల అనిల్‌లు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి రమేష్ విధుల్లోకి..

గిరిజన సంఘం పోరాట ఫలితంగానే న్యాయం జరిగింది

గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోతు కిషన్



నవతెలంగాణ- మరిపెడ

గిరిజన సంఘం పోరాట ఫలితంగానే పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకు న్నారని గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ అన్నారు. బుధవారం కురవి మండలంలో జరిగిన గిరిజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన ఉద్యోగులు గిరిజన హక్కులకై పోరాటం చేయాలని కురవి గిరిజన సంఘం పోరాట ఫలితంగా పంచాయతీ కార్యదర్శి రమేష్‌కి న్యాయం జరిగిందని కిషన్ నాయక్ అన్నారు. గతంలో ఉన్న అధికారులు రమేష్‌నాయక్‌ని విచారణ చేయకుండా సస్పెండ్ చేశారు. గిరిజన సంఘం చొరవతో పంచాయతీ కార్యదర్శికి న్యాయం చేయాలని, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, డిపిఓకి, రమేష్‌కి జరిగిన అన్యాయం గురించి వివరించామని, వారు స్పందించి రమేష్‌కి న్యాయం చేశారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలన్నారు. రమేష్ కి ప్రత్యక్షంగా పరోక్షంగా, సహకరించిన, మేధావులకు, పత్రిక విలేకరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బానోత్ సీతారాం నాయక్, మండల అధ్యక్షులు దేవానాయక్, రాందాస్ నాయక్, మున్నీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి: సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



నవతెలంగాణ-దంతాలపల్లి

కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం హత్య ఘటనకు సంఘీభావంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలకత్తా ఆర్జీకర్ ఘటన జరిగి ఇన్ని రోజులు అవుతున్నా నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేది అనుమానం కలిగిస్తోందన్నారు. దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. . ఈ కార్యక్రమంలో దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న, పీడీఎస్‌యూ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గుడిశాల మనోజ్, నాయకులు ఉమేష్, ప్రసాద్, వీరన్న విద్యార్థులు పాల్గొన్నారు.

ఫేక్ ప్రొఫైల్ ఫోటోతో ప్రజలు మోసపోవద్దు

ఎస్సై చిర్రా రమేష్ బాబు



నవతెలంగాణ-నెల్లికుదురు

పైన చూపబడినటువంటి ఫేక్ ప్రొఫైల్ ఫోటో తో పోలీస్ వారము అని వాట్స్ అప్ వాయిస్ కాల్ వీడియో కాల్ చేసి మీ అబ్బాయి గ్యాంగ్ రేప్ లో నిందితుడు, డ్రగ్స్ కేసు లో నిందితుడు..మీరు వెంటనే 50,000 వేస్తె మీ అబ్బాయి కేసు కొట్టేస్తామని ఫేక్ కాల్‌తో ప్రజలు ఎవరు మోసపోవద్దని నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నిజమైన పోలీస్ వారు ఫోన్ చేసి బ్లాక్ మెయిల్ చేయరన్నారు కొంతమంది ఫేక్ ప్రొఫైల్ ఫోటో పెట్టుకుని ప్రజలను బెదిరింపులకు గురి చేస్తున్నారని, అలాంటి ఫేక్ కాల్ ఫేస్‌బుక్, వాట్సప్ యాప్ ద్వారా వచ్చేటువంటి ఫోన్ కాల్స్ ఎవరు కూడా ఎత్తవద్దనిన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని ఈయవద్దని తెలిపారు. ఫేక్ పోలీస్ ఫోటో పెట్టుకుని ప్రజలను మోసం చేస్తున్నారని వాటిని ఎవరు కూడా నమ్మవద్దన్నారు.

దోషులకు శిక్ష పడే వరకు నిరసనలు చేపడతాం..



నవతెలంగాణ-తొర్రూరు

మహిళలపై హింసను ప్రేరేపించే అంశాలను అరికట్టాలని, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా కలకత్తాలో మోమితపై జరిగిన అత్యాచారానికి నిరసనగా బుధవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద శ్రీవాణి ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీసెస్ సొసైటీ చైర్మన్ నాగవాణి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మూతులకు నల్లగుడ్డలు కట్టుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణ్ ఆధ్వర్యంలో మౌన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ దోషులకు చట్టపరంగా శిక్ష పడేంత వరకు సామూహిక నిరసనలు, దీక్షలు ప్రతిరోజు కొనసాగిస్తామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, మహిళలు, పౌరులు ఈ కార్యక్రమాలకు సంఘీభావం తెలపాలని ఆమె కోరారు. ఈకార్యక్రమానికి లయన్స్ సేవా తరుణి అధ్యక్షురాలు వాణి, న్యాయవాది విజయ, మహిళా ఉపాధ్యాయునులు రాజసుకన్య, రేణుక, సబిహాభాను, హేమావతి, వందన, జ్యోతి, భాగ్య, సేవా తరణి సభ్యులు రాధిక, ఉమా, నాగలక్ష్మి , చైతన్య కళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ఉమ, పినాకపాణి, వెంకటరెడ్డి, వెంకన్న, తదితరులు సంఘీభావం ప్రకటించారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనయ్యకుకు వినతి

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని బుద్ధారం, పుల్లూరు రెవెన్యూ పరిధిలో సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం లో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ భాగం లోకేశ్వరావు లు కోరారు. సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు నష్టపరహారం చెల్లించాలని కోరుతూ మండల కేంద్రం లో కళ్యాణ లక్ష్మీ చెక్కు ల పంపిణీ నిమిత్తం వచ్చిన స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా భూ నష్ట పరిహారం కోసం సుమారుగా 100 మంది పేద,మధ్యతరగతి కి చెందిన రైతులు అటు పంటలకు దూరమై,ఇటు నష్టపరిహారం రాక అప్పుల పాలౌతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందే విధంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక దష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం, రైతు సంఘం నాయకులు గడ్డి పాటి రాజారావు, విపి వెంకటేశ్వర్లు, భాగం లోకేశ్వరావు, సింగం వెంకటేశ్వర్లు, వశ్యా రాము, రైతులు కట్టా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ఆడపిల్లలకు ఒక వరం లాంటిది

73 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే కోరం కనకయ్య

కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ఆడపిల్లలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో బుధవారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కు లను బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా 73 మంది లబ్ధిదారులకు చెక్కు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులకు కూతుళ్లకు వివాహం చేయడం కష్టంగా మారినా తరుణంలో ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మీ ఒక వరం లాంటిదని, ఈపథకం క్రింద అందిస్తున్న రూ.లక్ష ఆడపిల్లలు కన్నా తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు రవీందర్, ఎంపీడీవో మంగమ్మ డిప్యూటి తహశీల్దారు సుధాకర్, ఆర్ఐ రామకృష్ణ, ఎపీఎం సురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు తదితరులు ఉన్నారు.



రుణమాఫీ అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

ఆంక్షలు లేకుండా వెంటనే రుణమాఫీ చేయాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర:

రాష్ట్రంలో రుణమాఫీ పథకాన్ని సమగ్రంగా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో రుణమాఫీ కాని రైతులు చేపట్టిన ఆందోళనకు ఎర్రబెల్లి మద్దతు పలికారు. రైతులతో కలిసి ధర్నాలో పాల్గొని, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక ఎస్‌బీఐ మేనేజర్ తోట ప్రవీణ్‌ను కలిసి, రుణమాఫీ విషయంలో రైతులను ఇబ్బందులు గురిచేయొద్దని కోరారు. ఈసందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో రైతాంగం పూర్తిగా చిన్నాభిన్నమైందన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు, సాగునీరు, రైతు బంధు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.2 లక్షల పైన రుణం తీసుకున్న రైతులు రుణమాఫీ కాక, ఆ పై మొత్తం డబ్బులు కట్టడానికి రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎంత అప్పు తీసుకున్నా, ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుల నుండి డబ్బులు వసూలు చేయకుండా, రూ.రెండు లక్షలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు అందించడం కోసం గతంలోనే జైలుకెళ్లానని, రుణమాఫీ చేసేంత వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. రైతులు రాబోయే రోజుల్లో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, పాలకుర్తి యాదగిరి రావు, సునీల్ రెడ్డి, గాంధీనాయక్, హరీష్, రఘు, పటేల్‌నాయక్, దేవేందర్ నాయక్, శ్రీరామ్ రాము, చింతల భాస్కర్, చిలుక భిక్షపతి, ఎండీ షర్ఫుద్దీన్, సుభాష్, వెంకట్ రెడ్డి, గంగాధర్, వెంకట్రామయ్య యాకన్న, వేణు, ఫుల్ సింగ్, గిరగాని రవి తదితరులు పాల్గొన్నారు.

మానుకోటలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

వ్యక్తిగత విమర్శలతో వేడెక్కిన రాజకీయం

నవతెలంగాణ-మహబూబాబాద్

నువ్వెంత అంటే నువ్వెంత..నీబతుకెంత.. అంటే నీ బతుకెంత.. మానుకోటలో నిన్ను తిరగనివ్వం అంటే నిన్ను హైదరాబాదులో కూడా తిరగనివ్వం.. నువ్వు అన్నదమ్ములను, భాగస్వాములను మోసం చేశావంటే.. నువ్వు ప్రజలను మోసం చేసేవాడివైనా.. వ్యాపారాలు చేసే ప్రజలను దివాలా తీయించామని.. నువ్వు విద్యాసంస్థలలో ప్రజలను మోసం చేశావంటే.. నువ్వు వ్యాపారాల్లో ప్రజలు మోసం చేశావ్ అంటూ .. కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం వ్యక్తిగత విమర్శలు, దూషణలు చేసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన తర్వాత మహబూబాబాద్‌లో తొలిసారిగా కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ ఎస్ నాయకులు నువ్వెంత అంటే నువ్వు ఎంత అంటూ రోడ్డుకి ఎక్కారు. ఇంతకాలం ఎవరు కాంగ్రెస్‌లో ఉన్నారో ఎవరు బీఆర్ఎస్‌లో ఉన్నారో అర్థం కాక ప్రజలు ఆశ్చర్యపోయారు. ఇప్పుడు ప్రజలకు ఒక క్లారిటీ వచ్చినట్లయితే మాను కోటలో పరస్పరం విలేకరుల సాక్షిగా వ్యక్తిగత దూషణలతో రచ్చ రచ్చ చేశారు. ఎమ్మెల్సీ, ఎంపీ, ఎమ్మెల్యే ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాలలో ఉన్న సమయం లో తెలంగాణ అసెంబ్లీ ముందు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెడదామని సీఎం రేవంత్ రెడ్డి అన్న సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు గత రెండు వారాలుగా సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని రవీందర్‌రావు బతుకు ఏందో తనకు తెలుసు అని ఏఒక్కరోజు ఏఒక్కరిని గౌరవించిన సంస్కారం ఆయనకు లేదని, విద్యా సంస్థలు పెట్టి ప్రిన్సిపాల్‌ను, కళాశాల టీచర్లను, విద్యార్థులను గౌరవించలేదని, కించపరిచాడని ఇంగిత జ్ఞానం లేదని కాంగ్రెస్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య విమర్శించారు. బుధవారం మానుకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంజయ్య మాట్లాడారు.. సీఎం రేవంత్‌రెడ్డి పై కల్లు తాగిన కోతి లాగా పిచ్చిపిచ్చిగా మాట్లాడినారని అన్నారు. విద్యా సంస్థలు నెలకొల్పిన రవీందర్‌రావు విద్యార్థులకు నేర్పిన సంస్కారం ఇదేనా, భాష ఇదేనా అని ప్రశ్నించారు. కుల బంధుత్వంతోనే రవీందర్‌రావుకు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు ఎమ్మెల్సీ పదవి తగలబెట్టారని విమర్శించారు. తనను నమ్ముకున్న నాయకులను ఉద్యమకారులను రవీందర్‌రావు పాతర పెట్టాడని విమర్శించారు. 2007లో టిడిపి నుంచి రవీందర్‌రావును బహిష్కరించే పరిస్థితి రాగా గత్యంత్రం లేక బీఆర్ఎస్ లో చేరాడని విమర్శించారు టిఆర్ఎస్ లో చేరిన తర్వాత డబ్బు, మద అహంకారంతో ఉద్యమకారులను ఇబ్బంది పెట్టాడని, వారి శవాలపై అడుగులేసి పైకెదిగాడని వివరించారు. ఉద్యమకారుడు బానోతు రవికుమార్‌ను పక్కా మోసం చేశాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2014 ఎన్నికలలో రవీందర్‌రావు మానుకోట టికెట్ విషయంలో అమ్ముడుపోయాడని, ఎకరాలకు, సూట్కేసులకు దాసోహం అయ్యాడని విమర్శించారు. సొంత అన్నదమ్ములను, వ్యాపార భాగస్వాములను మోసం చేసిన చరిత్ర నీది అని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయంలో పెడితే తప్పేంటి అని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం పెడతానంటే చెప్పుతో కొడతానని అంటావా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు అందరికి చెప్పులు ఉన్నాయని తాను తలుచుకుంటే రవీందర్ మానుకోటలో తిరగలేడన్నారు. ఈవిలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నా రోజు సత్య మనోరమా, చారి తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ రంగంలో వ్యక్తిగత దూషణలకు తావు లేదని, అసభ్య పదజాలంతో రాజకీయాలను దిగజారవద్దని, ఎవరి వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూసినా ఏదో ఒక లొసుగులు ఉంటాయని కాంగ్రెస్ నాయకునిగా చెప్పుకు ంటున్న ఘనపురం అంజయ్య గతంలో పొగాకు వ్యాపారం, బట్టలు వ్యాపారం, గొర్ల వ్యాపారం, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే ప్రజలను ముంచాడని, టిఆర్ ఎస్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు మంగళంపల్లి కన్నా , జరిపోతుల వెంకన్నలు విమర్శించారు. బుధవారం మహబూబాబాద్ లో టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఘనపురం అంజయ్య పూటకో పార్టీ రోజుకో చొక్కా మారుస్తూ గల్లీ లీడర్‌గా ఉంటూ ఢిల్లీ లీడర్‌గా చలామణి అవుతున్నాడని విమర్శించారు ఒక అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రస్తుత ఎంపీ బలరాంనాయక్ టికెట్ వస్తుందని ప్రచారం చేశాడని, మురళీనాయక్ టికెట్ తెచ్చుకుంటే ఆయన గెలుపు కోసం ప్రయత్నం చేయలేదని విమర్శించారు. అంజయ్యను బట్టల బజార్‌లో బట్టలు ఊడదీసి కొట్టే రోజులు దగ్గరలో ఉన్నా యని, ఆయనకు వ్యతిరేకంగా పౌరుష పదాలతో దూషణలు చేశారు. అంజయ్య దగా కోరు అని, గొర్రెల ఫారం పెట్టి ఎంతో మందిని ముంచాడన్నారు. అప్పటి అంజయ్య ఆధీనంలో ఉన్న ఫంక్షన్ హాల్ కూలగొట్టడానికి ఎమ్మార్వో భారతి ప్రయత్నం చేయగా అంజయ్య వచ్చి రవీందర్‌రావును బతిమాలి కాళ్ళ మీద పడి ఏడ్చాడని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ, ఆరు గ్యారెంటీలపై రవీందర్‌రావు పార్టీపరంగా విమర్శలు చేశాడే తప్ప వ్యక్తిగత విమర్శలు చేయలేన్నారు. రాజకీయాలలో ఉన్నప్పుడు వ్యక్తిగత విమర్శలకు తావులేదని ప్రజాస్వామ్యయుతంగా మాట్లాడాలన్నారు. అధికారంలో ఉన్న పార్టీ చేసే తప్పులను ప్రశ్నించే అధికారం ప్రతిపక్ష పార్టీలకు ఉంటుందని, అదే కోవలో ఎమ్మెల్సీ రుణమాఫీ అందరికీ వర్తించలేదని, 6 గ్యారంటీలు అందడం లేదని విమర్శించారు అని అన్నారు. ఇప్పటికైనా అంజయ్య తన వైఖరి మార్చుకోవాలని సూచించారు. ఈవిలేకరుల సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, సలీం, నాయకులు మారినేని రఘు, జెర్రీ పోతుల వెంకన్న, తేళ్ల శ్రీనివాస్, ఖలీల్, అంబాల శివ, ఆవుల వెంకన్న రామకృష్ణ మెహబూబ్ పాషా, డోలాగర్ శంకర్‌లు పాల్గొన్నారు.

ప్రజల విముక్తి కోసం పోరాడిన యోధుడు

చేపూరి రంగన్న: న్యూడెమోక్రసీ



నవతెలంగాణ-బయ్యారం:

ఆదివాసి, గిరిజన, పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం విరామం ఎరుగగకుండా పోరాడిన యోధుడు చేపూరి రంగన్న అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, గౌని ఐలయ్యలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కారుకొండలో చేపూరి రంగన్న స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో వారు ప్రసంగించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి నేటి గోదావరి లోయ ప్రతి ఘటనా పోరాటాల వరకు పీడిత ప్రజలకు విముక్తి కోసం కమ్యూనిస్టు విప్లవకారులు వెల కట్టలేని త్యాగాలు చేశారని, కమ్యూనిస్టు ఉద్యమమంటేనే త్యాగాలకు మారుపేరని కొనియాడారు. ఈ సభలో న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు బండారి ఐలయ్య, జడ సీతారామయ్య, సత్యనారాయణ ఊకే పద్మ, భానోత్ నరసింహ, మేకపోతుల నాగేశ్వరరావు, పూనెం లింగన్న, పాయం సమ్మయ్య, మాదంశెట్టి నాగేశ్వర్‌రావు, చేపూరి సమ్మక్క తదితరులు ప్రసంగించారు. సభకు ముందు కారుకొండ సెంటర్‌లో చేపూరి రంగన్న స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని ఆవునూరి మధు ఆవిష్కరించారు. స్థూపం ముందు సీనియర్ పార్టీ నాయకులు మోకాళ్ళ వీరస్వామి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు రామగిరి, భిక్షం, గంగారపు భిక్షపతి, తొగరు కొమరయ్య, బట్టు చైతన్య, బోనగిరి మధు, యడ్ల మల్లయ్య, కుక్కమూడి జనార్ధన్, పూనెం వెంకటేశ్వర్లు, భూక్య రాము, చందనబోయిన ఉపేందర్, బానోత్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

మండల అధ్యక్షుడిగా చిక్కాల సతీష్, ప్రధాన కార్యదర్శి వల్లాల శ్రీనివాస్





నవతెలంగాణ-పెద్దవంగర:

టీపీటీఎఫ్ మం డల అధ్యక్షుడిగా చి క్కాల సతీష్ మరో సారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. రామ చంద్ర తండా ప్రాథమిక పాఠ శాలలో బుధవారం మండల టీపీటీఎఫ్ నూతన కమిటీని ఎన్ను కున్నారు. జిల్లా అధ్య క్షుడు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి లు సంయుక్తంగా కమిటీ వివరాలను ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా వల్లాల శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్ గా పెండ్లి రవీందర్ రెడ్డి, కార్యదర్శులుగా లక్ష్మణ్, యుగేంధర్, కళ్యాణి, ఉపాధ్యక్షులుగా ఎల్ల గౌడ్, లావణ్య, సబ్ కమిటీ సభ్యులుగా తిరుపతిరెడ్డి, మురళి, నర్సయ్య, దయాకర్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సతీష్, శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీపీటీఎఫ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటు ందన్నారు. సంఘం బలోపేతానికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తా మన్నారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ డీఎలను విడుదల చేయాలి: తపస్

నవతెలంగాణ- దంతాలపల్లి

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సభ్యత్వ అభియాన్‌లో భాగంగా మండలంలోని వివిధ పాఠశా లలను సందర్శించి సభ్యత్వ నమోదు చేపించారు. దంతాలపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవరెడ్డి, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ 317 జీవో బాధితులకు తక్షణం న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు బండా శ్రీనివాస్‌రెడ్డి, మాట్లాడుతూ డీఎలు విడుదల చేయాలన్నారు. పీఆర్‌సీని ప్రకటించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు, మండల గౌరవ అధ్యక్షులు తెమడ హరిబాబు, దంతాలపల్లి మండల అధ్యక్షులు బండా శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, జిల్లా బాధ్యులు కాటూరి శ్రవణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలి

సీపీఐ(ఎం) అధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట అందోళన



నవతెలంగాణ-గార్ల:

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన రూ.రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా రైతులకు వర్తింపచేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరుగ్యారంటీలలో భాగంగా దశల వారీగా రైతుల రుణాలు మాఫి చేసిన ప్రభుత్వం కొన్ని షరతులు విధించడం వలన రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరదని చెప్పారు. రుణామాఫీలో రూ.రెండు లక్షల కు పైగా రుణాలు ఉంటే ఎక్కువ ఉన్న ఎమౌంట్ బాకి కట్టాలని, కుటుంబం లో ఉన్న ముగ్గురికి రూ.లక్ష చొప్పున మాఫీ అయితే కనీసం ఒకరైన బాకి కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు లేని వారికి రుణాలు ఇవ్వడానికి కుటుంబసభ్యుల నిర్ధారణ కాలేదని పెండింగ్‌లో పెడుతున్నారని, సహకార బ్యాంకులో రుణమాఫీ వెంటనే ఇస్తున్నారని, ఎస్‌బిఐ, వికాస్ బ్యాంక్‌లలో రుణమాఫీ ఎమౌంట్ 20-30 రోజుల సమయం పెట్టడం వలన రుణాలు సకాలంలో అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు రవీందర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డిపాటి రాజారావు, వి.వెంకటేశ్వర్లు, బి.లోకేశ్వరావు, ఎస్.వెంకటేశ్వర్లు, కె.రామకృష్ణ, ఎం.శాంతి కుమార్, జి.వశ్యా, ఈ.రాము, రైతులు కె.మహేశ్వరావు, చిలక నర్సయ్య తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 4581.31 కోట్లు

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పు



నవతెలంగాణ- మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాకు సంబంధించి, 2024 -25 వార్షిక ఋణ ప్రణాళిక యాక్షన్ ప్లాన్‌ను అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పు ఛాంబర్ లో విడుదల చేశారు. జిల్లాలో 2024 - 2025 సంవత్సరానికి గాను జిల్లా రుణాల లక్ష్యం రూ.4581.31 కోట్లుగా నిర్ధారించారు. ఇందులో పంట రుణాలు రూ.1847.31 కోట్లు కేటాయించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు డిస్టిక్ మేనేజర్ ఆర్.సత్యనారాయణమూర్తి, బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు, యూబిఐ మేనేజర్ హేమంత్ కుమార్, జి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

జన విజ్ఞాన వేదిక కేసముద్రం మండలంలోని బుధవారం కల్వల జడ్పీహెచ్ఎస్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ మాట్లాడారు. నేటి సమాజంలో శాస్త్రీయ దక్పథం పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మా వంతు కృషి చేస్తామని వివరించారు. మండల శాఖ ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్ వార్షిక నివేదికను ప్రవేశపెడుతూ హెూళీ, బతుకమ్మ, చెకుముఖి లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మండలశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా చిర్ర యాకాంతంగౌడ్ , ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్, కోశాధికారి గాడుదుల. మోహనకృష్ణ, గౌరవ అధ్యక్షులుగా గనె యాదగిరి, చందా గోపి చెకుముఖి కన్వీనర్ గా నన్నపు రాజు, నర్సింహారాజు, సమతా కన్వీనర్ గనె పావన తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో కల్వల పాఠశాల ఉపాధ్యాయ బృంద తదితరులు పాల్గొన్నారు.

ఎఫర్ట్ సంస్థ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఐటీసీ భద్రాచలం సహకారంతో ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ వారు ఉప్పరపల్లి గ్రామంలోని రైతులకు వ్యవసాయ క్షేత్రంలో నాటుకొనుటకు పండ్ల మొక్కల పంపిణీ , పెరటిలో పెంచుకొనుటకు మునగ విత్తనాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ వారు గత పది సంవత్సరాలుగామా ప్రాంతంలోని రైతులకు రైతు సంఘాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సాంకేతిక సలహాలు అందిస్తూ , రైతులకు వ్యవసాయ పనిముట్లు ఉచితంగా అందజేసి రైతుల అభివృద్ధికి తోడ్పాడుతున్నారని ఎఫర్ట్ సంస్థ సేవలను అభిందించారు. రైతులకు ఉచితంగా మామిడి, జామ, నిమ్మ, సపోటా, దానిమ్మ, లాంటి పండ్లమొక్కలు రైతులకు ఉచితంగా ఇవ్వడం చాలా అభినందనీయం రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పంట క్షేత్రాల్లో పండ్లమొక్కలు నాటుకోని దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. గ్రామంలోని రైతులకు మహిళలకు పండ్లమొక్కలు, మునగ విత్తనాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు సంకు వెంకటాద్రి రెడ్డి,సంకు శ్రీపాల్ రెడ్డి , సంకు శ్రీధర్ రెడ్డి, వీరు బోయిన యాదగిరి,ఆవుల లింగయ్య,సకినాల ఐలయ్య,జెనిగల అశోక్, సుమన్, యాకరాజ్యం,వీరయ్య మహిళలు జోగు లక్ష్మి,సంకు సునిత , ఎఫర్ట్ సంస్థ పీసీ కదూరి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ నాగెల్లి దాసు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

జన విజ్ఞాన వేదిక నెల్లికుదురు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జన విజ్ఞాన వేదిక ఎన్నికల అధికారి జిల్లా ఉపాధ్యక్షుడు చిర్రా యాకాంతం గౌడ్ తెలిపాడు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా. నూతన కమిటీ మండల అధ్యక్షులుగా దేశెట్టి యాకన్న, ప్రధాన కార్యదర్శిగా మర్సకట్ల అనిల్ కుమార్, కోశాధికారిగా కందికొండ బాబు, ఉపాధ్యక్షులుగా పెద్దూరు వెంకటేశ్వర్లు , కూన సతీష్, చెకుముకి కన్వీనర్లుగా ఎండీ.సలీం, ఎం.ప్రదీప్ కుమార్. హెల్త్ కన్వీనర్లు జి.అరుణ, సైన్స్ కన్వీనర్లుగా లాడే మహేందర్, ఎడ్యుకేషన్ కన్వీనర్‌గా భూక్య నాగేశ్వరరావు, సమతా కన్వీనర్‌గా ఎ.భవాని, సోషల్ మీడియా కన్వీనర్‌గా కొత్త సుభాష్, గౌరవ అధ్యక్షులుగా మునిగలవేడు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం.స్వప్న , కూరపాటి వెంకటేశ్వర్లు , ముఖ్య సలహాదారుగా ముక్కెర ప్రకాష్‌బాబు, రఘురాం లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన మండల కమిటీ మాట్లాడారు. ఈకార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు కవిరాజ్, సుధాకర్, నాన్ టీచింగ్ స్టాఫ్ రమ, లక్ష్మణ్, గౌరీ శంకర్, బిచ్చు పాల్గొన్నారు.

మాల మహానాడు బంద్ విజయవంతం







నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో మాల మహానాడు బంద్ బుధవారం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ బంద్ కార్యక్రమంలో మాల మహానాడు మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జ రమేష్ , మాజీ జిల్లా అధ్యక్షులు తవ్వల జయపాల్ , జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ , జిల్లా నాయకులు ముత్యం లక్ష్మీనారాయణ, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు వీరస్వామి, మండల నాయకులు బత్తుల యాదగిరి , గుండు రాములు మండల ప్రధాన కార్యదర్శి నూనె రాములు , మండల నాయకులు ములక లక్ష్మీనారాయణ, మండల నాయకులు దోమ ఉపేందర్, నాయకులు సిహెచ్ అనిల్ , కరుణాకర్, కనుకుల రాములు, ముత్యం వీరస్వామి, కురింద కళ్యాణం, అరకల కళ్యాణం, ఓర్స , రాములు పాల్గొన్నారు.

నెల్లికుదురు:

ఎస్సీ ఉప వర్గీకరణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పిస్తూ అగస్టు 1 న దేశ అత్యున్నత న్యాయస్థానం సూప్రీంకోర్టు 7 గురి ధర్మాసనం ఇచ్చిన తీర్పును నిరసిస్తూ కోర్టు నిర్ణయాల్లో రాజకీయ జోక్యాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల భారత్ బంద్ పిలుపు మేరకు బంద్ ప్రశాంతంగా నిర్వహించినట్లు మాల మహానాడు నెల్లికుదురు మండల సంఘం అధ్యక్షుడు కారం ప్రశాంత్ తెలిపారు వ్యాపార, వాణిజ్య రంగాలు, విద్యాసంస్థలు, ప్రైవేటు ఆర్టీసి యాజమాన్యాలు సహకరించినందుకు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని చోట్ల బంద్ శాంతి యుతంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య, జిల్లా నాయకులు దాసరి ప్రకాష్, అశోద యాకూబ్, మదారి ప్రశాంత్, మండల ఉపాధ్యక్షుడు మయ్య రాంబాబు, అద్దంకి యువసేన, బాణాల సంజీవ, టౌన్ అధ్యక్షులు బూర్గుల రజనీ కుమార్, పత్తి దర్గయ్య, గార ఉప్పలయ్య, మయ్య వెంకన్న, చదల ఎల్లయ్య, గార సమ్మయ్య, కమటం వెంకన్న, గార రామచంద్రు, బచ్చు సత్తయ్య, బెతమల్ల వెంకటయ్య, బూర్గుల అంబేద్కర్, కారం రవి, ఇర్రి కృష్ణ. గార శ్రీను, నాగుల సోమయ్య, అశోధ ప్రవీణ్, అశోద శశిధర్, గార అమీన్, మల్లేపల్లి వెంకన్న, గార అనిల్, బింగి యాదగిరి, పత్తి నర్సయ్య, గార సందీప్, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నరు.

ఇనుగుర్తి:

దళితుల మధ్య బేధాలు సష్టించి రాజ్యాంగాన్ని అగౌరపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇనుగుర్తి టౌన్ మాల మహానాడు అధ్యక్షుడు నాగేల్లి సుధీర్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తిలు అన్నారు. సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పును నిరసిస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి తీర్పును రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. కేంద్రం, రాష్ట్ర మాల మహానాడు నాయకుల భారత్ బంద్ పిలుపుమేరకు మండల కేంద్రంలో బుధవారం ఉదయం కేసముద్రం, తొర్రూర్ , నెక్కొండ రహదారులపై నిరసన వ్యక్త పరుస్తూ రాస్తారోకో నిర్వహి ంచారు .అనంతరం స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను భాగంగా బైకాట్ చేశారు. ఈకార్యక్రమంలో బేతమల్ల చంద్రయ్య, పప్పుల వెంకన్న, ఎనుమల్ల దుర్గయ్య, పప్పుల వెంకన్న, నాగేల్లి కిరణ్, బేతమల్ల మనోజ్, భిక్షం, వెంకన్న, ఉప్పలయ్య, సురేష్ టౌ౯, మాల కుటుంబాలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ:

ఆత్మగౌరం కోసమే మాలల భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల అధ్యక్షులు గుమ్మడి ప్రభాకర్ అన్నారు. బుధవారం మాల మహానాడు నిర్మించిన భారత్ బంద్ లో భాగంగా మరిపెడ పట్టణ కేంద్రంలోని పలు దుకాణాలను, విద్యాసంస్థలను, ప్రభుత్వ కార్యాలయాల్లో బంద్ నిర్వహించారు. అనంతరం ద్విచక్ర వాహనాలతో ర్యాలీ అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈసంద ర్భంగా గుమ్మడి ప్రభాకర్ మాటాడుతూ బంద్ విజయవంతం చేసిన ఆయా గ్రామాల నుండి వచ్చిన మాల సైనికులకు, నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కుడితొట్టి వెంకటమల్లు, బెస్త సంజీవరావు, భురుగుల ఎంకన్న, నీరుడు ఉప్పలయ్య, సంకీ యేసుదాసు, పి.వినయ్, బి.అప్పయ్య, జె.శ్రీను, కె.రమేశ్, కె.సందీప్, కె.ఉపేందర్, జి.వీరన్న, జి.వెంకన్న, జి.సురేశ్, కె.విశ్వాస, కె.గోపి, కె.మురళి, డి.నర సింహ, కె.వెంకన్న, బి.పాపయ్య, ఎస్.మొ హన, కె గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరంతో ఒకరు మృతి..

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన లింగోజు రవి(40) డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. లింగోజు రవి భద్రాచలం లో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. అక్కడ జీవనం కొనసాగిస్తున్నా ఆయనకు గత పది రోజుల నుండి విపరీతమైన డెంగ్యూ జ్వరం రావడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మంలో మతి చెందారు. ఆయన స్వగహం ఎల్లంపేటలో దహన సంస్కరణ నిర్వహించారు. కాగా మృతదేహాన్ని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ సందర్శించి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ప్రెసిడెంట్ గండి మహేష్, పుల్లయ్య భద్రయ్య , తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు



బంజర గ్రామానికి చెందిన జానీ అల్లుడు . మహమ్మద్ పాషా మృతి చెందాడు. ఆకుటుంబానికి తనవంతు సాయంగా ఆగ్రామ మాజీ సర్పంచ్ నెలకుర్తి వెంక ట్‌రెడ్డి రూ.5 వేల నగదును ఆర్థిక సాయంగా కుటుంబానికి అందజేశారు. ఈసందర్భంగా మృతి చెందిన మహమ్మద్ పాషా కుటుంబాన్ని సందర్శించి ఓదార్చి మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో బానోత్ జగన్‌నాయక్, బండ్ల, దేవేందర్‌రెడ్డి,, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు హుస్సేన్ నాయక్, గూగులోతు శ్రీనునాయక్, గొట్టే పుల్లయ్య, గోట్టె పెద్దలు, ములకలపల్లి వెంకన్న , మాలోతు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలో ఇటీవల విష జ్వరాలతో మరణించిన తూళ్ళ తరుణ్, ఇసంపల్లి గణేష్ అనే చిన్నారుల కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పాయలి రవి వర్మ పేద కుటుంబాలకు 25కేజీల రైస్ బ్యాగ్స్, రూ.1000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర ఇస్తరీ, గుజ్జునూరి నరేష్, తమ్మడపల్లి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

15

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

గురువారం ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి

నవతెలంగాణ-తాడ్వాయి



రుణమాఫీ అయిన రైతులకే కాకుండా ఇప్పటి వరకు క్రాప్‌లోను తీసుకొని రైతులకు కూడా కొత్త రుణాలు రైతులకు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘంలో జిల్లా అధ్యక్షుడు దిగ్గి చిరంజీవి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ ఆవరణలో రైతులతో కలిసి వారి యొక్క కష్టసుఖాలను అడిగి తెలుసుకుని, మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎలాంటి బ్యాంకు రుణాలు తీసుకొని రైతులకు, వాళ్ల భవిష్యత్తు అవసరాల దష్ట్యా వెంటనే కొత్త రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. మాఫీ అయిన రైతులకు తొందరగా రుణాలు మంజూరు చేయాలన్నారు. రైతులు డబ్బులు లేక నాట్ల సీజన్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, బ్యాంక్ అధికారులు కొత్త రైతుల కూడా రుణాలు ఇచ్చేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు దాసరి కష్ణ, తొలెం రామారావు తదితరులు పాల్గొన్నారు.



సార్వత్రిక విద్య డ్రాపౌట్ విద్యార్థులకు ఓ వరం

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ-ములుగు

సార్వత్రిక విద్య డ్రాపౌట్ విద్యార్థులకు ఎంతో సులభమైనదని, ములుగు జిల్లా విద్యాశాఖధికారి జి పాణిని అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా బుధవారం జిల్లా విద్యాశాఖధికారి కార్యాలయంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ , ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్,బ్రోచర్, ప్రాస్పెక్టస్ ను ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్ రావు, ఏసిజిఈ జయదేవ్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం డీఈవో పాణిని మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు. ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ శంకర్ రావు మాట్లాడుతూ ఓపెన్ టెన్త్, ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్లైన్లో సంబంధిత రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. ప్రవేశాలకు సెప్టెంబర్ 10వ తేది వరకు అవకాశం ఉందని అన్నారు. ఓపెన్ టెన్త్ కోసం అడ్మిషన్ ఫీజ్ జనరల్ వారికి రూ 1550లని, ఇంటర్మీడియట్ వారికి 1800 లని, టెన్త్ రిజర్వుడు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు , మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు 1150 లని, ఇంటర్మీడియట్ వారికి 1500 లు తో పాటు ఆన్లైన్ చార్జెస్ అదనంగా చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, సాంబయ్య, శ్రీనివాస్ రెడ్డి, డీఈవో ఆఫీస్ ఇన్చార్జి సూపరింటెంట్ సతీష్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, డిసిఇబి సహాయ కార్యదర్శి విక్రమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్‌గా రాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్ఎస్ పార్టీ పర్వతగిరి మండల కన్వీనర్‌గా మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ పటిష్టతకు, ఎల్లవేళలా అందరి సహకారంతో కషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం లో నాయకులు గోనె సంపత్, తౌటి దేవేందర్,ఏర్పుల శ్రీనివాస్, ఎస్కే షబ్బీర్, దర్నోజు దేవేందర్, బూర శ్యామ్, చింతల శ్రీనివాస్, బూర యాకయ్య, వీరన్న నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో డీఐఈవో తనిఖీ

నవతెలంగాణ- నెక్కొండ



నెక్కొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ జిల్లా అధికారి డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగాకళాశాల సంబంధిత రికార్డులను, హాజరు పట్టికలను, టీచింగ్ డైరీలను పరిశీలించి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో మాట్లాడారు. గతంలో కన్నా కళాశాలలో అడ్మిషన్స్ పెంపుదలపై హర్షం వ్యక్తం చేసి కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం గొప్ప ఆలోచనని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర బందాన్ని అభినందించారు. కళాశాల రిజల్ట్, అడ్మిషన్స్ పెంచాలని సూచించారు. తనిఖీలు కళాశాల ప్రిన్సిపాల్ ఇమ్మడి కరుణశ్రీ , అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీ వికాస్ కళాశాలలో తనిఖీ

మండల కేంద్రంలోని శ్రీ వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను డిఐఈఓ శ్రీధర్ సుమన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను, విద్యా బోధన స్థితిగతులను పరిశీలించారు. విద్యార్థులు రోజు కళాశాలకు హాజరయ్యేలా కషి చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఒకేషనల్ విద్యకు మంచి డిమాండ్ ఉందని, గ్రామీణ పేద విద్యార్థులకు తక్కువ కాలంలో, తక్కువ ఖర్చుతో తొందరగా ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎంఎల్ టి, ఎమ్ పిహెచ్ డబ్ల్యు రెండు సంవత్సరాలు పూర్తి చేసిన తరువాత విద్యార్థులు అప్రెంటిస్ షిప్ చేసుకొని వివిధ ఆసుపత్రిలో ఉద్యోగమును పొందవచ్చని, ఉన్నత విద్య బిఎస్సి ఎంఎల్ టి, బిఎస్సి నర్సింగ్, పారామెడికల్ కోర్సులు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్ రెడ్డి, శ్రీవికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. ఆనందరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. మధుకర్ రెడ్డి, అధ్యాపక బందం బానోతు రాము, వెంకన్న, నజీమ, అశోక్, హరిభూషన్ పాల్గొన్నారు.

మంచి పనులతో ప్రజల్లో గుర్తింపు

త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి



సమాజంలో మనం చేసే పనుల వలన మంచి గుర్తింపు లభిస్తుందని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడలో ఆర్డీఎఫ్ వనితా అచ్యుతాపాయ్ జూనియర్ కాలేజీలో బుధవారం అచ్యుతాపాయ్ టీచర్స్ స్టాఫ్ క్వార్టర్స్ను, ఒకేషనల్ కళాశాల ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్డీఎఫ్ గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న సేవలు అభినందనీ యమన్నారు. గత 29ఏళ్లుగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి అభ్యున్నతికి తోడ్పాటున అందిస్తుందన్నారు. మొదటగా 80మంది విద్యార్థులతో ఒక్క పాఠశాలను ప్రారంభించి నేడు 5స్కూళ్లు, ఒక కాలేజీ నెలకొల్పి 4వేల మంది స్టూడెంట్లకు అతితక్కువ ఫీజుతో విద్యాబుద్దులు నేర్పడం సంతోషంగా ఉందన్నారు. దాతల సహకారంతో, ప్రతి క్లాసులో మహిళ విద్యార్థులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం, క్రీడల్లో సైతం స్టూడెంట్లు రాణించడం అభినందనీయం అన్నారు. ఆర్డీఎఫ్ని స్థాపించి నిర్వహిస్తున్న ఎర్రబెల్లి రామ్మోహన్రావును, అర్జున్ రావు అనంతపాయ్, ఇన్ఫర్ ఇండియా కంపెనీ, బాంబినో, కపిల్ గ్రూపులను ఆయన అభినందించారు. కాగా స్కూల్లో ఆర్చరీ విద్యార్థులు ప్రదర్శించిన ఆర్చ రీ ఆటను చూసి, ఆయన సైతం బాణాలను ఎక్కుపెట్టి వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎఫ్ వ్యవస్థాపకులు ఎర్రబెల్లి వందిత రామ్మోహన్‌రావు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఆర్డీఎఫ్ సెక్రటరీ కిరణ్, అనంతపాయ్, బీజేపీ నాయకులు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్రావు, అరూరి రమేశ్, పెసరు విజయచందర్రెడ్డి, రావు పద్మ, రంజిత్, ప్రభాకర్, ప్రిన్సిపాల్ లు జనార్ధన్, అశోకచారి, విష్ణు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

ఏటూరునాగారం సీఐ శ్రీనివాస్

నవతెలంగాణ-మంగపేట



క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై టివిఆర్ సూరి ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. వాలీబాల్ పోటీలలో మండ లంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు ఉత్సాహంగా పాల్గొ న్నారు. మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన యువకులు ప్రథమ స్థానంలో నిలవగా రాజుపేట గ్రామ యువకులు ద్వితీయ స్థానంలో నిలిచారు. కాగా ఈ క్రీడలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాస్ పోటీలో గెలుపొందిన యువకులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందించారు. అనంతరం ఆయన సే నో డ్రగ్స్ ఫ్లెక్సీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ వలన యువత మత్తుకు బానిసలై కుటుంబాలను చిత్తు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. జీవితాలను పెను ప్రమాదంలో నెడుతున్న డ్రగ్స్ పై యువత ఉద్యమించి పోరాడాలని పిలుపునిచ్చారు.

నేడు రుణమాఫీ కానీ రైతుల పక్షాన బీఆర్ఎస్ ధర్నా

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లయ్య

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని రుణమాఫీ కానీ రైతులతో నేడు, రైతుల పక్షాన ధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండల మల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ రైతులు కంట కన్నీరు మంచిది కాదని, రైతుబంధు మార్గదర్శకాలు అన్న దాతలకు ఉరితాడుగా మారుతున్నాయని మండిపడ్డారు. అధి .కారంలోకి రావడానికి కాంగ్రెస్ నేతలు అడ్డగోలు హామీలు ఇచ్చారని అన్నారు. రైతులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ కలిసి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

పంటలకు సాగునీరు విడుదల చేయాలి

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి



దేవాదుల ప్రాజెక్టు, ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా వెంటనే సాగునీటిని విడుదల చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో బుధ వారం ఆయన మీడియాతో మాట్లాడారు. దేవాదుల నీటితో వర్ధన్నపేట పట్టణ కేంద్రం కోనారెడ్డి చెరువు నింపాలని, వర్ధన్నపేట ఉమ్మడి మండలం అన్ని గ్రామాలకు దేవాదుల నీటిని అందించాలని కోరారు. నియోజకవర్గంలో ఈ యేడాది ఆశించిన వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇప్పటి వరకు కురిసిన వర్షాల వల్ల చెరువులు, కుంటలకు వచ్చి చేరిన నీటితో ఒక పంట కాలానికి సరిపోయే అవకాశం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల బాధలను పట్టించుకుని దేవాదుల ప్రాజెక్టు, ఎస్ఆర్ఎస్పి కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలన్నారు. ఆకేరు వాగులో వథాగా పోతుందని, నీటిని నిలువ చేసే ప్రయత్నం చేయకుండా ఎమ్మెల్యే కేవలం శంకుస్థాపనల పేరుతో ప్రజలను, రైతులను మభ్య పెడుతున్నారని విమర్శించారు. ఆకేరు వాగుపై చెక్ డ్యాంల నిర్మాణం పూర్తి చేసి రైతులకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని కోరారు.